నేడు 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రారంభోత్సవం..
రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఏకకాలంలో 5 మెడికల్ కాలేజీల్లో అకడమిక్ తరగతుల ప్రారంభం.. నేడు విజయనగరం ప్రభుత్వ మెడికల్ కాలేజీని ప్రారంభించి, వర్చువల్ విధానంలో రాజమహేంద్రవరం, ఏలూరు, నంద్యాల, మచిలీపట్నం లలో 4 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కూడా విజయనగరం మెడికల్ కాలేజీ ప్రాంగణం నుంచి ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వైఎస్. జగన్ మోహన్ రెడ్డి..

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

నేడు 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రారంభోత్సవం..
స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి మన రాష్ట్రంలో 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మాత్రమే ఏర్పాటు కాగా, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ నాలుగేళ్లలో మరో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటు.. ఇప్పటికే ఉన్న 2,185 ఎంబీబీఎస్ సీట్లకు అదనంగా మరో 2,550 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో.. మెడికల్ పీజీ సీట్ల సంఖ్య నాలుగేళ్లలో 966 నుంచి 1,767 కు పెంచిన జగనన్న ప్రభుత్వం..

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
15-9-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 227, పేజీలు : 12 వెల : 6.50

ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ దాదాపు రూ. 8,480 కోట్ల వ్యయంతో
17 నూతన ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు శ్రీకారం అందులో భాగంగా..

# నేడు 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రారంభోత్సవం..

వచ్చే విద్యా సంవత్సరంలో మరో ఐదు మెడికల్ కాలేజీలు, ఆ తర్వాత ఏడాదికి మిగతా ఏడు కాలేజీలలో అకడమిక్ తరగతులు ప్రారంభించనున్న జగనన్న ప్రభుత్వం..

రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఏకకాలంలో 5 మెడికల్ కాలేజీల్లో అకడమిక్ తరగతుల ప్రారంభం..
నేడు విజయనగరం ప్రభుత్వ మెడికల్ కాలేజీని ప్రారంభించి, వర్చువల్ విధానంలో రాజమహేంద్రవరం, ఏలూరు, నంద్యాల, మచిలీపట్నం లలో 4 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కూడా విజయనగరం మెడికల్ కాలేజీ ప్రాంగణం నుంచి ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి మన రాష్ట్రంలో 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మాత్రమే ఏర్పాటు కాగా, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ నాలుగేళ్లలో మరో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటు.. ఇప్పటికే ఉన్న 2,185 ఎంబీబీఎస్ సీట్లకు అదనంగా మరో 2,550 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో.. మెడికల్ పీజీ సీట్ల సంఖ్య నాలుగేళ్లలో 966 నుంచి 1,767 కు పెంచిన జగనన్న ప్రభుత్వం..

① గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ - విజయనగరం



② గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, రాజమహేంద్రవరం




③ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్-ఏలూరు


④ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ - మచిలీపట్నం



⑤ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ - నంద్యాల



ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఉండేలా వేగంగా అడుగులు ముందుకు వేస్తున్న జగనన్న ప్రభుత్వం..

వైద్య, ఆరోగ్య రంగానికి సంబంధించి సలహాలు, సూచనలు, ఫిర్యాదుల కొరకు టోల్ ఫ్రీ నెంబర్
104
లేదా
1902

మల్టీ/సూపర్ స్పెషాలిటీ అధునాతన వైద్యసేవలను ఉచితంగా అందుబాటులోకి తెస్తూ..
ప్రతి మెడికల్ కాలేజీలో రూ. 500 కోట్ల వ్యయంతో చేపట్టనున్న నిర్మాణాలు..

- 8.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో టీచింగ్ హాస్పిటల్ ..
- 2.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో మెడికల్ కాలేజీ..
- 2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హాస్టళ్లు, సిబ్బంది వసతి, క్రీడా ప్రాంగణాలు.. అత్యాధునిక సాంకేతికతతో లాబొరేటరీలు, డిజిటల్ లైబ్రరీ, సీసీ టీవీల ఏర్పాటు..

మరిన్ని వివరాల కోసం త్రిప్పి చూడండి

శ్రీమతి. విడదల రజిని, వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి 15 సెప్టెంబర్ 2023 ఉదయం 10 గంటలకు విజయనగరం మెడికల్ కాలేజీని ప్రారంభించి మరో 4 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను అదే ప్రాంగణం నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్‌లో వీక్షించవచ్చు..

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌరసంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# దేశానికే దిక్సూచిగా వైద్య ఆరోగ్య రంగంలో ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలు..

## 2024-25 లో ప్రారంభించే 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు


① పులివెందుల


② పాడేరు


③ మార్కాపురం


④ ఆదోని


⑤ మదనపల్లె



## గిరిజన ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న 5 మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు


① సీతంపేట


② పార్వతీపురం


③ రంపచోడవరం


④ బుట్టాయిగూడెం


⑤ దోర్నాల

## 2025-26 లో ప్రారంభించే 7 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు


① పార్వతీపురం


② నర్సీపట్నం


③ పాలకొల్లు


④ అమలాపురం


⑤ బాపట్ల


⑥ పిడుగురాళ్ల


⑦ పెనుకొండ

## 3 సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు



① శ్రీపద్మావతి చిల్డ్రన్స్ హార్ట్ సెంటర్, తిరుపతి


② మానసిక ఆరోగ్య కేంద్రం, కడప


③ కిడ్నీ రీసెర్చ్ సెంటర్, పలాస

## వైద్య రంగంలో కేవలం సంస్కరణలపై ఈ 50 నెలల్లో జగనన్న ప్రభుత్వం చేసిన, చేస్తున్న వ్యయం..

| పథకం పేరు | లబ్ధిదారుల సంఖ్య | వ్యయం (రూ.కోట్లలో) |
|---|---|---|
| డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ | 46,12,892 | 9,194 |
| వైఎస్సార్ ఆరోగ్య ఆసరా | 19,74,040 | 1,190 |
| డా. వైఎస్సార్ కంటి వెలుగు | 1,13,35,651 | 127 |
| 104 సర్వీసులు | 2,84,81,484 | 619 |
| 108 సర్వీసులు | 35,50,644 | 589 |
| తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్ | 3,27,289 | 71 |
| "నాడు-నేడు" లో భాగంగా (అంచనా వ్యయాలు) 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణం | | 8,480 |
| ఇప్పటికే ఉన్న 11 మెడికల్ కళాశాలల ఆధునికీకరణకు | | 3,820 |
| మల్టీ స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం (సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, బుట్టాయగూడెం, దోర్నాల, కడప) | | 518 |
| డా. వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్ (భవన నిర్మాణం, మరమ్మతులకు) | | 1,692 |
| సి.హెచ్.సీలు, ఏరియా ఆసుపత్రుల నిర్మాణం, అభివృద్ధి పనులు | | 1,223 |
| వైఎస్సార్ పెన్షన్ కానుక (దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు) | 52,426 | 1,415 |
| పలాస కిడ్నీ రీసెర్చ్ సెంటర్ | | 80 |
| కరోనా సమయంలో ఆస్పత్రుల్లో ఆక్సిజన్ సౌకర్యాలు | | 426 |
| అంగన్‌వాడీలలో గ్రోత్ మోనిటరింగ్ పరికరాలు | | 44 |
| మొత్తం వ్యయం దాదాపు రూ. 29,488 కోట్లు | | |

## వైద్య ఆరోగ్య రంగంలో జగనన్న ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక సంస్కరణలు..

### డా॥వైఎస్సార్ ఆరోగ్యశ్రీ & ఆరోగ్య ఆసరా

- "డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ" పథకం ద్వారా క్యాన్సర్ తో సహా 3,257 వైద్య ప్రక్రియలకు ఉచితంగా చికిత్సలు అందిస్తున్న జగనన్న ప్రభుత్వం... గతంలో ఇవి కేవలం 1,059 ప్రక్రియలకే పరిమితం..
- వైద్యం ఖర్చు రూ.1,000 దాటిన అన్ని చికిత్సలకు వర్తింపు.. ఆదాయ పరిమితిని 5 లక్షలకు పెంచడంతో రాష్ట్రంలోని దాదాపు 90 శాతం కుటుంబాలు ఇప్పటికే ఆరోగ్యశ్రీ పరిధిలో..
- అన్ని రకాల కాన్సర్ చికిత్సలు, పుట్టుకతో వినికిడి లోపం ఉన్న చిన్నారులకు ఉచితంగా రెండు చెవులకూ కాక్లియర్ పరికరాలు వంటి అనేక సేవలు ఆరోగ్యశ్రీ ద్వారా..
- ఆరోగ్యశ్రీలో చికిత్స తీసుకున్న రోగి పూర్తిగా కోలుకొని తిరిగి పనుల్లోకి వెళ్లే వరకు వారి జీవనోపాధికి ఎలాంటి లోటు లేకుండా రోజుకు రూ. 225 చొప్పున నెలకు రూ. 5,000 వరకు.. డాక్టర్ల సూచన మేరకు ఎన్నిరోజులైనా "వైఎస్సార్ ఆరోగ్య ఆసరా" భృతి..

### 104, 108, తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్ సేవలు

- ఆపత్కాలంలో ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించేలా 1,704 వాహనాలు 104, 108 సేవల కోసం కొనుగోలు.. తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్‌తో కలిపి 2,204 వైద్య వాహనాలు అందుబాటులో..

### WHO/GMP ప్రమాణాలు కలిగిన మందులు

- అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో WHO/GMP ప్రమాణాలు కలిగిన 562 మందులు అందుబాటులో ఉండేలా చర్యలు..

### ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం - ప్రివెంటివ్ కేర్‌లో నూతన అధ్యాయం

- గతంలోలా వైద్యం కోసం డాక్టర్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా మీ ఊరిలోనే ఉచిత వైద్యం అందించేలా ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం.. ప్రతి మండలానికి ఒక పీహెచ్ సీ, ప్రతి పీహెచ్ సీలో ఇద్దరు డాక్టర్లు ఒక 104 వాహనంతో అనుసంధానం..
- ఒక డాక్టర్ పీహెచ్‌సీలో ఉంటే మరో డాక్టర్ తనకు కేటాయించిన గ్రామాల్లో డా॥ వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌తో అనుసంధానం చేసుకుని వైద్యసేవలు అందిస్తారు..

### వైద్య సిబ్బంది నియామకం

- వైద్య ఆరోగ్య శాఖలో ఏ ఒక్క పోస్టూ ఖాళీగా ఉండకూడదనే లక్ష్యంతో యుద్ధ ప్రాతిపదికన ఖాళీల భర్తీ.. ఇప్పటి వరకు 53,126 మంది వైద్య సిబ్బంది నియామకం.. ఎప్పటికప్పుడు ఖాళీలను భర్తీ చేసేందుకు మెడికల్ రిక్రూట్ మెంట్ బోర్డు ఏర్పాటు..
- జాతీయస్థాయిలో 61 శాతం స్పెషలిస్ట్ డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉంటే మన రాష్ట్రంలో అది కేవలం 3.96% మాత్రమే.. జాతీయస్థాయిలో నర్సుల పోస్టులు 27 శాతం భర్తీ కాకుండా వదిలేస్తే.. మన రాష్ట్రంలో 100% పోస్టుల భర్తీ..

### "నాడు - నేడు" (ఆసుపత్రులు)

- రూ. 16,852 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలు సమూలంగా మార్చి, పేదవాడికి కూడా ఆధునిక వైద్య సేవలు..
- ఇప్పటికే ఉన్న 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో - రూ. 3,820 కోట్ల వ్యయంతో NABH & NMC మార్గదర్శకాలకనుగుణంగా అప్‌గ్రేడ్.. అందుబాటులో అత్యాధునిక వైద్య పరికరాలు.. రూ. 756 కోట్లతో వివిధ మల్టీ స్పెషాలిటీ కోర్సుల్లో 630 పీజీ సీట్లు పెంపు..

### వైఎస్సార్ పెన్షన్ కానుక (దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు)

- దీర్ఘకాలిక రోగులకు వ్యాధి తీవ్రతను బట్టి రూ.3,000 నుండి రూ.10 వేల వరకు పెన్షన్లు.. నెలనెలా మొదటి తారీఖున వారి గడప వద్దనే..

### డా.వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్ & అర్బన్ హెల్త్ క్లినిక్స్

- 2,500 మంది జనాభాకు ఒకటి చొప్పున రాష్ట్రంలో మొత్తం 10,132 విలేజ్ హెల్త్ క్లినిక్ లు.. 24 గంటలూ అందుబాటులో ఏఎన్ఎం, ఆశా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్.. 12 రకాల వైద్య సేవలు, 14 రకాల పరీక్షలు, 105 రకాల మందులు అందుబాటులో.. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు రిఫర్ చేసే సెంటర్స్ గా డా. వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్..
- పట్టణ ప్రాంతాల్లో 542 అర్బన్ పీహెచ్ సీలు..

### ప్రతి ITDA పరిధిలో ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి

- గిరిజనుల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ ప్రతి ITDA పరిధిలో ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఉండేలా రూ. 246.30 కోట్లతో సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, బుట్టాయిగూడెం, దోర్నాలలో 5 గిరిజన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ల నిర్మాణం..

### పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ & కడపలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

- ఉద్దానం కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం పలాసలో రూ. 80 కోట్లతో 200 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కిడ్నీ రీసెర్చ్ సెంటర్, డయాలసిస్ యూనిట్ల నిర్మాణం దిశగా వేగంగా అడుగులు..
- రూ. 272 కోట్లతో కడపలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, క్యాన్సర్ ఆసుపత్రి, మానసిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం దిశగా వేగంగా అడుగులు..

### క్రిటికల్ కేర్

- హృద్రోగ బాధితుల కోసం విశాఖపట్నం, గుంటూరు, కర్నూలులో 3 వైద్య హబ్ ల ఏర్పాటు.. వచ్చే ఏడాది నుంచి 177 సి హెచ్ సీలు, ఏరియా ఆసుపత్రుల్లో హృద్రోగ బాధితులకు వైద్య సేవలు..
- గుంటూరు, కర్నూలు, విశాఖపట్నం, కడప, కాకినాడ, అనంతపురంలో 6 క్యాన్సర్ కేర్ సెంటర్లు ఏర్పాటు దిశగా అడుగులు..

**శ్రీమతి. విడదల రజిని**, వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖామాత్యులు

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌరసంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

15-9-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 227, పేజీలు : 12 వెల : 6.50



రాష్ట్రవ్యాప్తంగా 'బాబుతో నేను' రిలే నిరాహార దీక్షలు

కంపించిన టాలీవుడ్: మళ్లీ డ్రగ్స్ ప్రకంపనలు 9లో


# కృత్రిమమేధ వృద్ధికి చర్యలు

● మొదటి దశ పాఠశాలల్లో డిసెంబరు నాటికి స్మార్ట్‌టీవీలు ● రాష్ట్రంలో473 మండలాల్లో ప్రభుత్వ బాలికలు, కో-ఎడ్యుకేషన్ కాలేజీలు అందుబాటులోకి

● అమెరికాలో ఎపికి చెందిన విద్యార్థిని కందుల జాహ్నవి మృతిపై కేంద్రానికి లేఖ

● జాహ్నవి కుటుంబానికి అండ,అమెరికన్ ఎంబసీతోను చర్చలు : సిఎం జగన్



**విజయవాడ,సెప్టెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో కృతిమ మేధో సంపత్తి(ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్)ని వృద్ధి చేసే దిశలో పాఠ్య ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.దీంతో పాటు విద్యార్దులకు ఇతర అత్యాధునిక భవిష్యత్తు టెక్నాలాజీపై అవగాహన పెంచాలన్నారు. అందుకు అనుగుణంగా బడిపిల్లలకు శిక్షణను ఇవ్వాలన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో మన బడులు ఉండాలన్నారు. జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో మన పిల్లలు రాణించాలన్నారు.అమెరికాలో ఎపికి చెందిన విద్యార్థిని కందుల జాహ్నవి మృతిపై కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖా మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్‌కు లేఖ రాసినట్లు సిఎం జగన్ తెలిపారు.ఆమె కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని స్పష్టం చేసారు. జాహ్నవి కుటుంబానికి సంబంధించి అమెరికన్ ఎంబసీతోను చర్చలు జరుపుతామని తెలిపారు. గురువారం సిఎం జగన్ తాడేపల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయంలో విద్యాశాఖపై సమీక్షను నిర్వహించారు. విద్యాశాఖలో చేపడుతున్న సంస్కరణలు,అందుకు అనుగుణంగా అమలు చేస్తున్న కార్యక్రమాల ప్రగతిని ఈ సమీక్షా సమావేశంలో అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా తాము చేపట్టిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని ఆయనకు వివరించారు.

ప్రాథమిక విద్యలో నూటికి నూరు శాతం బడిఈడు పిల్లలున్నట్లు సిఎం జగన్‌కు అధికారులు వివరించి తెలిపరు.తాజాగా నిర్వహించిన డ్రైవ్‌లో భాగంగా ప్రతి పాఠశాల ఈడు బాలుడు/బాలిక బడిలో ఉండే విధంగా చర్యలు తీసుకున్నాయని అధికారులు తెలిపారు.అధికారులు అందించిన నివేదికలపై సిఎం జగన్ సంతృప్తిని వ్యక్తం చేసారు. సీనియర్ సెకండరీ విభాగంలో 96.94శాతం మంది బడిలో ఉండటం,హయ్యర్ సెకండరీ విభాగంలో 75శాతం వరకు విద్యార్దులు బడిలో ఉండటం మంచి పరిణామని సిఎం జగన్ అధికారులను, ఉపాధ్యాయవర్గాలను అభినందించారు.

అమ్మ ఒడి,10,12 తరగతులు పెయిల్ అయిన వారికి,రీ అడ్మిషన్,స్కిల్ సెంటర్లలో చేర్పించి వారికి ఓపెన్ పాఠశాల అడ్మిషన్, వాలంటీర్లు, గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా చేసిన ప్రచారం వల్ల సత్పలితాలు వచ్చాయన్న అధికారులను సిఎం జగన్ అభినందించారు.ఏ కార్యక్రమైనా పక్కా ప్రణాళికతో జరిగితే మంచి ఫలితాలుంటాయన్నారు. రాష్ట్రంలోమొత్తంగా 83,52,738 మంది 1వ తరగతి నుంచి 12వ

≫9

## 'అంగళ్లు' ఘటనలో బాబు ముందస్తు బెయిల్ పిటిషన్



# 20వ తేదీకి వాయిదా

**విజయవాడ,సెప్టెంబరు14,ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబుపె అంగళ్లు ఘటనలో నమోదైన కేసులో బెయిల్ కోరుతూ ఆయన దాఖలు హైకోర్టులో పిటిషన్‌ను దాఖలు చేసారు.ఈ పిటిషన్‌పై విచారణను హైకోర్టు ఈ నెల 20వ తేదికి వాయిదా వేసింది.కేసు విచారణ నాటి పోలీసులు పూర్తి వివరాలతో హజరు కావాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది.నీటి ప్రాజెక్టుల సందర్శనకు వెళ్తున్న సమయంలో అంగళ్లు వద్ద తెలుగుదేశం పార్టీ, వైకాంగ్రెస్ పార్టీ వర్గాల మధ్య ఘర్షణ జరిగింది, అధికార పార్టీ కార్యకర్తలు తమపై రాళ్లు విసిరారని చంద్రబాబు పిటిషన్ వేసారు,తన సెక్యూరిటీ సిబ్బంది కాపాడారని పిటిషన్‌లో ఆయన పేర్కొన్నారు.

చంద్రబాబు పర్యటన సందర్భంగా అన్నమయ్య జిల్లా అంగుళ్ళులో చోటు చేసుకున్న అతి సున్నిత పరిస్థితుల నేపథ్యంలో పోలీసులు 179 మందిపై కేసు నమోదు చేసారు. ఇప్పటికే చంద్రబాబును ఏ-1గా చేర్చారు. హత్నాయత్నంతో పాటు వివిధ సెక్షన్లు కింద అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం ముదివేడు పోలీసులు ఈ కేసులు నమోదు చేసారు.అంగళ్లు వద్ద చంద్రబాబు రెచ్చగొట్టే ప్రసంగాలు చేసి,వైకాంగ్రెస్ పార్టీపైకి తమ పార్టీ కార్యకర్తలను దాడికి పురికొల్పారని అధికారపార్టీ కార్యకర్తల ఆరోపణ.ఇదే సందర్భంలో వైకాంగ్రెస్ కార్యకర్తలే తమ పార్టీ నాయకుని కార్యక్రమానికి భంగం కలిగించేందుకు ఉద్దేశ పూర్వకంగా దాడి చేయించారని టిడిపి నేతలు ఆరోపిస్తున్నారు.ఈ ఘటనపై పోలీసులు వేర్వేరు కేసులు నమోదు చేసారు.చంద్రబాబును ఏ-1గా చేర్చారు.హత్నాయత్నంతో పాటు వివిధ సెక్షన్లు కింద అన్నమయ య జిల్లా కురబలకోట మండలం ముదివేడు పోలీసులు ఈ కేసులు నమోదు చేసారు.ఈ కేసులో చంద్రబాబును ముందస్తు బెయిల్‌ను హైకోర్టును అభ్యర్దించారు.ఈ పిటిషన్‌ను హైకోర్టు వాయిదా వేసింది.

# టిడిపి, జనసేన పొత్తుకు సై



గురువారం రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడుతున్న పవన్. చిత్రంలో బాలకృష్ణ, లోకేష్

చంద్రబాబు అరెస్టును ఖండిస్తున్నా..

జగన్‌కు ఇక ఆరునెలలే..

వైఎస్సార్సీపీతో యుద్ధం తప్పదు..

జనసేన అధినేత పవన్ కల్యాణ్

చంద్రబాబుతో పవన్, బాలకృష్ణ, లోకేష్ ములాఖత్

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో,సెప్టెంబరు 14,ప్రభాతవార్త:** రాష్ట్రంలో నాలుగున్నరేళ్లుగా అరాచక పాలన చూస్తున్నామని,అందులో బాగంగా మాజీ సిఎం చంద్రబాబునాయుడుపై అక్రమంగా కేసులుపెట్టి, అన్యాయంగా రిమాండ్‌కు పంపారని, ఈ దుర్మార్గానికి నిరసనగానే నేను చంద్రబాబుకి సంఘీబావం ప్రకటించడానికే వచ్చానని జనసేనాని పవన్‌కల్యాణ్ అన్నారు. రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్‌లో రిమాండ్‌లో ఉన్న టిడిపి జాతీయ అద్యక్షులు,ఏపీ మాజీ సిఎం చంద్రబాబుతో జనసేనాని పవన్‌కల్యాణ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ములాఖత్ అనంతరం మీడియాతో పవన్‌కల్యాణ్ మాట్లాడారు.2019 ఎన్నికల్లో చంద్రబాబు,నాకు విధానాలపరంగా భిన్నమైన ఆలోచనలు ఉండబట్టే విడిగా పోటీ చేసామని,అడ్డగోలుగా రాష్ట్ర విభజన జరగడంతో అప్పుడు ఏపీ తెచ్చుకోలేకపోయామని,రాష్ట్రానికి కాంగ్రెస్‌పార్టీ కూడా న్యాయం చచలేకపోయిందని, సగటు మనిషి వేదననే నేను గతంలో మాట్లాడాన న్నారు. నా విధానాలు కొందరికి ఇబ్బంది కలగవచ్చు. దక్షిణ భారతదేశంలో నేను మొదటిగా దేశానికి బలమైన నాయకుడు కావాలని మోడీకి మద్దతు తెలపానన్నారు.నా తండ్రి అస్థికలు గంగానదిలో కలిపే సమయంలో ముంబైలో బాంబుదాడి జరిగిందని, తర్వాత పార్లమెంటు భవనంపైనా బాంబు దాడి జరిగిందని, అందుకే బలమైన నాయకుడు కావాలని మోడీకి మద్దతు తెలిపానని పవన్ వివరించారు.నేను మోడీకి మద్దతు తెలిపితే కొందరు నన్ను తిట్టారు.ఆనాటి నుండి ఈనాటి వరకు మోడీ పిలిస్తేనే ఆయన వద్దకు వెళ్లాను.దేశ సమగ్రత, అభివృద్దిని దృష్టిలో పెట్టుకుని మాట్లాడానని,అప్పుడు టిడిపికి మద్దతు తెలపడానికి కూడా కారణం ఎపి విభజన కష్టాల్లో ఉందని,చంద్రబాబు అనుభవాన్ని, శక్తి సామర్థ్యాలను నేను ఎప్పుడూ తక్కువ చేయలేదని,చంద్రబాబుతో గత ఎన్నికల సమయంలో నేను విభేదించింది కేవలం ప్రత్యేక హోదా విషయంలోనే. పాలసీ పరమైన విభేదాలతోనే విడిపోయాయన్నారు.

చంద్రబాబు వ్యక్తిగతాన్ని నేను ఏనాడూ విమర్శించలేదని, ఒక బ్యాంక్‌లో క్రిందస్థాయి సిబ్బంది చేసిన తప్పుకు చైర్మన్‌ను కారణం చేస్తామాని ప్రశ్నించారు.ఇలా అకారణంగా అరెస్టులు చేస్తే ఏ సిఎం కూడా ఫైళ్లపై సంతకాలు చేయరు.

గతంలో కొన్ని రాష్ట్రాల్లో పాలసీ అమలు

≫9



## కవితకు మళ్లీ ఇడి నోటీసు

నేడు విచారణకు హాజరుకావాలని ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు14:** సంచలనం సృష్టించిన ఢిల్లీ మద్యం కుంభకోణంకేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు మరోసారి నోటీసులు జారీచేశారు. సెప్టెంబర్ 15(శుక్రవారం)న విచారణకురావాల్సిందిగా ఆనోటీసుల్లో పేర్కొన్నారు. ఈ కేసులో దినేశ్ అరోరా, రామచంద్రన్ పిళ్లై,శరత్ చంద్రారెడ్డి,మాగుంట శ్రీనివాస్‌రెడ్డి, మాగుంట రాఘవ తదితర నిందితులు ఇప్పటికే అప్రూవర్లుగా మారారు. ఈ నేపథ్యంలో ఇడి కవితకు నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో కవిత విచారణ కీలకంగా మారనుంది. చల్లబడినట్లు కనిపించిన కేసు

≫9

# 'స్కిల్ స్కాం'లో చంద్రబాబే కీలకం

ఆయన నేరాలకు అన్ని ఆధారాలు ఉన్నాయి

చట్టంపై అవగాహనలేని పవన్: సిఐడి చీఫ్ సంజయ్



డిజి సంజయ్, ఎఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి

**విజయవాడ,సెప్టెంబరు14,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయ ప్రయోజనాల కోసం పవన్ కల్యాణ్ చట్టం గురించి అవగాహన లేకుండా మాట్లాడుతూ సిఐడి ప్రత్యేక డిజి సంజయ్ స్పష్టం చేసారు. చంద్రబాబు అరెస్ట్‌కు పక్కా సాక్ష్యాలున్నాయి. ఆయనపై నేరం నిరూపించేందుకు స్కామ్‌లో 10 కీలకాంశాలున్నాయి. నేరానికి సంబం ధించి 13చోట్ల చంద్రబాబు సంతకాలున్నాయని పునరుద్ఘాటించారు. సిఐడికి నేరాలలో సత్యశోధన చేస్తుందన్నారు. ఆధారాలు చూపిస్తుందన్నారు. తమపై రాజకీయ ప్రభావాలుండవన్నారు. నేరస్తులు తప్పించుకోలేరన్నారు.వారిపై అన్యాయంగా కేసులు నమోదు చేసారనుకుంటే న్యాయస్థానం పరంగా పోరాటం చేయవచ్చునన్నారు. ఎఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డితో కలిసి సిఐడి ప్రత్యేక డిజి సంజయ్ గురువారం మీడియాతో మాట్లాడతూ చంద్రబాబు కేసులో అన్ని తప్పించుకోలేని అక్రమాలే ఉన్నాయన్నారు.అగ్రిమెంటుల్లో జీవో నెంబర్‌కు చాలా తేడాలున్నాయన్నారు. సీమెన్స్ కంపెనీ ట్రైనింగ్ మాడ్యుల్ డిస్కౌంట్ ఇస్తామని చెప్పారు. ఎక్కడా కూడా గ్రాంట్ ఇన్ ఎయిడ్ పెడతామని చెప్పలేదన్నారు.బాబు సంతకాలు,ఆధారాలు మీడియా విడుదల చేస్తామన్నారు.

ఎఎజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ కేసులో నిందితునిగా నిరూపించడానికి పక్కా సాక్ష్యాలు ఉన్నాయన్నారు.ఈ కేసు నుంచి చంద్రబాబు తప్పించుకోలేరన్నారు.తాను కేసులో పక్కా నేరస్తుడని గ్రహించినందునే కేసులో వాదించడానికి ఆయన పెద్దపెద్ద న్యాయవాదులను తీసుకుని వచ్చారన్నారు.నేరం ఎప్పటికి దాగదన్నారు.కేసులో చంద్రబాబును నేరస్తుడుగా చూపించే ఆధారాలు న్నాయన్నారు.

# టిడిపితో ఇప్పటికీ బిజెపి పొత్తు లేదు..

## బిజెపి రాష్ట్ర చీఫ్ పురందేశ్వరి



**విజయవాడ,సెప్టెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పొత్తులకు సంబంధించి తమ పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయమే కీలకమని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేసారు.ఇప్పటికైతే జనసేనతో తమ పార్టీ కలిసి ప్రయాణం చేస్తుందన్నారు. టిడిపితో ఎటువంటి ఎన్నికల పొత్తులేదన్నారు.గురువారం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించే కీలక నిర్ణయం ప్రకటించారు. టిడిపితో తమ పార్టీ పొత్తు కొనసాగుతుందని, తమ నిర్ణయం తక్షణం అమలులోకి వస్తుందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక ప్రకటన చేసారు.తమతో పాటు బిజెపి కలిసి వస్తుందనే ఆశాభావం చేసారు.ఎన్నికల్లో తాము సిఎం జగన్‌తో యుద్ధం చేయమంటే చేస్తామన్నారు. ఎలాగైనా ఆయనను గద్దెదించుతామన్నారు. దీనిపై భారతీయ జనతాపార్టీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి స్పష్టతను ఇచ్చారు. తమ పార్టీ జాతీయ పార్టీ అన్నారు. కొన్ని విధి, విధానాలుంటాయన్నారు.

రాష్ట్రంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై జనసేనతో కలిసి పోరాటం చేస్తున్నామన్నారు. ఇప్పటికి ఆ పార్టీతో కలిసి నడుస్తున్నామన్నారు. టిడిపితో పొత్తుకు వెళ్తున్నట్లు ఆ పార్టీ ప్రకటించిందన్నారు.ఈ విషయంలో జనసేన పవన్ నిర్ణయం వాళ్ల ఆలోచనా విధానాల పరిధిలోనిదన్నారు. టిడిపి,జనసేనలతో బిజెపి పొత్తులో ఉంటుందనే అంశాన్ని పవన్ చెప్పలేరన్నారు. ఆయన ఒక సూచన చేసారంతే అన్నారు.రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో బిజెపి రాష్ట్రంలో ఏలా వ్యవహరించాలన్నది తమ అధిష్టానం నిర్ణయమన్నారు. రాష్ట్రంలోని పరిస్థితులపై బిజెపి అధిష్టానానికి అవగాహన స్పష్టత ఉందన్నారు.చంద్రబాబును ఎటువంటి నోటీసు లేకుండా,నేరాభియోగానికి సంబంధించి సాక్ష్యాలు లేకుండా అరెస్ట్ చేయడాన్ని తమ పార్టీ నాయకత్వం ఖండిస్తుందన్నారు.ఒక రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి విషయంలో ఇటువంటి వైఖరి సరికాదన్నారు.అవినీతి జరిగి ఉంటే కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చునన్నారు.కక్ష సాధింపు కోసం అనవసర అభియోగాలు సరికాదన్నదే తమ పార్టీ అభిప్రాయమన్నారు.



# రుజువైన జనసేన 'ప్యాకేజి'

● ప్రభుత్వ సలహాదారు సజ్జల ● పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై పలువురు మంత్రులు, ఎంఎల్‌ఎలు, వైకాంగ్రెస్ నేతల ఎదురుదాడి

**విజయవాడ,సెప్టెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి - జనసేనల పార్టీ పొత్తుపై పవన్ కల్యాణ్ చేసిన ప్రకటన ఏ మాత్రం ఆశ్చర్యంలేని అంశమని ఎపి ప్రభుత్వ సలహాదారులు సజ్జలరామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు.పవన్ ప్రకటనతో ప్యాకేజీ బండారం బయటపడిందన్నారు.పొత్తు ఖాయం చేసుకోవడానికే వెళ్లారన్నారు, రాజమండ్రి సెంట్రల్ జైలులో పవన్ కల్యాణ్,సహా కథానాయకుడు, ఎంఎల్‌ఏ నందమూరి బాలకృష్ణ, టిడిపి జాతీయ నేత నారాలోకేష్‌తో కలిసి రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న చంద్రబాబుతో ములాఖతయ్యారు.ఈ సందర్భంలో ఆయన కీలక ప్రకటన చేసారు.విడిగా వెళ్తే జగన్‌ను,వైకాంగ్రెస్‌ను అరాచకాలను ఎదుర్కోలేమన్నారు.ఆయన పార్టీని గద్దె దించాలంటే అన్ని విపక్షాలు కలిసి పోటీ చేయాలన్నారు.తమపార్టీ జగన్ ప్రభుత్వాన్ని కూలద్రోసేందుకు టిడిపితో కలిసి శుక్రవారం నుంచి ముందుకు అడుగులు వేస్తోందన్నారు. బిజెపికూడా తమతో కలుస్తుందనే నమ్మకం ఉందన్నారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సిఎం జగన్‌పై పలు ఘాటైన వ్యాఖ్యలు చేసారు.ఇందుకు సజ్జల తీవ్రంగానే స్పందించారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుతో మిలాఖత్‌కు కేవలం పొత్తు ఖరారు చేసుకునేందుకు పవన్ వెళ్లాడన్నారు. సైబర్‌బాద్‌ను నిర్మించిన ఘనత చంద్రబాబు ఆపాదించడం.,హైదారాబాద్ అభివృద్దిని చంద్రబాబు చేసాడనడం పవన్ కల్యాణ్ అవగాహనా రాహిత్యానికి నిదర్శనమన్నారు.చంద్రబాబు పక్కా ఆర్థిక నేరస్తుడు.న్యాయస్థానం ఆయనను శిక్షించడం ఖాయమన్నారు.జనసేన,తెలుగుదేశం పొత్తుపై పవన్ కల్యాణ్ చేసిన ప్రకటనను రాష్ట్ర మంత్రులు అంబటి రాంబాబు,కారుమూరి నాగేశ్వరరావు, మెరుగు నాగార్జున, విడదల రజనీ, చెల్లుబోయిన శ్రీనివాస్ వేణు గోపాలకృష్ణ, జోగిరమేష్, ఆర్కేరోజా మాజీ మంత్రులు వెల్లంపల్లి

≫9


విజయవాడలో 'తెలుగుమహిళ'ల ఆందోళన 9లో


# 18న తిరుమలకు సిఎం జగన్

తిరుపతిలో గంగమ్మ ఆలయం సందర్శన

**తిరుమల, సెప్టెంబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రెండురోజుల తిరుమల, తిరుపతి పర్యటనకు 18వతేదీ సాయంత్రం తిరుపతికి విచ్చేస్తున్నారు. తిరుమల వేంకటేశ్వరస్వామికి నిర్వహించే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవరోజు మలయప్పస్వామికి అలంకరింపజేసే పట్టువస్త్రాలను తొలిరోజే ఆయన సమర్పించనున్నారు. ఇందుకు తిరుమలకు విచ్చేస్తున్న సిఎం 18న సాయంత్రం తిరుపతిలో నిర్మితమైన శ్రీనివాససేతు వారధిని ప్రారంభిస్తారు. అనంతరం టిటిడి ఉద్యోగులకు కేటాయించిన ఇళ్లపట్టాలను లాంఛనంగా అందజేసే కార్యక్రమం చేపడతారు. చివరగా తిరుపతిలోసంప్రదాయంప్రకారం తాతయ్యగుంట గంగమ్మ ఆలయానికి చేరుకుంటారు. గంగమ్మను దర్శించు కుని తిరుమలకుచేరుకుంటారు. ఆ రాత్రి 6.30-7 గంటలకు బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్దనుండి పట్టువస్త్రాలు తలపై పెట్టుకుని ఆలయంకు చేరుకుంటారు. స్వామివారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించి, శ్రీవారిని దర్శించుకుంటారు. తొలివాహనంగా పెద్దశేష వాహనసేవలో పాల్గొని రాత్రికి తిరుమలలోనే బసచేస్తారు. 19వతేదీ ఉదయం తిరుమల నుండి బయలుదేరి తాడేపల్లికి వెళతారు. ముఖ్యమంత్రి రాకసందర్భంగా జిల్లా యంత్రాంగం కలెక్టర్ వెంకటరమణారెడ్డి, సంయుక్తకలెక్టర్ డికె బాలాజీ, తిరుపతి ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి భద్రతపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పర్యటన ఏర్పా ట్లును సమీక్షించారు. గురువారం ఉదయం తాతయ్యగుంట గంగమ్మఆలయాన్ని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి సందర్శించి, ఆలయంలో జరుగుతున్న పనులను, ముఖ్యమంత్రి పర్యటనపై ఆలయ వర్గాలతో సమీక్షించారు.

వార్త

మనలో లోపాలే లేవనుకోవడానికి మించిన తప్పిదం మరొకటి లేదు.

-కార్లైల్

# పెరుగుతున్న పేదరికం!

ధనిక, పేదలమధ్య వ్యత్యాసం తగ్గించి సమసమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అందుకోసం నిరుపేద అభ్యున్నతికి స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్లు పాలకులు పదే పదే చెప్పుకుంటున్నా ఆశించిన లక్ష్యానికి చేరుకోలేకపోతున్నారు. పేదలు మరింత పేదలుగా దిగజారిపోతుంటే ధనికులు మరింత లక్ష్మీపుత్రులుగా ఎదిగిపోతున్నారు. భారతదేశం మొత్తం సంపద గుప్పెడు మంది చేతుల్లో చిక్కుకుపోయిందనే విమర్శలను తోసిపుచ్చలేం. దేశజనాభాలో డెబ్బైశాతం మందివద్ద ఎంతసంపద ఉందో అంత కేవలం యాభై, అరవై మంది కుబేరుల చేతుల్లో చిక్కుకుపోయిందని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి.గత రెండు,మూడు దశాబ్దాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది.1998 నుంచి 2011 వరకు నిరుపేదల ఆదాయం పదిశాతం పెరిగితే ఈ లక్ష్మీపుత్రుల ఆదాయం మాత్రం 180 రెట్లకుపైగా పెరిగినట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఆర్థిక అసమానత్వం సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతున్నదని ప్రపంచస్థాయిలో జరిగిన అనేక సదస్సులు తీర్మానించడమే కాక హెచ్చరించాయి కూడా. ఏదిఏమైనా ఒకవైపు సంపన్నుల సంపద మరింత పెరిగిపోతుండడం, పేదల సంపాదన దారుణంగా పడిపోతున్నదనేది కాదనలేని వాస్తవం. కరోనా రక్కసి మానవాళిపై దాడి చేసిన తర్వాత పరిస్థితి మరింతగా దిగజారిపోయింది. ఎందరో మధ్యతరగతి, పేదల పరిస్థితి ఆందోళనకరంగా తయారైంది. జీవనోపాధి కోల్పోయి, స్వగ్రామాలకు చేరిన లక్షలాదిమంది వలస కూలీలు నేటికీ సరైన పనిదొరకక అర్థాకలితో అల్లాడిపోతున్నారు. దేశంలో ఆర్థికంగా అట్టడుగునున్న పది నుండి పదిహేను శాతంఉన్న జనాభా సంపాదన దాదాపు పదిహేను శాతానికిపైగా పడిపోయింది. దీనికితోడు ఎప్పటినుంచో మహిళా కార్మికుల పట్ల వివక్ష కొనసాగుతూనే ఉన్నది. కూలీల చెల్లింపుల విషయంలో ఆసియా దేశాల్లో మహిళలపై వివక్ష తీవ్రంగానే ఉంది. ఒకే పని చేస్తున్న పురుషులకు ఇచ్చే కూలి అదే పనిచేస్తున్న మహిళలకు ఇవ్వడం లేదు. వేతనాల చెల్లింపులో భారత్‌లోని ఈ వ్యత్యాసం అత్యధికంగా ఉన్నదని అనేక సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. భారత్‌లోని కాటన్ స్పిన్నింగ్ మిల్లుల్లో కానీ ఇతర వ్యాపార సంస్థల్లో కూడా బాలికలను తక్కువ వేతనాలతో పనిచేయిస్తున్నారు. ఏదిఏమైనా భారతదేశంలో సంపద అసమానత పెచ్చుమీరుతుండడం పట్ల ఆందోళన వ్యక్తమవుతున్నది. ప్రపంచవ్యాప్తంగా పేదరికాన్ని నిర్మూలించే దిశగా ఆయా దేశాలు అడుగులు వేస్తుంటే బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు చట్టాలు చేసినా త్రికరణశుద్ధిగా అమలు చేయలేని దురదృష్టపు పరిస్థితుల్లో భారత్ ఉన్నది. బాలకార్మిక వ్యవస్థ కొనసాగడానికి అంతకంతకు విస్తరించడానికి పేదరికమే మూలమనేది కాదనలేని వాస్తవం. పేదరికాన్ని తొలగించనంతవరకు బాలకార్మిక వ్యవస్థను నియంత్రించలేమనే వాస్తవాన్ని పాలకులు నేటికీ గ్రహించకపోవడం దురదృష్టకరం. ప్రపంచవ్యాప్తంగా పేదరికాన్ని2030నాటికి మూడుశాతం కంటే దిగువకు తగ్గించాలని ప్రపంచ బ్యాంకు లక్ష్యంగా నిర్దేశించినా ఆ సమయానికి పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించాలని ఐక్యరాజ్యసమితి లక్ష్యంగా నిర్ణయించినా ఆ మేరకు అడుగులు పడడంలేదని చెప్పొచ్చు. మొన్న కరోనాతో పరిస్థితి మరింత దిగజారిపోయింది.ఇక దక్షిణాసియా,కొన్ని ఆఫ్రికా దేశాల్లో పేదరికం ఛాయలు అధికంగా ఉన్నాయి. ప్రపంచంలో పేదలు అత్యధికంగా దక్షిణాసియా, మరికొన్ని ఆఫ్రికా దేశాల్లో ఈ పేదరికం ఛాయలు బాగా కన్పిస్తున్నాయి.ఆదేశాల్లో 1990తో పోలిస్తే జనాభా ఎంత పెరిగిందో పేదల సంఖ్య కూడా అదే స్థాయిలో పెరిగిపోతున్నది. అయితే భారతదేశానికి సంబంధించినంత వరకు అలాంటి పరిస్థితులు లేకపోయినా పేదరికంపై దశాబ్దాల తరబడి పోరాటం చేస్తున్నా నియంత్రించలేకపోతున్నారు. లక్షలాది కోట్ల రూపాయలతో పెద్దఎత్తున వివిధ రకాల పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారు. కానీ వాటి ఫలితాలు ఆశించిన మేరకు కన్పించడం లేదు. స్వల్పవృద్ధి సాధించడం తప్పిస్తే పేదరికాన్ని ఆశించిన స్థాయిలో నిర్మూలించలేకపోతున్నారు. కనీసం రెండుపూటలా పేదల ఆకలితీర్చే లక్ష్యంతో ఎన్నో సబ్సిడీపథకాలను ప్రభుత్వం నిర్వహిస్తున్నది.ప్రజాపంపిణీ వ్యవస్థ అందులో అతిపెద్దదిగా పేర్కొనవచ్చు. దేశంలో సగానికిపైగా ప్రజలు ఈ పథకం కింద లబ్ధిపొందుతున్నారు. కానీ లబ్ధిపొందేవారి సంఖ్య యేడాదియేడాదికి పెరుగుతుండడం పేదల సంఖ్య పెరుగుతుందనే సంకేతాలు ఇస్తున్నది.కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులుమరోలా ఉన్నాయి. గ్రామీణాభివృద్ధిసంస్థ లెక్కలకు, ప్రజాపంపిణీ వ్యవస్థ లెక్కలకు పొంతనలేకుండాపోతున్నది. ఆ లెక్కల ప్రకారం పేదలసంఖ్య తగ్గిపోతుంటే ప్రజాపంపిణీ సంస్థ లెక్కల్లో ఊహించనిరీతిలో పెరిగిపోతున్నది.రెండూ ప్రభుత్వ సంస్థలే.ఇక 1995లో ప్రారంభించిన మధ్యాహ్న భోజన పథకం కింద దాదాపు పదికోట్ల మందికిపైగా పిల్లలకు పాఠశాలల్లో మధ్యాహ్నభోజన వసతి కల్పిస్తున్నారు. యేడాదికి పది,పదిహేను వేలకోట్ల రూపాయలు దేశవ్యాప్తంగా ఖర్చు చేస్తున్నారు. పేదరికాన్ని నిర్మూలించేందుకు ఇటీవల కాలంలో ఉచిత పథకాలను కూడా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దఎత్తున ప్రవేశపెడుతున్నాయి. ఎన్ని పథకాలు రూపొందించినా మరెన్నినిధులు వెచ్చించినా పేదరికంపై పోరాటం ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. ఆఫ్రికా దేశాల్లోనూ ప్రభుత్వాలు కీలకమైన పాత్రపోషిస్తూనే పేదరికాన్ని నిర్మూలించడం సాధ్యపడుతుందనే విషయాన్ని టాంజేనియా అనుభవం చెబుతున్నది. ప్రభుత్వ విధానాలు అందుకు అనుగుణంగా ఉండాలి. ఆర్థికాభివృద్ధితోపాటు సంపద పంపిణీ, వ్యవసాయరంగంలో సంస్కరణలు, వైద్యసేవల విస్తరణ, విద్య తదితర అంశాలపై దృష్టి కేంద్రీకరించాలి.

మానవుని నడక నవగ్రహాల మీదకాక, రాగద్వేషాలనే రెండు గ్రహాల మీద ఆధారపడి ఉంది.



మాతృశ్రీ అనసూయాదేవి

గ్రంథాలను పఠించడం కంటే మనుషులను చదవడం ఎంతో అవశ్యకం.



రోష్ పోకాల్డ్

# ప్రజావాక్కు

## కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రస్తుతం చాలా మంది యువతతోపాటుగా సామాన్య ప్రజలు కూడా సామాజిక మాధ్యమాలకు బాగా అలవాటుపడుతున్నారు. దీనివల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో అంతకంటే పదిరెట్లు నష్టాలే ఎక్కువగా ఉంటున్నాయి.మనకి ఏదైనా ఒక విషయం గురించి తెలియకపోతే దానికోసం పుస్తకాల్లో చూసి చదవడం మానేసి చేతిలో స్మార్ట్‌ఫోన్లు ఉన్నాయి అని అందులో ఉన్నయూట్యూబ్, ఇతరయాప్‌లలో చూసి నేర్చుకుంటున్నారు. చిన్న జ్వరం వచ్చినా లేదా ఇంకేదైనా వ్యాధులు రాగానే ఆస్పత్రులకు వెళ్లడం మానేసి వాటిని ఎలా తగ్గించుకోవచ్చు అని యూట్యూబ్‌లో కొంతమంది డాక్టర్స్,వ్యాధుల నివారణ గురించి ఇంట్లో చేసుకునే వైద్యం గురించి వారు వీడియోస్ చేసి అన్ని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడం వల్ల వాటిని చూసి సొంతంగా చికిత్స చేసుకుంటున్నారు. ఇలా చేయడం వలన కొన్నిసార్లు వ్యాధి తగ్గినా దానికి సంబంధించిన సైడ్ ఎఫెక్ట్ రావడం లాంటివి జరుగుతున్నాయి. అప్పుడు మళ్లీ హాస్పిటల్స్‌కి వెళ్లవలసి వస్తోంది. అలాగే కొన్నిసార్లు అలా స్వయంగా వైద్యం చేసుకోవడం వల్ల అది వికటించి చనిపోతున్నారు. సొంత వైద్యం చేసుకునే వీడియోలు ఎవరూ పెట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాలి.

-ఆకెళ్ళ నాగశ్రీనివాస శర్మ, హైదరాబాద్

## అందరూ స్వార్థపరులే

నేను చెప్పినట్టె అందరూ నడుచుకోవాలి. దేశమంతా నా చేతుల మీదనే నడవాలి. నాస్థానంలో మరెవరూ రాకూడదు. దేశాన్ని నేనే పాలించాలి. అందరూ నా గురించే చర్చించుకోవాలి. ప్రతీచోటా నా పేరే వినిపించాలి. ఎంత స్వార్థం ఇలాంటి స్వార్థపరులు ఒకప్పుడు దేశాన్ని పాలించారు. ఇప్పుడు వారిని మించిన స్వార్థపరులు పాలిస్తున్నారు. ఇలాంటి వారి వల్ల మనిషి సంఘజీవే కాదు స్వార్థజీవి కూడా అని తెలుస్తోంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## అధ్వాన్నంగా మారిన రహదారులు

రాష్ట్రంలో వివిధప్రాంతాల్లో రహదారులు అధ్వాన్నంగా మారాయి. వర్షాలతో రోడ్ల పరిస్థితి మరీ అస్తవ్యస్తంగా మారుతోంది. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లోని పలు మార్గాల్లో ప్రయాణానికి వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ గుంతలు రోడ్లపై ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు ఆవేదనచెందుతున్నారు.అనేక ప్రాంతాల్లో రహదారి విస్తరణ పనులు అసంపూర్తిగా ఉన్నాయి.

-ఆర్.వీరస్వామి, వరంగల్‌జిల్లా

## అంతా చంద్రబాబు మంచికే

ప్రత్యర్థులు అరెస్టయితే చట్టం తనపని తాను చేసుకుపోతుందని అనటం,అదే తమదాకా వస్తే మాత్రం ఓర్వలేక అల్లర్లు, అలజడులు, ఆందోళనలు చేస్తూ హింసకు పాల్పడటం రాజకీయ పార్టీలకి మామూలైపోయింది. అభియోగాలు రావడంతో అవి నిజమో కాదో తెలుసుకొనడానికి చంద్రబాబుని సిఐడి పోలీసు అరెస్టు చేశారు.చంద్రబాబు నాయుడు ఏ తప్పుచేయలేదని తేలితే ఆయన జైలు నుంచి విడుదల అవుతారు. గతంలో ఇలాంటి అరెస్టులు ఎన్ని జరగలేదు.మాజీముఖ్యమంత్రులు, మంత్రులు, సాక్షాత్తు మాజీ ప్రధాన మంత్రిపై సైతం నిందారోపణలు వచ్చి అరెస్టయిన సందర్భాలున్నాయి. అరెస్టయి జైలుకి వెళ్లిన వారంతా బయటకు వచ్చి ప్రజాభిమానంతో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి మంత్రులు అయ్యారు.జగన్ జైలునుంచి విడుదలై వచ్చిన తర్వాతముఖ్యమంత్రి అయ్యారు. అలానే చంద్రబాబు కూడా ప్రజల సానుభూతితో మరోసారి ముఖ్యమంత్రి అవుతారేమో!

-మిథునం, హైదరాబాద్

## దళితబంధు నిబంధనలు?

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటివిడత దళితబంధు పథకంలో ప్రతి నియోజకవర్గానికి 100 యూనిట్లు. ఒక్కొక్కటికి 10 లక్షల రూపాయలు ఇచ్చింది.రెండవ విడత ప్రతి నియోజకవర్గానికి 1100 యూనిట్లు. ప్రతి యూనిట్‌కు పది లక్షలు కేటాయించి ఐదుగురికి పంపిణీ చేస్తుంది. ఒక్కరి పేరు మీదనే పది లక్షలు సాంక్షన్ అయ్యి అకౌంట్‌లో ఐదుగురికి రెండు లక్షల చొప్పున పంచడం జరుగుతుంది. మొదటి విడత ఒక విధంగా, రెండవ విడత ఒకవిధంగా ఉంటుంది.దరఖాస్తుదారులు నష్టపోతున్నారు. ముఖ్యమంత్రి తగిన చర్యలు తీసుకోవాలి. దరఖాస్తుదారులకు పది లక్షలు తప్పక ఇవ్వాలి.

-రాపాక రవీందర్, జనగాం

## అడవులను సంరక్షించుకోవాలి

మనదేశంలో చాలా మంది ఆదివాసులు నివసిస్తూ ఉండటం వలన వారికి అడవులు జీవనాధారంగా ఉన్నాయి. అలాగే ఎన్నో వన్యప్రాణులు పక్షులకు ఆవాసయోగ్యంగా ఉన్నాయి. కానీ నేడు అభివృద్ధి పేరుతో బడా కాంట్రాక్టర్లు, పారిశ్రామికవేత్తలు, హైవేలు, రైలు మార్గాలు నిర్మించడం వలన మైనింగ్, చమురు, గ్యాస్ నిక్షేపాల కొరకు ఏకో టూరిజం అని చెప్పి అడవులను ధ్వంసం చేస్తున్నారు. అడవులు ఉనికి కోల్పోడం వలన ఆదివాసులతోపాటు వన్యప్రాణుల మనుగడ కూడా ప్రశ్నార్థకంగా ఉంది. కనుక అడవులను సంరక్షించుకోవాలి.

-ఎ. వేణు మాధవ్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రజాస్వామ్యంలో సమభావం అత్యావశ్యకం!

**బుద్ధుడు ప్రారంభించిన ప్రజాస్వామ్య పోరాటం, బాబాసాహెబ్ అంబేద్కర్ వరకు కొనసాగి భారతీయ ప్రజలకు రాజ్యాంగం అనే ప్రజాస్వామ్య ఆయుధాన్ని అందించింది. అయితే ఇంకా ఆ పోరాటం పరిపూర్తికాలేదు. అంబేద్కర్ చెప్పినట్లు ప్రజాస్వామ్యం విలువ దాని అమలుపైనే ఆధారపడి ఉంటుంది తప్ప కేవలం రాజ్యాంగం ప్రతిపై కాదు. అందుకే నిజమైన ప్రజాస్వామ్యవ్యవస్థను సాధించుకోవడానికి విశాలప్రాతిపదికపై మరింత శక్తిమంతమైన ఐక్య పోరాటాలు అవసరం. ప్రజలు వాస్తవానికి దగ్గరగా జీవించాలి. లేక పోతే 'లెనిన్' చెప్పినట్లు ఏ మాట వెనుక ఏ భావం దాగి ఉందో తెలుసుకోలేనంత కాలం ప్రజలు మోసపోతూనే ఉంటారు.**

రావుశ్రీ

ప్రపంచంలోనే అతిపెద్ద అభివృద్ధి చెందిన దేశంగా, ప్రజాస్వామ్య దేశంగా ఉన్న అమెరికాలో గత ఎన్నికల సందర్భంగా ట్రంప్ ఓడిపోయిన సమయంలో నేటి అధ్యక్షుడు జోబైడెన్‌కు అధికారం బదలాయింపు చేసే క్రమంలో ఎన్ని వికృత పరిణామాలు సంభవించాయో మన అందరికి తెలుసు. అదే విధంగా బ్రెజిల్‌లో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన నేటి అధ్యక్షుడు లూలాకు అధికారం బదలాయింపు జరిగే సమయంలోఎన్ని అవాంతరాలు ఎదురైనాయో జగమెరిగిన సత్యం. అనగా నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య వ్యవస్థలు ఉన్నా ఆచరణలో నియంత ధోరణులు పెచ్చరిల్లిపోతున్నాయి. కావున ఓటర్ల చైతన్యంతో ఓటు వేయడమేకాదు. ప్రజాస్వామ్యవ్యవస్థను రక్షించుకునేందుకు ప్రతిపౌరుడు బాధ్యతతో మెలగవలసిన అవశ్యకతను గుర్తిస్తూ మనదేశంలో ఉన్న ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి అందరూ కలిసి ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా పరిగణిస్తున్న మన దేశంలో నిజంగా ప్రజాస్వామ్యం అన్నింటా అమలు జరుగుతుందా అంటే అందరూ పెదవులు విరిచే పరిస్థితి. దీనికి ప్రధాన కారణం రాజ్యాంగ ఆశయాలకు, లక్ష్యాలకు విరుద్ధంగా పాలన సాగించడమే. ఇటీవల 'ఇఎయు డెమోక్రసీ ఇండెక్స్'లో మనదేశం 53వ స్థానంలో నిలుచుటయే నిదర్శనం. పౌర స్వేచ్ఛ సూచీలో భారత్ 150వస్థానంలో నిలుచుట బాధాకరమైన విషయం. దేశంలో ఏ ప్రాంతంలోనైనా సమస్యలు సంభవించిన సందర్భంగా దేశప్రధాని ఆ ప్రాంతాన్ని సందర్శించి లోటుపాట్లు సరిదిద్దే చర్యలు చేపట్టాలి. కానీ నేటి మన ప్రధానమంత్రి గత ఆరు నెలలుగా మణిపూర్ మంటల్లో కాలుతున్నా అనేక హింసాత్మక సంఘటనలు చోటుచేసుకుంటున్నా కనీసం నేటివరకూ ఒకసారైనా ఆ రాష్ట్రాన్ని సందర్శించకపోవడం శోచనీయం. దేశంలో పలుచోట్ల మతపరమైన అలజడులు, భాషా,ప్రాంతీయ అసమానతలు, కుల ఘర్షణలు తరచూ జరుగుతున్నవేళ దిద్దుబాటు చర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరం సరికదా ప్రభుత్వాలు అండదండలతో కొన్ని శక్తులు బడుగు బలహీన వర్గాల ప్రజలపై ముఖ్యంగా మహిళలపై దాడులు చేస్తూ కాలర్ ఎగరేసుకుంటూ బాహాటంగా తిరగడం దేనికి సంకేతం. ప్రజాస్వామ్యమా నీవెక్కడ అనే ప్రశ్న తలెత్తుతోంది. రాజ్యాంగం ప్రసాదించిన భావ ప్రకటనా స్వేచ్ఛను కూడా హరిస్తున్నారు. తరచూ 'ఇంటర్నెట్ షట్‌డౌన్'లో కూడా మనదేశం ముందున్నది. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశ్నించే గొంతులను అక్రమ నిర్బంధాలతో అణిచివేస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన నేటి ప్రజాప్రతినిధులు నియంతలుగా మారుతూ పాలన సాగిస్తున్నారు. ప్రజల్లో కూడా చైతన్యం రావాలి. భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాలరాసే పాలకులను తమ ఓటు ద్వారా ఇంటికి పంపాలి. కుల,మత, వర్గ ప్రాంతీయ భాషా వంటి వాటికి అతీతంగా దేశంలో అందరికీ రాజ్యాంగం ప్రకారం పాలించే వారికి, సమసమాజం కోసం పరితపించే పార్టీలకు, నాయకులకు తమ సహాయ సహకారాలు అందించాలి. తద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన, ఆశించిన రాజ్యాంగ ఆశయాల సాధనకు మనం అందరం కలిసి కృషి చేసినవారమవుతాం. మనుషులందరికీ సమాన హక్కులు,సమాన అవకాశాలు,సమాన భాగస్వామ్యం, పాలనలో పారదర్శకత, గౌరవప్రదమైన జీవితం, వివక్షకు తావు




లేని మానవ సంబంధాలు అన్నీకలిస్తే ప్రజాస్వామ్యం. ఆ పేరు ఎత్తగానే మనకు గ్రీకుతత్వవేత్తలు అరిస్టాటిల్, ప్లేటో వంటిఆనాటి పాలనా వ్యవస్థలు గుర్తొస్తాయి. ప్రజాస్వామ్య పునాదులు అక్కడే ఉన్నట్టు చరిత్రకారులు ఇప్పటివరకు చెప్పుకుంటూ వస్తున్నారు. గ్రీకు రాజ్యంలో సమానత్వం అనే మాట వేళ్లూనుకొనకముందే భారతదేశం అని ఇప్పుడు మనం పిలుచుకుంటున్న ఈ గడ్డమీద సమానత్వం, స్వేచ్ఛ, సోదరత్వ భావనలు పరిఢవిల్లాయి అని తెలుస్తోంది. గౌతమ బుద్ధుడు,తదుపరి అశోకుడు మనదేశంలో సమానత్వ సమాజస్థాపనకు కృషిచేశారు. వేమన, కబీర్,రవిదాస్, జ్యోతిరావుపూలే వంటి వారు అనేక సామాజిక వివక్షతలపై పోరుబాట పట్టారు. నేటి ఈ భారతదేశ నిర్మాణానికి దిశానిర్దేశం చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కృషి మరువలేనిది. అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవాన్ని యేటా సెప్టెంబర్ 15వ తేదీన నిర్వహించాలని 1997 సెప్టెంబరు 16న ఈజిప్టు రాజధాని కైరోలో జరిగిన సమావేశం ఒక ప్రకటన విడుదల చేసింది. ఆ ప్రకటనలో మొదటి భాగంలో మొట్టమొదటి పేరాలో 'సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక తేడాలు లేకుండా ప్రపంచంలోని ప్రజలందరూ ఒకే విధమైన విలువలపైన ఆధారపడి జీవితాలను గడిపే హక్కు ప్రజాస్వామిక విలువలలో అత్యంత ముఖ్యమైన అంశం' అంటూ దిశానిర్దేశనం చేశారు. ప్రజాస్వామ్యం వివిధ దేశాల్లో రకరకాల రూపాల్లో అమలు జరుగుతున్నది.కొన్నిదేశాలు చిత్తశుద్ధితో ప్రజాస్వామ్య విలువలను పాటిస్తుంటే మరికొన్ని ఆ పేరును వల్లెవేస్తున్నాయి. భారత ప్రజాస్వామ్యం కూడా కొన్ని సవాళ్లను ఎదుర్కొంటున్నది. ముఖ్యంగా ఇటీవల కాలంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు మాకు మెజారిటీ ఉందనే భావనతో, నిరంకుశ పద్ధతిలో పాలన సాగిస్తున్నారు. వివాదాస్పదమైన చట్టాలు చేస్తున్నారు.తరచూ న్యాయస్థానాలు చుట్టూ తిరిగే పరిస్థితి ఏర్పడింది. రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన సంస్థల్లో అధికారపక్షం జోక్యం ఎక్కువైంది. తాజాగా ఎన్నికల సంఘం నిర్మాణంలో సిజేఐని తప్పించే ప్రయత్నం, కొలీజియంలో కూడా తలదూర్చడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజాచైతన్యం ద్వారానే మన ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించగలం. మన ప్రజాస్వామ్యం యూరప్, అమెరికా నమూనాల నుంచి కొన్ని అంశాలను తీసుకొని చట్టాలలో పొందుపరుచుకొని ఉండవచ్చు. కానీ గత రెండున్నర వేల సంవత్సరాల ప్రజల బలమైన సమానత్వ కోరికలు, సంఘర్షణలు, త్యాగాలు ఈ ప్రజాస్వామ్య భావజాలం వెనుక ఉన్నాయి.ప్రజాస్వామ్యం అనగానే 'ప్రజల కోసం, ప్రజల చేత, ప్రజల ప్రభుత్వం' అన్న అబ్రహం లింకన్ మాటలను ఉటంకిస్తుంటాం.కానీ ఇది పాక్షిక సత్యం. ప్రజాస్వామ్య భావనను భారతదేశానికి అన్వయించే విధంగా వ్యాఖ్యానించిన వారు బాబాసాహెబ్ అంబేద్కర్. భారతదేశంలో స్వేచ్ఛ, సమానత్వం, సోదరత్వంతో కూడిన సమాజం కావాలని ఆయన ప్రకటించారు. అందులో సోదరత్వం అత్యంత అవశ్యకమని కూడా ఉద్ఘాటించారు. సోదరత్వానికి మరో రూపమే ప్రజాస్వామ్యమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యమంటే ప్రభుత్వాలు అనుసరించే విధానం మాత్రమే కాదని, ప్రజల జీవన విధానంలో ప్రతిబింబించే సోదరత్వమే ప్రజాస్వామ్యమని స్పష్టం చేశారు. అందుకే భారతదేశ ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా ప్రజాస్వామ్యాన్ని సోదరత్వ భావనగా చూడాలి. అటువంటి సమానత్వ విలువల కోసం, జీవితాల కోసం సాగిన మహాసంగ్రామమే రెండున్నరవేల సంవత్సరాల మన ప్రజాస్వామ్య ఉద్యమం. వీటన్నింటితోపాటు బాబాసాహెబ్ అంబేద్కర్ తన నలభై సంవత్సరాల రాజకీయ జీవితంలో నిరంతరంగా అధ్యయనం-పోరాటం అనేవిధానంతో సాగించిన సంఘర్షణభారత రాజ్యాంగంలో ప్రజాస్వామ్య విలువలకు స్థానం కల్పించింది. బుద్ధుడు ప్రారంభించిన ప్రజాస్వామ్య పోరాటం, బాబాసాహెబ్ అంబేద్కర్ వరకు కొనసాగి భారతీయ ప్రజలకు రాజ్యాంగం అనే ప్రజాస్వామ్య ఆయుధాన్ని అందించింది. అయితే ఇంకా ఆ పోరాటం పరిపూర్తికాలేదు. అంబేద్కర్ చెప్పినట్లు ప్రజాస్వామ్యం విలువ దాని అమలుపైనే ఆధారపడి ఉంటుంది తప్ప కేవలం రాజ్యాంగం ప్రతిపై కాదు. అందుకే నిజమైన ప్రజాస్వామ్యవ్యవస్థను సాధించుకోవడానికి విశాలప్రాతిపదికపై మరింత శక్తిమంతమైన ఐక్య పోరాటాలు అవసరం. ప్రజలు వాస్తవానికి దగ్గరగా జీవించాలి. లేక పోతే 'లెనిన్' చెప్పినట్లు ఏ మాట వెనుక ఏ భావం దాగి ఉందో తెలుసుకోలేనంత కాలం ప్రజలు మోసపోతూనే ఉంటారు. ●

# అంతరించిపోతున్న వన్యప్రాణులు

మోటె చిరంజీవి

దేశంలో రక్షిత ప్రాంతాలు మానవాళి అభివృద్ధి వేగానికి వేలైన్లుగా భూగోళంపై నివసిస్తూ ప్రకృతి సమతుల్యతను కాపాడుతూ వస్తున్నటువంటి అనేక జీవజాతులు క్రమక్రమంగా అంతరించిపోతున్నాయి. ఎన్నోజీవులు అంతరించిపోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. ఇటువంటి పరిస్థితి ఎదురుకాకుండా కొంతలో కొంతైనా నివారించేందుకుగాను ప్రతిదేశం తన భూభాగం పరిధిలో ఉన్నటువంటి ప్రమాదాన్ని గుర్తించి ఉన్నజీవుల రక్షణకు కట్టుదిట్టమైనటువంటి చర్యలను చేపట్టింది. స్వాతంత్య్రం సాధించిన తర్వాత భారత ప్రభుత్వం అనేక ప్రాంతాలను వన్య ప్రాణి రిజర్వులుగా ప్రకటించి పర్యావరణ మార్పులను సమస్యలపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతున్నటువంటి ప్రస్తుత తరుణంలో దేశంలోని వన్యప్రాణి సంరక్షణ కేంద్రాల గురించి ఆలోచించి వాటికి సంరక్షణ అధికారులను కేటాయించి వన్యప్రాణులను కాపాడుతుంది ప్రభుత్వం. 1898లో జంతు సంపాదన పరిరక్షించడానికి మొదట పక్షుల అభయారణ్యాన్ని తమిళనాడులో వేదాంతంగాల్ ఏర్పాటు చేసింది. 1935లో మొదటి పార్కుగా ఉత్తరప్రదేశ్‌లోని హేళి జాతీయ పార్కులో ఏర్పాటు చేసింది. దీన్ని ఇప్పుడు జిమ్ కార్బెట్ పార్క్‌గా పిలుస్తున్నారు.ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితుల్లో 42,100జాతులు అంతరించిపోయే ప్రమాదం ఉందని అంతర్జాతీయ ప్రకృతి పరిరక్షణ సమితి అంచనా వేసింది. ఈ సమస్యను పరిష్కరించడానికి భూమిపైన ఉన్న వన్యప్రణాలను సంరక్షించడానికి జాతీయ, అంతర్జాతీయ ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయి. వన్యప్రాణుల సంరక్షణ చట్టాలను చూసినట్లయితే భారతదేశ వన్యప్రాణి సంరక్షణ చట్టం-1972, అటవీపక్షుల, జంతువుల భద్రతా చట్టం-1912, భారతీయ ఏనుగుల భద్రతా చట్టం-1879, బెంగాల్ ఖడ్గమృగ చట్టం 1932, మద్రాసు అటవీ ఏనుగుల చట్టం 1873, అసోం ఖడ్గమృగ భద్రతాచట్టం 1954,అంతేకాకుడా ఆదేశిక సూత్రాల్లో ని 48వ ప్రకరణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వన్యప్రాణులను సంరక్షించాలని పేర్కొంది. అదేవిధంగా 51ఏ ప్రకారం వన్యప్రాణుల సంరక్షణ పౌరుల ప్రాథమిక విధిగా పేర్కొంది. 42వ సవరణ ద్వారా వన్యప్రాణుల సంరక్షణ రాష్ట్ర జాబితా నుంచి ఉమ్మడి జాబితాలోకి మార్చారు. జాతీయ పార్కులు 2014 ఏప్రిల్ నాటికి 166 జాతీయ పార్కులు ఆమోదించబడి ఉంటే వాటిలో 102 జాతీయ పార్కులు ఏర్పాటయ్యాయి. వీటిలో కూడా వన్యప్రాణులకు, వీటితోపాటు పశుసంపదకూ రక్షణ లభిస్తుంది. జాతీయహోదా ఇవ్వబడిన వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలే జాతీయ పార్కులు. అంతరించిపోతున్న జంతుజాలం వృక్షజాతులు జీవవైవిధ్యంపైన ప్రభుత్వం, ఇతర స్వచ్ఛంద సంస్థలు పనిచేస్తున్నాయి. వన్యప్రాణులకు అవసరమైనటువంటి వసతుల్లో భాగంగా నివాసం, మైదానాలు, నీటి వసతి ఉండేలా చర్యలు తీసుకోవడమే కాకుండా నిబంధనల మేరకు జంతువులకుఆరోగ్య పరీక్షలు కూడా చేయించి అవసరమైన టీకాలను ఎప్పటికప్పుడు వేయించి, ఆరోగ్యరీత్యా కూడా చూసుకుంటున్నారు. ఇలా చేస్తే వన్యప్రాణుల సంరక్షణ సాధ్యమవుతుంది. అటవీ ప్రాంతాల్లో జీవించే వన్యప్రాణులు వేసవిలో నీటి కొరతతో ప్రాణాలు కోల్పోకూడదనే ఉద్దేశంతో అటవీశాఖ చర్యలు చేపట్టింది. సహజ నీటి వనరులు లేనిచోట నీటిని అందుబాటులో ఉంచేవిధంగా చెక్ డ్యాంలు,ససార్ పిట్లు, నీటికుంటలు, చెక్‌వాల్స్ సోలార్ బోర్లను ఏర్పాటు చేశారు.అటవీప్రాంతంలో వేటగాళ్ల ఉచ్చుకు వన్యప్రాణులు బలవుతున్నాయి.వేటగాళ్ల ఆటకట్టించేందుకు, అధికారులు కఠిన చర్యలు చేపడుతున్నారు. వేటగాళ్లపైనిరంతర నిఘాపెట్టి వారి కదలికను నియంత్రిస్తున్నారు. అభయారణ్యంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడంతోపాటు గూడేలలో గార్డుల నిఘాతోపాటు కొరియర్ వ్యవస్థను పటిష్ఠం చేస్తున్నారు. ●

# ఇంజనీరింగ్ ప్రతిభకు నిలువుటద్దం విశ్వేశ్వరయ్య



సుంకవల్లి సత్తిరాజు

నిజమైన ప్రతిభ మరుగున పడిపోతే జాతి జవసత్వాలు అడుగంటి, అభివృద్ధి నశించి భావితరాలకు తీరని ద్రోహం జరుగుతుంది. కాబట్టి ప్రతిభకు అగ్రతాంబూలమివ్వాలి. విదేశాలకు తరలిపోతున్న వివిధ రంగాలకు చెందిన అత్యుత్తమ ప్రతిభావంతులకు విదేశాలు కల్పిస్తున్న అవకాశాలను, వేతనాలను, మనదేశంలో కూడా కల్పించి 'బ్రెయిన్ డ్రెయిన్'కు అడ్డుకట్ట వేయాలి. విదేశాల్లోని భారతీయ మేధాశక్తిని స్వదేశీ అవసరాలకు వినియోగించాలి. ఇంజనీరింగ్ రంగంలో ప్రస్తుతం ఎన్నో శాఖలు ఏర్పడ్డాయి. మనదేశంలో అత్యధిక శాతంమంది ఇంజనీరింగ్ రంగంలో ఉద్యోగాలు చేస్తున్నారు. వర్తమానంలో సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ రంగానికి విశేష ప్రాధాన్యత ఉంది.ఇదే సందర్భంలో దేశాభివృద్ధిలో సివిల్ ఇంజనీర్లపాత్ర మరువరాదు. మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో సాంకేతిక నైపుణ్యం ఇంజనీరింగ్ రంగానికి కీలకంగా మారింది. భవన నిర్మాణాలు,రోడ్లు, వంతెనలు, నీటిపారుదల ప్రాజెక్టుల వంటి విషయంలో ఉత్తమ సాంకేతిక నైపుణ్యత ప్రదర్శించాలి. పల్లెల నుండి నగరాలకు భారీగా వలస పెరుగుతున్నది. విద్యకోసం, ఉపాధి కోసం యువత నగరబాట పడుతున్నది.ఈ కారణాల వలన నగరాలు అధిక జనాభతో కిటకిటలాడుతున్నాయి. రోడ్లన్నీ రద్దీగా మారుతున్నాయి. ఆకాశహర్మ్యాలు పెరిగిపోతున్నాయి. నగర శివార్లు కూడా నగరాల్లో కలిసిపోతున్నాయి. భవన నిర్మాణాలు పెరిగిపోతున్నాయి. జనారణ్యంలోని కాంక్రీటు నిర్మాణాల వలన చెరువులు, కుంటలు, చెట్లు అంతరించిపోతున్నాయి. నీరు ఇంకే మార్గం కనబడడం లేదు.ట్రాఫిక్ సమస్యను నివారించడానికి వినూత్నమైన ఫ్లైఓవర్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. భవిష్యత్తులో ప్రజల అవసరాల్లో ఇంజనీరింగ్ రంగం తలమానికం కాబోతున్నది. ముఖ్యంగా సివిల్ ఇంజనీర్ల అవసరం ఎంతైనా ఉంది. మనదేశంలో గతంలోనే అనేక మంది ఇంజనీర్లు తమ ప్రతిభతో జనజీవితాల్లో పెనుమార్పులు తీసుకువచ్చారు. నదులకు ఆనకట్టలు కట్టడం,వరదల వలన ప్రాణనష్టం కలగకుండా అనేక వరద నివారణ ప్రణాళికలను రచించడం, డ్రైనేజీ వ్యవస్థను పటిష్ఠంగా రూపొందించి, నగరవాసులను అధికవర్షాల వలన కలిగే ఇబ్బందుల నుండి కాపాడడం వంటి చర్యల వలన ఎంతో మంది ఇంజనీర్లు ఈనాటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా మిగిలిపోయారు. వర్షాధారమైన భారతదేశంలో వ్యవసాయం బోరుబావులపై ఆధారపడి ఉంది. నిరంతరం నీటిని భూగర్భం నుండి వందలాది అడుగులలోతులో నుండి వెలికితీయడం వలన భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయి. వేసవిలో సాగునీటికే కాకుండా తాగునీటికి కూడా కష్టాలు పడవలసి వస్తున్నది.పైగా అధిక హార్స్ పవర్ మోటార్లను వాడడం వలన అధిక విద్యుత్ వినియోగించవలసి వస్తున్నది. విద్యుత్ అవసరాలకు బొగ్గును వినియోగించడం వలన అధిక వ్యయంతోపాటు బొగ్గునిల్వలు కూడా తగ్గిపోతున్నాయి. కేవలం వాతావరణ పరిస్థితులపై, వర్షాలపై ఆధారపడడం వలన అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.మనదేశంలో ఎన్నోనదులున్నాయి. అధిక వర్షాలు, వరదలు సంభవించినప్పుడు నదులు నీటితో నిండుగా కనబడుతున్నా నదుల్లోని నీరు సక్రమంగా వినియోగించలేకపోతున్నాం. ఇలాంటి పరిస్థితులను



నేడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి

సరిదిద్ది నీటి సద్వినియోగానికి భారతదేశంలోని పలు ప్రాంతాల్లో ఆనకట్టలు నిర్మించడంలో స్వదేశీ, విదేశీ ఇంజనీర్లు విశేష కృషి చేశారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య,సర్‌ఆర్థర్ కాటన్ వంటి ఇంజనీర్లు నీటి పారుదల రంగంలో అనితర సాధ్యమైన కృషి చేశారు. అలాంటి వారిలో నభూతో నభవిష్యతి అనేరీతిలో యావత్ ప్రపంచం అబ్బురపడేలా తన ఇంజనీరింగ్ నైపుణ్యత ప్రదర్శించి పలు నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణాలకు, వరద నివారణకుపలు ప్రణాళికలు రచించి కేవలం భారతదేశానికే కాకుండా ఇతర దేశాలకు కూడా తన ఇంజనీరింగ్ ప్రతిభను అందించిన విశ్వవిఖ్యాతి గాంచిన భారతీయ ఇంజనీరింగ్ శిఖరం మోక్షగుండంవిశ్వేశ్వరయ్య గురించి ఇంజనీరింగ్ విద్యనభ్యసించే విద్యార్థులు,యువ ఇంజనీర్లు తెలుసుకోవాలి. విశ్వేశ్వరయ్య పూర్వీకులు ఆంధ్రప్రదేశ్‌లో ప్రకాశం జిల్లాలోని 'మోక్షగుండం' అనే గ్రామానికి చెందినవారు. ఈ కారణంగానే విశ్వేశ్వరయ్య ఇంటిపేరు 'మోక్షగుండం'గా స్థిరపడిపోయింది. విశ్వేశ్వరయ్య ఇప్పటి కర్ణాటక రాష్ట్రంలోని ముద్దెనహళ్లి అనే గ్రామంలో జన్మించారు. చిక్కబళ్లాపూర్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం చేసి, బెంగళూరులో ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేసుకుని పూనెలో ఇంజనీరింగ్ విద్యనభ్యసించి, ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణత సాధించాడు. ముంబైలోని పబ్లిక్ వర్క్ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ ఇంజనీర్‌గా పనిచేశారు. అనేక కష్టాలను అనుభవించి అత్యంత ప్రతిభతో ఇంజనీర్‌పట్టా సంపాదించిన విశ్వేశ్వరయ్య దేశంలోని పలు ప్రాంతాలకు చేపట్టిన నీటిపారుదల వ్యవస్థలను నిర్మించి ఇరిగేషన్ రంగంలో అత్యంత ప్రతిభావంతమైన భూమిక పోషించారు. ప్రస్తుత కర్ణాటకలోని కృష్ణరాజ సాగర్‌డ్యామ్ నిర్మాణ సారథ్యబాధ్యతను స్వీకరించి, అనేకమంది దాహార్తినితీర్చాడు. పలుప్రాంతాలకు సాగునీరు అందించాడు. కావేరీ నదిపై నిర్మించబడిన కృష్ణరాజ సాగర్ డ్యామ్ ఆసియాలో అతిపెద్ద డ్యామ్. దీనికి ఆటోమేటిక్ గేట్లను అమర్చి విశ్వేశ్వరయ్య తన ప్రతిభను చాటిచెప్పాడు. హైదరాబాద్, ముంబై నగరాల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు ఆయన చేసిన కృషి మరువలేనిది. 1908వ సంవత్సరం సెప్టెంబర్ 28వ తేదీన హైదరాబాద్ నగరాన్ని మూసీనదీ వరద ప్రవాహం ముంచెత్తింది. 'తుగ్యానీ సితంబర్'గాపిలవబడే నాటివిపత్తు భాగ్యనగరానికి తీరని నష్టం కలిగించింది. 15వేల మందికిపైగా ప్రజలు చనిపోయారు. రెండు లక్షల మందికిపైగా ప్రజలు నిరాశ్రయులైనారు. ఇంతటి ఘోరవిపత్తు భవిష్యత్తులో పునరావృతం కాకూడదన్న ధ్యేయంతో అప్పటి నిజాం నవాబు మీర్ మహబూబ్ ఆలీఖాన్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు మూసీనది వరదల నుండి భాగ్యనగర ప్రజలను రక్షించేబాధ్యతను అప్పగించడం జరిగింది. గ్వాలియర్‌లోని టిగ్రా డామ్ విషయంలోను, బీహార్‌లోని గంగానదిపై నిర్మించిన మొకామా బ్రిడ్జి విషయంలోను విశ్వేశ్వరయ్య కృషి, సాంకేతిక సహాయం ఎంతగానో దోహదపడ్డాయి. విశాఖపోర్టు రక్షణ కోసం, తిరుమల ఘాట్ రోడ్‌నిర్మాణం కోసం విశ్వేశ్వరయ్య విశేషకృషిచేశారు. భారతదేశం లోనే కాకుండా విదేశాల్లో కూడా చెక్కుచెదరని నిర్మాణాలకు ఆయన ఊపిరిపోశాడు.విశ్వేశ్వరయ్య సేవలకు గుర్తింపుగా బ్రిటిష్ ప్రభుత్వం ఆయనను వివిధ అవార్డులతో ఘనంగా సత్కరించింది. భారతదేశంలోని ఎనిమిది విశ్వవిద్యాలయాలు ఆయనకు గౌరవ డాక్టరేట్లను ప్రదానం చేయడం విశేషం. మోక్షగుండం విశ్వేశ్వరయ్య సాధించిన విజయాలు, ఆయన ప్రతిభా సామర్థ్యాలను నేటి విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలి. నైపుణ్యం కొరవడిన చదువుల వలన ఫలితం శూన్యం. ప్రతిభ లేని పట్టాల వలన ప్రయోజనం శూన్యం. ఏ రంగంలోనైనా రాణించాలన్నా ఉత్తమ ప్రమాణాలతో కూడిన విద్యకావాలి. దేశానికి తమవంతు సేవ చేయడంద్వారా జీవితానికి సార్థకత చేకూరుతుంది. ●

# ‘పర్యావరణంపై విస్తృత పరిశోధనలు’

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు14, ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణలో ప్రకృతిని కాపాడుకోవల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆంధ్రప్రదేశ్ లేబర్ వెల్ఫేర్ కమీషనర్ ఎం.వి.శేషగిరిబాబు అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని పర్యావరణశాస్త్ర విభాగం, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎంఎస్ఎంఇలు సంయుక్తంగా ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎన్విరాన్‌మెంటల్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ అనే అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు గురువారం ప్రారంభమైంది. ఈ సదస్సుకు సదస్సు డైరెక్టర్ డాక్టర్ పి.బ్రహ్మోజీరావు అధ్యక్షత వహించారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న శేషగిరిబాబు మాట్లాడుతూ ప్రతీ జీవికి




జీవనాధారం ప్రకృతి అని, ప్రకృతిని కాపాడుకోవల్సిన బాధ్యతను మరువకూడదన్నారు. మనిషి తన స్వార్థప్రయోజనాల కోసం పర్యావరణానికి విఘాతం కల్గిస్తున్నాడన్నారు. అటువంటి చర్యలతో భవిష్యత్‌లో మనిషే నష్టపోతున్నారన్నారు. దేశంలో ప్రతీరోజు 15వేల టన్నుల చెత్త గృహవ్యర్థాల నుంచి వస్తుండటం బాధాకరమన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్‌ను నిరోదించాలన్నారు. వీసి ఆచార్య పి.రాజశేఖర్ మాట్లాడుతూ ప్రకృతి మానవునికి గొంతుక వంటిదన్నారు. ప్రకృతి అవాంతరాలకు పట్టణీకరణ ఒకకారణంగా చెప్పవచ్చన్నారు. అలాగే వాహనాలతో కాలుష్యం పెరిగి మానవ సమాజం ప్రమాదంలో పడే అవకాశాలున్నాయన్నారు. వేగంగా విస్తరిస్తున్న కాలుష్యంవల్ల ప్రకృతికి తీవ్ర విఘాతం కలుగుతుందన్నారు. వాతావరణ పరిరక్షణపై పరిశోధనలు వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సదస్సు డైరెక్టర్ డా॥పి.బ్రహ్మోజీరావు సదస్సు ఉద్దేశాలను, లక్ష్యాలను వివరించారు. ఈసదస్సులో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎంఎస్ఎంఇ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎస్.గ్లోరీ స్వరూపా, కెన్యాలోని కొయిటాలెల్ సమోయ్ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ జార్జి మోరారా అన్‌టుంబి, శ్రీలంకలోని ఇండస్ట్రియల్ సర్వీసెస్ బ్యూరో, ఇంటర్నేషనల్ ఎక్స్‌పర్ట్ ధనుష్క బండారా, నేపాల్‌లోని ఖాట్మండ్ యూనివర్సిటీ డిపార్‌మెంట్ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నాని రౌత్, 300మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల జీతాల చెల్లింపులో చిన్నచూపు తగదు

## ఎస్టీయు ఎన్‌టిఆర్ జిల్లా శాఖ

వీరులపాడు, సెప్టెంబరు 14, ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ ఉన్నటువంటి ఉపాధ్యాయుల జీతాలపై ఇంకెంతకాలం వేచిచూడాలి.. ఇంకా ఎన్ని నెలలు బ్యాంకులకు అపరాధ రుసుము చెల్లించాలో అధికారులు స్పష్టం చేయాలని, ఉపాధ్యాయుల జీతాలు జీవితాలు అంటే చిన్న చూపు తగదని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎన్‌టిఆర్ జిల్లా శాఖ అధ్యక్షుడు వేముల బిక్షమయ్య తెలిపారు. వీరులపాడు మండల సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల అధ్యక్షులు శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో జగన్నాథపురం, నరసింహారావు పాలెం, జుజ్జూరు, అల్లూరు, పెద్దాపురం గ్రామాల్లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఆవేదన, ఆక్రందన అర్థం చేసుకోవడంలో అధికారులు వైఫల్యం చెందారని, గత నాలుగు మాసాలుగా జీతాలు అందక ఉపాధ్యాయులు వారి గృహ రుణాలు, వ్యక్తిగత రుణాలు, బ్యాంకులో నెలసరి వాయిదాలు చెల్లించలేక, ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల దగ్గర అధిక వడ్డీకి అప్పులు చేసి బ్యాంకులకు నెలసరి వాయిదాలు చెల్లిస్తున్నారని,



వేలమంది ఉపాధ్యాయులు నెలసరి వాయిదాలు చెల్లించలేక అపరాధ రుసుములు భరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తక్షణం విద్యాశాఖాధికారులు, ఖజానా అధికారులు సమన్వయంతో పనిచేసి పెండింగ్ జీతాలు చెల్లించుటకు ఏర్పాటు చేయాలని, అవసరమైతే గడువు తేదిని 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు పొడిగించాలని డిమాండ్ చేశారు. నేటి వరకు అప్‌గ్రేడ్ హైస్కూల్స్, హెడ్మాస్టర్ పోస్ట్ కోల్పోయిన హైస్కూల్స్, అనేక మండలాల్లో క్యాడర్ స్ట్రెన్త్ గజిబిజిగా మిస్ మ్యాచ్ అయిందని, వీటన్నింటిని సరిచేయడానికి 4 నెలల సమయం సరిపోలేదా.. అని ప్రశ్నించారు? రాష్ట్ర ఖజానా కార్యాలయ అధికారులు మరియు విద్యాశాఖాధికారులు అనేక ప్రయత్నాలు చేస్తున్నట్లు బయటికి కనిపిస్తున్నప్పటికి అంతర్గతంగా క్యాడర్స్ స్ట్రెన్త్ సమస్యలు పరిష్కారం కావడం లేదని ఇంకా ఎంతకాలం పడుతుందో కూడా అధికారులు ఖచ్చితంగా చెప్పలేకపోతున్నారని విమర్శించారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు శ్రీరామమూర్తి, జిల్లా శాఖ ఉపాధ్యక్షులు అంజిరెడ్డి, జిల్లా శాఖ ఆర్థిక కమిటీ సభ్యులు సుబ్బారావు, మండల ఉపాధ్యక్షులు రమేష్, కంచికచర్ల మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాసరావు, కంచికచర్ల మండల శాఖ ఉపాధ్యక్షులు నంద్రు సురేష్‌బాబు పాల్గొన్నారు.

# నిఫ్టి50 అధిగమించిన 20వేల మైలురాయి

విజయవాడ, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :నిఫ్టి 50 తొలిసారిగా 20వేల మైలురాయిని అధిగమించింది. ఆ క్రమంలో నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ ఎండి సిఈవో ఆశిష్ కుమార్ చౌహాన్ తన అభిప్రాయాలను పంచుకుంటూ భారతదేశం యొక్క ఇష్టమైన స్టాక్ ఇండెక్స్ నిఫ్టీ 50 నేడు చారిత్రాత్మక ముఖ్యమైన మైలురాయిని చేరుకుంటూ 20వేల మార్క్‌ను అందుకుంది. గత 27 సం॥లలో పురోగతి ప్రారంభ సూచీలు వెయ్యి వద్ద ప్రారంభించబడి భారతదేశ క్యాపిటల్ మార్కెట్‌లో భారతీయ విదేశీ పెట్టుబడిదారులు ఉంచిన నమ్మకానికి దాని నియంత్రణ న్యాయమైన సమర్థమైన పారదర్శకమైన తక్కువ ఖరీదులో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే క్రమబద్ధమైన మార్కెట్ ప్లేస్‌గా నిలిచింది.

# పవన్‌కల్యాణ్ కీలక నిర్ణయం

## --గుంటూరు ఈస్ట్ భాజపా కన్వీనర్ శనక్కాయల ఉమాశంకర్

గుంటూరు క్రైమ్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త : పొత్తులపై నిర్ణయం జాతీయ నాయకత్వానిదే అని భారతీయ జనతాపార్టీ గుంటూరు ఈస్ట్ కన్వీనర్ శనక్కాయల ఉమాశంకర్ అన్నారు.గురువారం



మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి జనసేన పొత్తుకు సంబంధించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఏపి చరిత్రలో కీలక నిర్ణయం తీసుకున్నారని ఇక నుండి జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీతో కలసికట్టుగా వైసీపీ ప్రభుత్వం పై పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఎన్నికల్లో అవలంభించే విధానాన్ని ప్రజలందరూ సంతోషిస్తున్నారు.బిజేపి,జనసేన తో పొత్తులో ఉంది.ఈ రోజు పవన్ కళ్యాణ్ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా రాష్ట్ర బిజేపి నాయకులు మరియు కేంద్ర బిజేపి నాయకులు అందరూ కూడా పరిశీలిస్తున్నారు.దీనిపై తుది నిర్ణయం ప్రధాని మోడీ,జేపి నడ్డా నిర్ణయిస్తారు.వారి నిర్ణయం మేరకే ఆంధ్రాలో బిజేపి కొనసాగుతుంది.ప్రస్తుతం పవన్ కల్యాణ్‌తో మాపొత్తు మా స్నేహం కొనసాగుతూనే ఉంటుంది.

## ‘ఆరోగ్య రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత’

గుంటూరు విద్య, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతను ఇవ్వడం ఎంతో అభినందనీయమని గుంటూరు జిల్లా వైసీపీ డాక్టర్ సెల్ అధ్యక్షుడు డాక్టర్ వై షేక్ అన్నారు.స్థానికంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపి సీఎం జగన్మోహనరెడ్డి ప్రభుత్వం ఆరోగ్య రంగానికి పెద్దపీట వేస్తుంది.అనేక రకాల పథకాల ద్వారా పేదవాడి గడప దగ్గరకు వైద్యాన్ని దరిచేరుస్తుంది.ఇందులో భాగంగా ఈనెల 15నుంచి 29వ తేది వరకు ఇంటింటికి వెళ్ళి సర్వే చేసి ఏ వ్యాధితో ఎవరు బాధపడుతున్నారో తెలుసుకొని,30వ తేదినుంచి నలుగురేసి డాక్టర్లతో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తారు.వీరిలో ఇద్దరు స్పెషలిస్టు వైద్యులు కూడా ఉంటారు.45రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా క్యాంపుల ఏర్పాటుచేస్తారు. .ఇలాంటి అద్భుతమైన కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు.

# విజయవాడ వార్త



## అష్టలక్ష్మీ అమ్మవార్లకు విశేషార్చన

గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త : స్థానిక అరండల్‌పేటలోని శ్రీఅష్టలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో వ్యవస్థాపకులు,ప్రధాన అర్చకులు మర్రిపాటి ప్రసాద్ మరియు వారి బృందం ఆధ్వర్యంలో నిజశ్రావణమాసం గురువారం కోటి కుంకుమార్చన ముగింపు సందర్భంగా 1800మంది ముత్తైదువులు ఒకకోటి నాలుగు లక్షల నామ పారాయణతో అమ్మవారిని సేవించుకున్నారు.అష్టలక్ష్మీ మందిరం కనుల పండువగా అలంకరించి అమ్మవార్లకు రెండు లక్షల గాజులతో అభిషేకార్చన నిర్వహించారు. అనంతరం శాంతిహోమం మహా పూర్ణాహుతి వేద పండితుల వేద మంత్రాల నడుమ అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగింది.ఉదయం గోపూజ,శ్రీచక్ర మహామేరుకు విశేషాభిషేకం అనంతరం విఘ్నేశ్వర పూజతో కార్యక్రమాలు ప్రారంభించారు.వేల సంఖ్యలో పాల్గొన్న భక్తులు అమ్మవార్లను దర్శించుకొని తీర్థప్రసాదాలతోపాటు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా మర్రిపాటి ప్రసాద్ మాట్లాడుతూ కార్యక్రమాల విజయానికి కృషిచేసిన అష్టలక్ష్మీ బృందంతోపాటు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# ‘గడపగడపకు మన ప్రభుత్వం’ 70శాతం పూర్తి



నందిగామ, సెప్టెంబరు 14, ప్రభాతవార్త : నందిగామ నియోజకవర్గంలో గడపగడపకు కార్యక్రమం 70శాతం పూర్తయిందని మిగతా 30శాతం రెండు నెలల్లో పూర్తవుతుందని ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు తెలిపారు. పట్టణంలోని శ్రీకరం ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి సచివాలయ కన్వీనర్లకు గృహ సారథులకు ప్రత్యేక భీమా కల్పిస్తున్నామని తెలిపారు. జగనన్న పాలన దేశానికి ఆదర్శమని సామాన్యులకు పేదలకు ఉన్నత విద్య మెరుగైన వైద్యం చేరువ చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదేనన్నారు. రానున్న వారం రోజుల్లో నియోజకవర్గంలోని నాలుగుమండలాల్లో గృహసారథులు, బూత్ ఏజెంట్లతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ఓటర్ లిస్టులలో డబుల్ ఎంట్రీ, డూప్లికేట్, బోగస్, ఇన్వాల్వ్ ఓట్లను ప్రత్యేకంగా గుర్తించాలన్నారు. టిడిపి నియోజకవర్గంలో నమోదు చేయించిన దొంగ ఓట్లపై త్వరలోనే ఎన్నికల అధికారిని కలసి ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. పార్టీ మండల కమిటీలను, మండల కమిటీలు, పట్టణ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు పార్టీ విజయానికి శ్రేణులందరూ కలిసి పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

కంచికచర్ల, సెప్టెంబరు 14, ప్రభాతవార్త : కంచికచర్ల మండలంలోని పరిటాల గ్రామంలో మండల పరిషత్ రూ.23లక్షలతో మరియు గ్రామ పరిధిలోని 2 సచివాలయాలకు కలిపి గడపగడపకు మన ప్రభుత్వం నిధులు రూ.40లక్షలు వెరశి మొత్తం కలిపి రూ.63లక్షలతో చేపట్టి గురువారం పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు శంకుస్థాపన చేశారు. ఆ క్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి సమర్థవంతమైన నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం



సంక్షేమానికి అభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేసేలా ముందుకు నడుస్తున్నారు. సిఎం వైఎస్ జగన్ నియోజక అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారన్నారు. నేడు చేపట్టిన అభివృద్ధి పనుల్లో మండల పరిషత్ నిధులు రూ.23 లక్షల నిధులతో పరిటాల గనిఆత్కూరు గ్రామాలకు డ్రైనేజీల నిర్మాణ పనులకు, గడపగడపకు మన ప్రభుత్వం నిధులు రూ.40లక్షలతో పరిటాల గ్రామంలో పలు కల్వర్టుల నిర్మాణ పనులు చేపట్టామన్నారు. పరిటాల గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టామని, పరిటాలను అభివృద్ధిలో మోడల గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### జడ్పీ హైస్కూల్ రోడ్డు అస్తవ్యస్థం..

# విద్యార్థుల అవస్థలు

ఎ కొండూరు, సెప్టెంబరు 14, ప్రభాతవార్త : ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్‌కు వెళ్లే రహదారిపై యజమాఉలు (పశువులు) గేదెలను కట్టి ఉంచడం వల్ల రహదారి మార్జిన్ చిత్తడి, పుత్తడిగా తయారవడంతో పాటు గేదెల మూత్ర విసర్జన, పేడ ఈ వర్షాలకు రహదారి పైకి రావడం వల్ల విద్యార్థినీ, విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ హైస్కూల్ రోడ్డుపై పశువులను కట్టేయడం, పెంటదిబ్బలు వేయడంపై యజమానులపై చర్యలు తీసుకోవాలని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా సంబంధిత పంచాయతీ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఈ ప్రాంత ప్రజలు ఆరోపించారు. ఇకనైనా ఈ హైస్కూల్ రహదారిపై



పెంటదిబ్బలు తొలగించి ఈ ప్రాంతంలో పారిశుధ్య చర్యలు తీసుకోవాలని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా సంబంధిత పంచాయతీ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఈ ప్రాంత ప్రజలు ఆరోపించారు. ఇకనైనా ఈ హైస్కూల్ రహదారిపై గేదెలు పెంటదిబ్బలు తొలగించి ఈ ప్రాంతంలో పారిశుధ్య చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఘనంగా ఆధ్యాత్మిక శాసనం కార్యక్రమం

వేమూరు, సెప్టెంబరు 14, ప్రభాతవార్త : గుంటూరు జిల్లా వేమూరు మండలం జంపని గ్రామంలోని ఎఎబిఎస్‌టిఎ దర్బార్ షరీఫ్‌లో సూఫీ సద్గురు హజరత్ బాబా మహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ ఔలియా వారి అదృశ్య దివ్య కృపా కటాక్షంతో అమృతమూర్తి గౌసియాబి చెహలూమ్ షరీఫ్ ఫాతెహ్ అమ్మ స్మృతికి ఈ నెల బుధవారం రాత్రి ఎఎబిఎస్‌టిఎ దర్బార్ ఫౌండర్ అతా మొహమ్మద్ నిజాముద్దీన్ నిజామిషాతాజ్ ఖాదరీ సూఫీ ధర్మక్షేత్రంగా పునీతం చేసే పరమ పవిత్రమైన ఒక పునాదిరాయి, ఒక ఆధ్యాత్మిక శాసనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



దర్బార్ ఫౌండర్ నిజాంబ మాట్లాడుతూ తల్లి పాదాల కింద స్వర్గం ఉందని, తండ్రి స్వర్గానికి ముఖద్వారం అని ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను సేవించాలని తల్లిదండ్రుల సేవ ద్వారానే నన్ను తరించాలని తల్లిదండ్రుల తర్వాతేనని అల్లా పవిత్ర గ్రంథంలో బోధించాడని, అందువల్ల ప్రతిఒక్కరు తల్లిదండ్రులను గౌరవిస్తూ వారికి సేవ చేస్తూ జీవితాన్ని పునీతం చేసుకోవాలని నిజాంబ కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో కులమతాలకతీతంగా పాల్గొన్న వేలమంది భక్తులకు మహాదివ్య ప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు భారతదేశంలోని వివిధ ప్రాంతాల ఆధ్యాత్మిక పండితులు గురువులు పాల్గొన్నారు. గౌసియాబి సమాధి వద్ద చాదర్ ఈతర్, గంధం సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.

## హైయర్ అప్లియెన్సెస్ స్పాన్సర్‌గా

విజయవాడ, సెప్టెంబరు 14, ప్రభాతవార్త : మేజర్ అప్లియెన్సెస్‌లో ప్రపంచంలోనే నంబర్ వన్ బ్రాండ్ హైయర్ అప్లియెన్సెస్ ఇండియా ఎంతో ఆశక్తిగా ఎదురు చూస్తున్న రియాలిటీ షో బిగ్‌బాస్ తెలుగు సీజన్ 7 కోసం అసోసియేట్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్నట్లు వెల్లడించింది. ఇపుడు ఓటిటి ప్లాట్‌ఫారమ్ డిస్నీ ప్లస్ హాట్‌స్టార్, స్టార్ మా'లో ప్రసారం చేయబడుతుందని హైయర్ అప్లియెన్సెస్ ఇండియా ప్రెసిడెంట్ సతీష్ ఎన్ఎస్ పేర్కొన్నారు.

## ఉమ్మడి గుంటూరుజిల్లా స్థాయి రెజ్లింగ్ ఎంపికలు

గుంటూరు స్పోర్ట్స్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త : ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-14,17 బాలబాలికల రెజ్లింగ్ జిల్లాస్థాయి ఎంపికలు నేడు ఏపిఎస్‌డబ్ల్యూఆర్ఎస్ అచ్చంపేటలో జరుపబడునని నిర్వాహకులు తెలిపారు.ఆసక్తి గల క్రీడాకారులు తప్పనిసరిగా అకడమిక్ మానిటరింగ్ యాప్ నందు రిజిస్టర్ చేయించుకొని ఉదయం 9గంటలకు రిపోర్టు చేయాలని అండర్-14 వారు 1-1-2010 లేదా తర్వాత పుట్టినవారు,అండర్-17 వారు 1-1-2007 లేదా తర్వాత జన్మించిన వారై ఉండాలి సిబిఎస్ఈ లేదా కేంద్రీయ విద్యాలయాల్లో చదువుతున్న వారు స్కూల్‌నుండి డిక్లరేషన్(స్టూడెంట్,పేరెంట్,ప్రిన్సిపాల్) ఫామ్ విధిగా ఫిల్ చేసి తీసుకుని రావాలని లేనిచో వారికి సెలక్షన్స్‌లో పాల్గొనడానికి అర్హత ఇవ్వబడదన్నారు.మరిన్ని వివరాలకు భూషణం ఎస్ఎ (పిఈ),ఏపిఎస్‌డబ్ల్యూఆర్ఎస్ అచ్చంపేట 89192 75359, 94419 36823 సంప్రదించవచ్చు.

## ‘హిందీ భాష నేర్వడం అవసరం’

గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త : దేశంలో అనేక రాష్ట్రాల భాషలకు సంధానంగా ఉన్న జాతీయ భాష హిందీని నేర్వడం విద్యార్థులకు తప్పనసరి అని ప్రజ్ఞ మెడీ,టెక్నో పాఠశాల కార్యదర్శి మరియు కరస్పాండెంట్ నాయుడు చక్రనాగ్ పేర్కొన్నారు.జాతీయ హిందీ భాషా దినోత్సవం సందర్భంగా స్థానిక నగరంపాలెంలోని ప్రజ్ఞా పాఠశాల్లో విద్యార్థిని,విద్యార్థులకు హిందీలో వ్యాసరచన వక్తృత్వం,చిత్రలేఖనం,హిందీ పాటల పోటీలు నిర్వహించి విజేతలకు మెడల్స్,సర్టిఫికేట్స్ ప్రధానం చేశారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ చక్రనాగ్ మాట్లాడుతూ హిందీ భాష సులువుగా నేర్చుకునే సరళమైంది,స్వచ్ఛమైందన్నారు.విద్యార్థి దశలో మాతృభాష అయిన తెలుగు,దేశంలో రాణించేందుకు హిందీ,ప్రపంచ వాడుక భాష అయిన ఇంగ్లీషు నేర్చుకోవడం కనీస బాద్యతగా ఉండాలని ఉద్బోదించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు,హిందీ ఉపాధ్యాయులు సునీత,సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## ‘పనితీరుపై దృష్టికి విప్రయారిటి’

విజయవాడ, సెప్టెంబరు 14, ప్రభాతవార్త : తమ అధిక విలువైన పోస్ట్‌పెయిడ్ వినియోగదారుల కోసం విలక్షణమైన కష్టమర్ సేవా అనుభవాన్ని అందించడానికి ప్రముఖ టెలికామ్ ఆపరేటర్ 'వి' 'వి ప్రయారిటీ' అనే కొత్త సేవను పరిచయం చేసింది. ఎంపిక చేసిన సర్కిళ్లలో నిర్వహించిన నమూనా సేవల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ నూతన సేవలను ప్రారంభించడం జరిగింది. వి ప్రయారిటీ సేవను కష్టమర్ అనుభవం పనితీరుపై దృష్టి పెట్టడానికి రూపొందించబడిందని తెలిపింది

# అభివృద్ధికి చిరునామా చంద్రబాబు

## తెదేపా రిలే నిరాహార దీక్షల్లో నేతలు

గుంటూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి: అభివృద్ధికి చిరునామా చంద్రబాబునాయుడు అని గుంటూరు తూర్పు తెదేపా ఇన్‌చార్జి మొహమ్మద్ నజీర్ అన్నారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ 2వ రోజు గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఏటుకూరు రోడ్డు కన్యకాపరమేశ్వరి ఆలయం ఎదురుగా రిలేనిరాహార దీక్షను చేపట్టారు. ఈ దీక్షకు మద్దతు తెలపటానికి జనసేన పార్టీ నాయకులు బోనబోయిన శ్రీనివాస్, తెదేపా నాయకులు రాయపాటి శ్రీనివాస్, దేగల ప్రభాకర్‌తోపాటు సిపిఐ నాయకులు మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు. నజీర్ మాట్లాడుతూ, జగన్‌రెడ్డి కక్షపూరితంగా లేని స్కాంను సృష్టించి తమ అధినేత చంద్రబాబును అరెస్టు చేయించారని దుయ్యబట్టారు. చంద్రబాబు ఏ మచ్చలేని చంద్రుడిగా తిరిగివస్తారని అన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు చల్లా ఆంజనేయప్రసాద్, తాడిబోయిన బుజ్జి, ఖరీముల్లా, సురే శ్రీను, వాహిద్, మాలకొండయ్య, బ్రమసాని శ్రీను, గురవయ్య, కార్పొరేటర్లు అశోక్, భారతి, సమత, కొత్తూరు వెంకట్, బాజీ, బాజీమాస్టర్,అబ్దుల్, రఫీ, కొత్తూరు వెంకట్, ఇమ్రాన్,చిదర్ల మల్లిక, సలీమా, బి.లక్ష్మయ్య, నరేంద్ర, మురళి, రవి, పి.వెంకటేశ్వర్లు, ఎం.చంద్రశేఖర్, కిరణ్, వజ్జాలక్ష్మి, గుడిపల్లి వాణి, పద్మావతి, ముప్పా శైలజ, మౌలాబీ తదితరులు పాల్గొన్నారు.

**న్యాయమే గెలుస్తుంది : దేగల ప్రభాకర్**

గుంటూరు క్రైమ్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త : గుంటూరు నగరంలో నిర్వహించిన బాబుతో నేను నిరసన దీక్ష కార్యక్రమంలో ప్రభాకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ జగన్ క్రిమినల్ అయ్యాడని, ఏ ఆధారం లేకపోయినా మా అధినేత చంద్రబాబును కూడా బలవంతంగా క్రిమినల్ అనే ముద్ర వేయాలని జగన్ ప్రయత్నాలు త్వరలోనే విఫలయత్నం అవుతుందన్నారు. టిడిపి పెరుగుతున్న ప్రజాధరణ చూసి ఓర్వలేక ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారన్నారు.టిడిపి హాయాంలో యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ఎంతోమంది యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చారన్నారు.ఒక్కరూపాయి కూడా అవినీతి జరగలేదని ఆ కంపెనీ యజమానులే చెబుతున్నా కూడా చంద్రబాబు ను కావాలని కక్షతో,తప్పుడే కేసులతో వైసీపీ ప్రభుత్వం అరెస్టు చేసిందన్నారు.ఖర్చు చేసిన ప్రతిరూపాయి పక్కాగా లెక్కల ఉంటే దాన్ని బయటపెట్టకుండా,ఆధారాలు చూపకుండా వ్యవహరిస్తుందని ఆరోపించారు.అంతా ముఖ్యమంత్రి జగన్ స్క్రిప్ట్ ప్రకారమే సాగుతోందని,అందుక చంద్రబాబును రాక్షసంగా,అన్యాయంగా అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తంచేశారు.స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా శిక్షణ పొందిన 87వేలమంది విద్యార్థులు ఇప్పుడు మంచి ఉద్యోగాల్లో ఉన్నారని మీడియా చూపిస్తుందన్నారు.వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ గెలుస్తుందని,చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు.

## 2వరోజు టిడిపి నాయకుల రిలే నిరాహారదీక్ష

చిలకలూరిపేట,సెప్టెంబర్14,ప్రభాతవార్త: మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా పట్టణంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులు 2వరోజు రిలే



నిరాహారదీక్షలు చేపట్టారు. ముందుగా ఎన్టీఆర్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. అనంతరం జరిగిన రిలే నిరాహారదీక్షలో కూర్చున్న టిడిపి నాయకులకు సిపిఐ నాయకులు సంఘీభావం ప్రకటించారు చంద్రబాబును విడుదల చేసేవరకు పోరాడతామని నాయకులు స్పష్టంచేశారు. 2వరోజు రిలేనిరాహారదీక్షకు పలువురు స్వచ్ఛందంగా వచ్చి తమ సంఘీభావం తెలియచేశారు. కాగా సాయంత్రం ఈ దీక్షలను టిడిపి సీనియర్ నాయకులు తేళ్ల సుబ్బారావు, షేక్ కరిముల్లా, పఠాన్ సమద్‌ఖాన్‌లు దీక్షచేస్తున్న వారికి నిమ్మరసం ఇచ్చి విరమింపచేశారు.

## వినాయక విగ్రహల కొనుగోలు నిమిత్తం జ్ఞానేశ్వర ఫౌండేషన్ రూ.లక్షా 10వేలు అందజేత

చిలకలూరిపేట,సెప్టెంబర్14, ప్రభాతవార్త: పట్టణంలో వినాయకచవితి పండుగ సందర్భంగా పందిళ్లు, మండపాలు ఎర్పాటుచేసుకొని వినాయకవిగ్రహలను కొనుగోలు చేసేందుకు జ్ఞానేశ్వర



ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా చందాలను ఆయ పందిళ్ల నిర్వాహకులకు అందించారు. ఒక్కో విగ్రహనికి రూ10వేల చొప్పున, 11 పందిళ్లకు రూ1,10వేలు చందాను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, పోతవరం సర ్పంచ్ భాష, ఎంవి రత్నారెడ్డి,మానుకొండ విజయభాస్కర్‌రెడ్డి, షేక్ కరిముల్లా పాల్గొన్నారు.

## గోల్డెన్ మర్చంట్స్ ఆధ్వర్యంలో 29వ గణపతి ఉత్సవాలకు ఏర్పాట్లు : అధ్యక్షుడు పొట్టి రత్నబాబు



చిలకలూరిపేట, సెప్టెంబర్14, ప్రభాతవార్త: పట్టణంలోని మెయిన్‌బజార్‌లో గోల్డెన్‌మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 29వ గణపతి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు పొట్టి రత్నబాబు తెలిపారు. ఈ సందర్భంగా రూ8లక్షల వ్యయంతో అమెరికన్ డైమండ్స్‌తో కలకత్తానుండి వినాయక విగ్రహన్ని తెప్పించడం జరిగిందన్నారు. వినాయక విగ్రహనికి డైమండ్స్ ఎర్పాటుచేయటానికి కళాకారులు రెండు షిఫ్టులలో పనిచేస్తున్నారన్నారు. షరాఫ్‌బజార్‌లో 18,19,20 తేదీలలో ఉత్సవాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. అనంతరం జరిగే నిమజ్జన కార్యక్రమంలో వివిధప్రాంతాలనుంచి వచ్చే కళాకారులతో అంగరంగవైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు, కళాకారులు పాల్గొన్నారు.

## 20వ వార్డులో నూతన పెన్షన్ల పంపిణీ



చిలకలూరిపేట, సెప్టెంబర్14, ప్రభాతవార్త: పట్టణంలోని 20వ వార్డులో నూతనంగా 14 పెన్షన్లు మంజూరు అయ్యాయి. కాగా గురువారం మంజూరు అయిన పెన్షన్లను లబ్దిదారులకు వార్డు సచివాలయం వద్ద మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు ఇన్‌చార్జిలు, యూత్‌జిలాని, బడేబాయ్, వసీం, ఘనీ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయకచవితి మండపాలకు పోలీస్ అనుమతి తప్పనిసరి - పట్టణ సిఐ

చిలకలూరిపేటటౌన్ సెప్టెంబర్14,ప్రభాతవార్త: వినాయకచవితి పండుగ సందర్భంగా వినాయకచవితి పందిళ్లు, మండపాలు ఎర్పాటుచేసుకునే వారు సంబందిత పోలీస్ స్టేషన్‌లో



అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని పట్టణ సిఐ జి రాజేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5గురు, లేదా అంతకంటే ఎక్కువమందితో మండపకమిటి ఎర్పాటుచేసుకోని వారి వివరాలను సంబందిత పోలీస్‌స్టేషన్‌లో తెలియపరచాలన్నారు. పంచాయితి, మున్సిపల్, లేదా ప్రైవేటు స్థలాలలో ఎర్పాటుచేసుకునే వారు ముందుగా ఆయా సంబందిత స్థల యాజమానుల వద్ద అనుమతిపత్రంతో పాటు ఫైర్,విద్యుత్‌శాఖల అనుమతి కూడా తీసుకోవాలని సిఐ రాజేశ్వరరావు తెలిపారు. అదేవిదంగా విదు య్త్ షార్ట్ సర్క్యూట్‌కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గణేష్ ప్రతిమల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జ్నా మార్గం తదితర వివరాలను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో తెలియచేయాలని తెలిపారు. మండపాల వద్ద శబ్దకాలుష్యం లేకుండా చూసుకోవాలని, స్పీకర్లను రాత్రి 10వరకు మాత్రమే ఉపయోగించాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా వినాయకచవితి పండుగను పట్టణ ప్రజలు భక్తిభావంతో ప్రశాంతంగా జరుపుకోవాలని పట్టణ సిఐ జి రాజేశ్వరరావు తెలిపారు.

## చౌదరయ్య పాఠశాలలో డాక్టర్ గిరికుమార్‌కు ఘనసత్కారం

చిలకలూరిపేట,సెప్టెంబర్15,ప్రభాతవార్త: పట్టణంలోని సాదినేని చౌదరయ్య పాఠశాలలో గురువారం రిటైర్డ్ డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ గిరికుమార్‌ను ధనలక్ష్మి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్



డైరక్టర్ ఎం లింగయ్య చౌదరి స్కూల్ సెక్రటరీ అండ్‌కరస్పాండెంట్ పి వీ ఁ నా రా య ఁ ణ , చౌదరయ్య పాఠశాల డైరక్టర్ సి ప్రభాకరరెడ్డిలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70 సంవత్సరాల వయసులో గిరి కుమార్ హిందీ భాషమీద ఉన్నటువంటి మక్కువతో ప్రాథమిక, మాధ్యమా, మరియు రాష్ట్ర భాష పరీక్షలను రాయడం జరిగిందన్నారు. డి గిరికుమార్ గారు డిఎంఅండ్‌హెచ్‌ఓగా చేసి రిటైర్ అయ్యారని, చిలకలూరిపేట రోటరిక్లబ్ మెంబర్‌గా గిరికుమార్‌గారు అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారని, యడ్లపాడు, తూబాడు,నాదెండ్ల, గ్రామాలలో అనేక ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించి ప్రజలకు సేవ చేస్తున్నట్లు ప్రభాకరరెడ్డి తెలిపారు. వయసుతో నిమిత్తం లేకుండా ఒక విద్యార్ధిలా పరీక్షలలో పాల్గొని పరీక్షలు రాయడం అభినందించతగిన విషయం అని, ఈ సందర్బంగా ఆయనను ఘనంగా సత్కరించినట్లు తెలిపారు.

## రాష్ట్రపోటీలకు ఎయంజి విద్యార్థుల ఎంపిక

చిలకలూరిపేట,సెప్టెంబర్15,ప్రభాతవార్త: ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 19 కేటగిరిలో త్రోబాల్ మరియు టెన్నీకాయిట్ పోటీలు బాపట్లలోని



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులపాఠశాలలో బాల బాలికల జిల్లా జట్లు ఎంపికలు జరిగాయి. ఈ ఎంపిక స్కూల్‌గేమ్స్ కార్యదర్శి జి కోటేశ్వరి పర్యవేక్షణలో జరిగింది. ఈ పోటీలలో త్రోబాల్ జిల్లా జట్టులో ఎయంజికి చెందిన విద్యార్ధులు ప్రభాస్, అఖిల్, దుర్గాసాయిలు ఎంపికఅయ్యారు. అదేవిధంగా టెన్నీకాయిట్‌లో బాలికల విభాగంలో స్రవంతి,మౌనిక ఎంపికకాగా, బాలుర విభాగంలో సునీల్,నిఖిల్, సుధీర్‌లు ఎంపిక అయ్యారు. కాగా గురువారం పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ విద్యార్ధులను ఎయంజి డైరక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కె మహంతి, ఎయంజి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కె కృపాదానం, వ్యాయామ ఉపాధ్యాయులు, రాజు, రాజేష్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయ లు అభినందించారు. అదేవిధంగా ఎయంజి పాఠశాలలో హిందీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్ధులు హిందీభాష యొక్క ప్రాముఖ్యతను తెలియచేసే కొన్ని సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె కృపాదానం, హింది అద్యాపకులు షేక్ నజీమా భాను, డి సుహాసిని,ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## న్యాయం జరిగేదాకా పోరాటం : డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : న్యాయం జరిగేవరకు తన పోరాటం కొనసాగుతుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. గురువారం గుంటూరురోడ్డులో బాబుతోనే మేము అనే నినాదంతో ఆయన ఆధ్వర్యంలో టిడిపి పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో రిలే దీక్షలు జరిగాయి. కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు.



కార్యకర్తలను ఉద్దేశించి డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ ప్రపంచం అంతా చంద్రబాబునాయుడు అరెస్ట్‌పై ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో దుర్మార్గ నియంత పాలన కొనసాగుతుందన్నారు. చంద్రబాబును ఖచ్చితంగా కక్ష్యపూరితంగా, అన్యాయంగా జైల్లో పెట్టారన్నారు. రాబోయే ఎన్నికల్లో ఖచ్చితంగా తమకు ఓటమి తప్పదని భావించి ఇటువంటి అరాచకాలకు వైకాపా ప్రభుత్వం పాల్పడుతుందన్నారు. పోలీస్ వ్యవస్థను గుప్పెట్లో పెట్టుకొని కుట్రలు కొనసాగిస్తుందన్నారు. ఎంతో కాలం అధికారాన్ని అడ్డం పెట్టుకోలేరని, ప్రభుత్వాలు మారుతుంటాయని తెలిపారు. అదే విధంగా తమ పార్టీ అధినేత చంద్రబాబుకు జైల్లో సరైన రక్షణ లేదని ఆయనకు ఏమైనా జరిగితే అందుకు పూర్తి బాధ్యత వైకాపా ప్రభుత్వానిదేనని డాక్టర్ అరవింద్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ గౌతమి, గోనుగుంట్ల కోటేశ్వరరావు, మాజీ జెడ్పీ ఛైర్మన్ కూచిపూడి విజయమ్మ, కనుమూరి లక్ష్మి, ఉదయశ్రీ, రాధిక, నాగజ్యోతి, గడ్డం సునీత, సాయిలక్ష్మి, వందనాదేవి, భారతీదేవి, పోకా జయమ్మ, జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మొదటిసారిగా వృద్ధురాలికి పర్మినెంట్ పేస్ మేకర్ అమరిక

నరసరావుపేట టౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : డాక్టర్ అంజిరెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ నందు కార్డియాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగాల సంయుక్త కృషితో 77 ఏళ్ళ సీతారావమ్మ అనే వృద్ధురాలికి పర్మినెంట్ పేస్‌మేకర్‌ను అమర్చారు. పల్నాడులోనే మొట్టమొదటిసారిగా గుండెకు సంబంధించి జరిగిన



శస్త్ర చికిత్స వివరాలను హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కార్డియాలజిస్ట్ డాక్టర్ కోట శబరిగిరీష్‌లు వివరించారు. కడుపునొప్పి, ఛాతి నొప్పితో హాస్పటల్‌లో చేరిన సీతారావమ్మకు వైద్య పరీక్షలు నిర్వహించి గుండె సంబంధిత ఇబ్బందిగా గుర్తించారు. సిటీ స్కాన్‌లో పసర సంచిలో రాళ్ళు, చీము ఉన్నట్లుగా గుర్తించారు. హార్ట్‌రేట్ తక్కువగా ఉన్నందువలన తాత్కాలిక పేస్‌మేకర్ అమర్చి పసరసంచిని తొలగించారు. మూడు రోజుల తర్వాత శాశ్వత పేస్‌మేకర్ అమర్చాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. ఆరోగ్యశ్రీ పథకంలో పేస్‌మేకర్ ఇంప్లాంటేషన్ ఆపరేషన్‌ను మూడు గంటలు శ్రమించి విజయవంతంగా పూర్తి చేశారు. సహకరించిన వైద్య బృందానికి ఈ సందర్భంగా ఛైర్మన్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి అభినందనలు తెలిపారు.

## ప్యాకేజీ స్టార్ పవన్ ను పట్టించుకోవాల్సిన అవసరం లేదు : ఎమ్మెల్యే గోపిరెడ్డి



నరసరావుపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : ప్యాకేజీ స్టార్ పవన్‌కళ్యాణ్‌ను పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఏ విషయంపై కనీస అవగాహన లేని, స్పష్టత ఉండని పవన్ టిడిపితో ఎన్నికల్లో తమ పొత్తు ఉంటుందని ప్రకటించడంపై ఎమ్మెల్యే గోపిరెడ్డి గురువారం విలేకర్లతో మాట్లాడారు. 2014 నుండి కలిసి ఉన్న బిజెపి, జనసేన ఇప్పుడు ఏదో కొత్తగా కలవబోతున్నట్లు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రధాని మోడీతో తాను అన్ని మాట్లాడతానని ఒకసారి ఆయనకు తెలియజేస్తానని మరోసారి, చిన్నచిన్న విషయాలు ఆయనకు ఎలా చెబుతామని ఇంకోసారి మాటమార్చే ఆయనను బిజెపి కామెడీగా తీసుకుంటున్నారని ఎద్దేవ చేశారు. పవన్‌లో ఎటువంటి నీతి, నిజాయితీలు ఉండవన్నారు. చంద్రబాబు స్క్రిప్ట్ జైల్లో ఇస్తే సినిమాల్లో డైలాగ్‌లు చెప్పినట్లు జైలు బయట ఆయన చెప్పారన్నారు. జనసేన, టిడిపిలతో పాటు చీకటిలో కాంగ్రెస్‌ను కూడా కలుపుకోవచ్చని, సిపిఐ, సిపిఎంలు కూడా కూటమిగా వచ్చినా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కడే ఒంటరిగా వస్తాడన్నారు. గడిచిన రెండు ఎన్నికల్లో వైకాపా సింగిల్‌గానే పోటీ చేసిందన్నారు. తెర చాటున ఒకరకంగా తెర ముందు మరో రకంగా నటిస్తూ, విడివిడిగా ఉన్నట్లు ప్రజలకు చెబుతూ మోసం చేసే సంస్కృతి టిడిపి, జనసేన పార్టీలదేనన్నారు. అవినీతి కేసుల్లో అడ్డంగా దొరికిన చంద్రబాబును భుజాన మోస్తూ తనను ఏపిలోకి రానివ్వడం లేదంటూ మాట్లాడటం ఆయనకే చెల్లిందని, ఇప్పటికైనా ముసుగులు తొలగించి ఎన్నికలకు రావాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేసి వైకాపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## జాతీయ పోటీలకు కృష్ణవేణి మహిళా కళాశాల విద్యార్థిని

నరసరావుపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : షూటింగ్ బాల్ జాతీయస్థాయి పోటీలకు కృష్ణవేణి మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని షేక్.కరీష్మ ఎంపికయ్యారు. గురువారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు, డైరెక్టర్ దరువూరి శ్రావ్య కరీష్మాను అభినందించి మాట్లాడారు. కంప్యూటర్



సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో ద్వితీయ సంవత్సరం చదువుతున్న కరీష్మాతో పాటు తృతీయ సంవత్సరం చదువుతున్న కావూరి శ్రీలత, ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న షేక్.అఫ్రీన్, వి.భార్గవిలు ఈ నెల 8,9,10 తేదీలలో రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొన్నారని తెలిపారు. ఈ పోటీలలో ప్రతిభ చూపిన కరీష్మా జాతీయ పోటీలకు ఎంపికయ్యారని ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు వివరించారు. అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.ప్రసాదరావు, రవిశంకర్, రాధిక, ఫణిబాబు, సితార పాల్గొన్నారు.

## ఎన్ఇసి కళాశాలలో జి-20 అవగాహన సదస్సు

రొంపిచర్ల, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌సిసి విభాగం ఆధ్వర్యంలో 23వ ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సునీల్‌గౌతమ్ ఆదేశాల మేరకు జి-20 సదస్సుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసకుమార్ హాజరయ్యారు. భారతదేశంలో జి-20 శిఖరాగ్ర సమావేశాలు నిర్వహించడం దేశానికి గర్వకారణం అన్నారు. ప్రధాని మోడీ ప్రపంచ దేశాలన్నీ ఒక దేశంగా, కుటుంబంగా కలిసి ముందుకు సాగాలని సదస్సులో పిలుపునిచ్చారని గుర్తు చేశారు. ఎన్‌సిసి అధికారి ఎం.రాజేష్ మాట్లాడుతూ సభ్యదేశాల ఆర్థికవనరులు, పర్యావరణ పరిరక్షణపై చర్చించారని తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్‌సిసి క్యాడెట్స్ పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

నరసరావుపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయానికి రూ.లక్షా 116లను హాలీవుడ్ షూ ల్యాండ్ నిర్వాహకులు



చింతగుంట రఘురాంరెడ్డి – కిరణ్‌జ్యోతి దంపతులు గురువారం అందజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి రఘురాంరెడ్డి దంపతులను అభినందించారు. దాతలు ముందుకువచ్చి ఆలయ పునర్ నిర్మాణానికి తమవంతు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఆలయ ఈవో టి.సుధాకరరెడ్డి మాట్లాడుతూ త్వరలోనే అమ్మవారి దేవస్థానం పునర్ నిర్మాణ పనులను ప్రారంభిస్తామని, దాతలకు పన్ను మినహాయింపు ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్టీసి మోహన్‌రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుతో సైకో పాలనకు అంతిమ గడియలు

దుర్గి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త : తెలగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు సైకో పాలనకు అంతిమ గడియలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. గురువారం దుర్గిలో చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు



నిరసనగా పార్టీ శ్రేణులతో కలసి ఆయన రిలేనిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించటం సిగ్గుచేటని నీతికి, నిజాయితికి మారుపేరుగా ముఖ్యమంత్రి హోదాలో 14 సంవత్సరాలు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన చంద్రబాబునాయుడుపై తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేయటం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి నిదర్శమన్నారు. 40 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన చంద్రబాబు అక్రమ అరెస్టును ఆంధ్రరాష్ట్ర ప్రజలే కాక యావత్తు భారతదేశం ముక్త ఖంఠంతో ఖండిస్తుందన్నారు. టిడిపి నాయకులు రాజా మాస్టారు, మేకల దాసు, సూరె వెంకటేశ్వర్లు, ఓర్సు కోటేశ్వరరావు, కుర్రి శివారెడ్డి, అనురాధా, సీతారెడ్డి, దుగ్గెంపూడి జానకిరామయ్య, మన్నెయ య్య, కొండలు, మాగులూరి నారయ్య, పసుమర్తి బుజ్జి, ఆకుల చెన్నయ్య, లక్ష్మీనారాయణ,సింగు నాగేశ్వరరావు, అయ్యప్ప, బాబుఖాన్, కొండలు, కాసుల లక్ష్మీ ్మనారాయణ, సిపిఐ నాయకలు శ్రీనివాసరెడ్డి, షేక్ సైదా, అమరేశ్వరరావు పాల్గొన్నారు.

## అమ్మవారి హుండీ ఆదాయం రూ.20,31,890

దుర్గి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త : అడిగొప్పుల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారి హుండి ఆదాయం రూ.20,31,890లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు తెలిపారు. గత 43రోజులుగా అమ ్మవారిని దర్శించుకున్న భక్తులు కానుకల రూపంలో సమర్పించిన హుండీలను లెక్కించగా



ఈ ఆదాయం సమకూరిందన్నారు. దేవాదాయశాఖ పేటసన్నిగండ్ల గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి సైదమ్మభాయి పర్యవేక్షణలో ఈ హుండి లెక్కింపులు జరిగాయి. హుండి లెక్కింపుల్లో ఆలయ అధికారులు, సిబ్బంది కరాలపాడు సుబ్బారావు, కలవల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## అప్పుల బాధతో పురుగు మందుతాగి యువకుడు ఆత్మహత్య

దుర్గి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త : అప్పుల బాధతో పురుగు మందు త్రాగి యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఓబులేశునిపల్లె బాయిలర్ రైస్‌మిల్లు సమీపంలోని పంటపొలంలో మృతి చెంది ఉండటాన్ని గురువారం గుర్తించారు. బొల్లాపల్లి మండలం హనుమా పురం తండాకు చెందిన వడితె ఆంజనేయులునాయక్(28) తనకున్న 2ఎకరాల సొంతభూమితో పాటు కొంత పొలాన్ని



గత కొంతకాలంగా కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. సరిగా పంట దిగుబడి లేక పెట్టిన పెట్టుబడి రాక అప్పుల పాలయ్యాడు. అప్పు ఇచ్చినవాళ్లు అప్పుతీర్చాలని ఒత్తిడి చేస్తుండటంతో ఇంటి పట్టునవుండకుండా అప్పుల వాళ్ళకు మొఖం చాటేసి తిరుగుతున్నాడు. భార్య, పిల్లలు అత్తగారింట ఉండటంతో బుధవారం తన ద్విచక్ర వాహనంపై హనుమాపురం నుంచి అత్తగారు ఊరైన మాచర్ల మండలం కొప్పునూరుకు బయలుదేరాడు. అత్తగారు ఊరు చేరకుండానే మార్గమద్యంలో దుర్గిలో నువక్రాన్ పురుగుమందు, మద్యం బాటిల్‌ను కొనుగోలు చేసి తిరిగి కారంపూడి వైపు వెనుతిరిగాడు. ఓబులేశునిపల్లె బాయిలర్ రైస్‌మిల్లు సమీపంలో పంటపొలంలో తుమ్మచెట్టు వద్ద ఆగి వెంటతెచ్చుకున్న పురుగు మందుతో పాటు మద్యాన్ని కలుపుకొని సేవించి మృతి చెందాడు. గురువారం ఉదయం పొలానికి వెళ్ళిన రైతులు అది గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దుర్గి ఎస్సై శివ సంఘటనా స్థలానికి చేరుకొని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి మాచర్లకు తరలించారు. మృతుడికి భార్య శ్రీలక్ష్మి, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## కేసీపీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

మాచర్ల, సెప్టెంబరు 14 ప్రభాతవార్తః మాచర్ల పట్టణంలో గురువారం కేసీపీ సిమెంట్ ఫ్యాక్టరీ ఆధ్వర్యాన మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కేసీపీ సంస్థల చైర్ పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ వెలగపూడి ఇందిరాదత్తు జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమం జరిపారు. అలాగే శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయంలో అన్నదానం నిర్వహించారు. నరసరావుపేటకు చెందిన వైద్యశాల ఆధ్వర్యాన 400 మందికి వైద్య



పరీక్షలు జరిపి ఉచితంగా మందులను అందజేశారు. ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కేసీపీ జనరల్ మేనేజర్ వెంకటరమణ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## అధికారపక్షం అరాచకాలు అధికమైనప్పుడు విపక్షాలన్నీ విభేదాలు మరిచి విప్లవశంఖం పూరించాలి

సత్తెనపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వ అరాచకాలు పెచ్చురిల్లిపోతున్నాయని, ఇలాంటి తరుణంలోనే స్వల్ప విభేదాలు, అంతరాలను పక్కనపెట్టి ఐకమత్యంగా పోరాటాలు నడపాలని సత్తెనపల్లి జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు బొర్రా వెంకట అప్పారావు, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట



సాంబశివరావులు అన్నారు. చంద్రబాబునాయుడి అరెస్ట్‌ను ఖండిస్తూ ఆయనకి మద్దతుగా, సంఘీభావంగా స్థానిక సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షా శిబిరానికి గురువారం జనసేన శ్రేణులు వెళ్ళి తమ సంఘీభావాన్ని తెలిపారు. బొర్రా నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, నాలుగు మండలాల అధ్యక్షులు, కౌన్సిలర్ తదితర ప్రతినిధులు పాల్గొన్నారు. కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తమ దీక్షా శిబిరానికి వచ్చి సంఘీభావం తెలిపిన జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు . గన్నమనేని శ్రీనివాసరావు, రంగిశెట్టి సుమన్, కంబాల వెంకటేశ్వరరావు, శిరిగిరి సుమన్‌కుమార్, పచ్చా నాగేశ్వరరావు, తోట నరసయ్య, పూజల వెంకట కోటయ్య, నాదెండ్ల నాగేశ్వరరావు, కోమటినేని శ్రీనివాసరావు, తాడువాయి లక్ష్మి, బత్తుల నాగేశ్వరరావు తదితర నాయకులు, కార్యకర్తలు ఇరుపార్టీల నుండి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కల్తీ వ్యాపారాలపై అధికారులు చర్యలు తీసుకోవాలి



నరసరావుపేట టౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : నరసరావుపేటలో జరుగుతున్న కల్తీ వ్యాపారాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంఐఎం నాయకులు మౌలాలి అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ నరసరావుపేట కల్తీల పేటగా మారిందన్నారు. మార్కెట్‌లోకి నకిలీ మందులు, వంట నూనెలు, కల్తీ పాలు పెద్ద ఎత్తున వస్తున్నాయన్నారు. మెడికల్ షాపుల్లో శాంపిల్స్‌ను పట్టుకున్నా సరైన కేసులు పెట్టడం లేదన్నారు. విజిలెన్స్ అధికారులు తూతూమంత్రంగా తనిఖీలు చేస్తున్నారని విమర్శించారు. నకిలీ వ్యాపారాలు చేసే వారిపై ఖచ్చితంగా కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సర్వోత్తమరావు జయంతి

నకరికల్లు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : స్థానిక మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో గాడిచర్ల హరి సర్వోత్తమరావు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్రా తిలక్‌గా, స్వాతంత్ర్య సమరయోధునిగా, గ్రంథాలయ ఉద్యమ నాయకునిగా ఆయన పేరు పొందారని అధ్యక్షత వహించిన పాఠశాల హెచ్ఎం టి.రవికాంత్ అన్నారు. కార్యక్రమాన్ని స్వర్ణ చిన్నరామిరెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు ఎం.అనిత మాట్లాడుతూ చిన్నారులు సర్వోత్తమరావు వంటి మహనీయుల జీవిత విశేషాలను తెలుసుకొని ముందుకు నడవాలన్నారు. నేటి సమాజంలో అటువంటి వారి స్ఫూర్తి ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని నేటి సమాజంలో గ్రంథాలయాల ఆవశ్యకత అనే అంశంపై పోటీలను నిర్వహించారు.

# బాపట్ల జిల్లా వార్త



## 'సైన్స్ పట్ల విద్యార్థుల్లో ఆసక్తి కల్గించాలి'

బాపట్ల, సెప్టెంబరన 14,ప్రభాతవార్త : విద్యార్థీ విజ్ఞాన్ మంథన్ పాఠశాల విద్యార్థుల కోసం భారతదేశం యొక్క అతిపెద్ద సైన్స్ టాలెంట్ శోధన పరీక్ష అని బాపట్ల జిల్లా విద్యాశాఖాధికారి పివిజె రామారావు అన్నారు. స్థానిక జిలా ్ల విద్యాశాఖాధికారి కార్యాలయంలో గురువారం వీవీఎం బ్రోచర్‌ను డిఈవో రామారావు అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థీ దశ నుంచే శాస్త్రీయ నైపుణ్యం కలిగిన వారిగా పిలల్ని తీర్చిదిద్దాలన్నారు. వారిలోని ప్రతిభను వెలికితీసెందుకు వీవీఎం



వంటి పోటీ పరిక్షు ఉపయోగ పడతాయన్నారు. పాఠశాల విద్యార్థులో సైన్సు ను ప్రాచుర్యంలోకి తెచ్చే కార్యక్రమాలు విరివిగా నిర్వహించాలన్నారు. సైన్సు పట్ల విద్యార్థుల్లో అశక్తిని పెంపోందించటం సాం ప్రదాయ నుంచి ఆధునికం వరకు సైన్సు అండ్ టెక్నాలజీ ప్రపంచానికి భారతదేశం యొక్క సహకారాల గురించి పాఠశాల పిల్లలకు అవగాహన కల్పించడం ద్వారా వారిలో కొంతమందైనా శాస్త్ర వేత్తలుగా చూడగల్గుతామన్నారు. అసక్తి కల్గి పాల్గొనేవారు ఈ ఈవెంట్ కోసం నమోదు చేసుకోవడానికి వీవీఎం ఒఅర్డీ ఇన్ వెబ్స్ టన్ని సప్రదించవచ్చునన్నారు. వీవీఎం రీజనల్ కో ఆర్డినేటర్ పపవని బానుచంద్రమూర్తి,జిల్లా సైన్సు అధికారి మహ్మద్ సాధిక్ ,తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

మంగళగిరి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త : చినకాకానిలో ఇటీవల గ్యాస్ బండ పేలి జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కగ్గా నరసింహారావు కుటుంబానికి మంగళగిరి గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రూ.10వేలు ఆర్థికసాయం అందించారు. తొలుత సంఘం నాయకులు అగ్ని ప్రమాదంలో దెబ్బతిన్న ఇంటిని పరిశీలించి, అనంతరం ఎన్నారై హాస్పటల్లో చికిత్స పొందుతున్న బాధితుడు నరసింహారావును పరామర్శించారు. సంఘం అధ్యక్షులు పందేటి సాంబశివరావు బాధిత కుటుంబానికి నగదు సాయం అందజేశారు. అనంతరం సంఘం



అధ్యక్షులు పందేటి మాట్లాడుతూ తాపీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నరసింహారావుకు అగ్ని ప్రమాదం వల్ల 40శాతం శరీరం కాలినట్లు వైద్యులు చెబుతున్నారని, అయితే గ్యాస్ కంపెనీ యజమానులు ఇంతవరకు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. అధికారులు బాధిత కుటుంబానికి సహాయం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి జుట్రూ ఏడుకొండలు, నాయకులు గండికోట అచ్చయ్య, శివ, బి.మధు పాల్గొన్నారు.

## రిలే నిరాహార దీక్షలకు జనసేన,ఎమ్మార్పిఎస్,సిపిఐ పార్టీలు సంఘీభావం

మంగళగిరి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు పై తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ రెండోరోజు మంగళగిరి పట్టణంలోని వైష్ణవి కళ్యాణ మండపం పక్కన టిడిపి నాయకులు సామూహిక రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఎన్టీఆర్ విగ్రహాని పూలమాలలు వేసి నివాళులరి ్పంచారు. "బాబుతో నేను" పేరుతో తాడేపల్లి రూరల్ పార్టీ అధ్యక్షులు అమరా సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షకు నియోజకవర్గలోని నాయకులు,



అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు మద్దతు ప్రకటించారు.

## 'నెలాఖరులోగా పనులు పూర్తి చేయాలి'

పొన్నూరు, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త: మండల, పట్టణ పరిధిలో రెండవ విడతలో నిర్వహిస్తున్న నాడు-నేడు పనులను ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని విద్యాశాఖాధికారుల బృందం ఆదేశించింది. మండల, పట్టణ పరిధిలో 36పాఠశాలలలో రెండవ విడత నాడు-నేడు పనులు చేపడుతున్నట్లు చెప్పారు. పనులన్నీ ఏ మేరకు పూర్తి చేశారు. ఇంకెంత పూర్తి చేయాల్సి ఉంది. వాటికి వచ్చిన నిధులు ఎంత..? ఏ మేరకు ఖర్చు చేశారన్న విషయాలను బృందం పరిశీలించింది. పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించారా?లేదా? అనే విషయాలను కూడా ఆరా తీశారు. ప్రభుత్వం పాఠశాలల బలోపేతానికి చిత్తశుద్ధితో



పనిచేస్తుందని, ఈ అవకాశాన్ని అర్హత కలిగిన అన్ని పాఠశాలలకు వర్తింపచేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేశారన్నారు. ఈ బృందంలో మండల విద్యాశాఖాధికారులు రుద్రపాటి శోభాచంద్, కె.శ్రీనివాసరెడ్డి, నోడల్ ఆఫీసర్ వైఎస్టీ సాయి, సిఆర్పీ దేవరపల్లి దాసు తదితరులున్నారు. రెండవ విడతలో 36 స్కూల్సుకు ఎంఈఓ అండ్ టీము స్టేజిలో ఉన్నాయి. కావాల్సి వర్కులు రలీఫ్ ఫండ్ ఎంత ఖరు చేశారు. అనే విషయాలపై తనికీ చేయడం జరిగింది.

## ఎంప్లాయీస్ యూనియన్‌కు ప్రభుత్వ గుర్తింపు

పొన్నూరు, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త: పోరాటాల పురిటిగడ్డ నుండి ఉద్భవించిన యూనియన్ ఎపిఎస్ ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్ అని ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్ డిపో కార్యదర్శి ఎఎ బేగ్ అన్నారు. ఆర్టీసి గుర్తింపు యూనియన్‌గా ప్రభుత్వం గుర్తించి ఆదేశాలు ఇచ్చిన సందర్భంగా స్థానిక డిపో కార్మికులతో గేటు మీటింగ్ నిర్వహించారు. గుర్తింపు గురించి కార్మికులకు వివరించారు. 72సంవత్సరాలు ఎపిఎస్ ఆర్టీసి కార్మికులకు




ఎనలేని సేవలందించడమే కాక సంస్థ పరిరక్షణలో కార్మికుల హక్కులు కాపాడడంలో ముందుంటి అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. పనిగంటలు, వేతనాలు, సెలవులు, సీసీఎస్ లాంటి అనేక సదుపాయాలు ఎంప్లాయీస్‌కు కలగజేసిందన్నారు. సంస్థను కాపాడుకోవడంలో అనేక పోరాటాలు చేసిందన్నారు. ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్‌కు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిన సందర్భంగా కార్మికులు స్వీట్లు పంచి పండుగ వాతావరణాన్ని కలిపంచారు. ఆర్టీసి యూనియన్ జిందాబాద్ అంటూ, ఎఐటియుసి జిందాబాద్, కార్మికుల ఐక్యత వర్థిల్లాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి షేక్ రహీంసాహెబ్, గ్యారేజి కార్యదర్శి ఎంపి రావు, ఖాసింబుడే, బి.సురేష్, ఎస్ఎస్ వాసులు, ఆరేటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## డోర్ టు డోర్ కాంపెయిన్

పొన్నూరు, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త: మన్నవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేసేందుకు ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్తున్నట్లు మన్నవ వైద్యాధికారి షేక్ హుస్సేన్ చెప్పారు. అందులో భాగంగా గురువారం డోర్ టు డోర్ కాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా గృహాలలో అనారోగ్యంతో బాధపడుతున్నవారికి సేవలను అందించారు. వారి వివరాలను నమోదు చేశారు. పౌరుల ఆరోగ్య అవసరాలను గుర్తించడానికి సంబంధిత గ్రామ ఆరోగ్య క్లినిక్‌లో దాదాపు సగం మందిని కవర్ చేస్తూ సిహెచ్ఒల, ఎఎన్ఎంలు నేతృత్వం



వహిస్తారని చెప్పారు. ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ వేణుతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల మనసెరిగిన నేత సీఎం జగన్: కిలారి

పొన్నూరు, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త: ప్రజల మనసెరిగిన నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. పట్టణంలోని 29వ వార్డులో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రోశయ్య ఇంటింటికి తిరిగి ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ది గురించి వివరించారు. సచివాలయ



పరిధిలోని సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి సచివాలయానికి రూ.20లక్షలు ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఈ నిధుల ద్వారా వార్డుల్లో చేపట్టాల్సిన పనులను పూర్తి చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. వార్డులోని ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. వార్డులోని పేదలకు దుప్పట్లు, చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ నయీం అహ్మద్, నాయకులు ఆకుల వెంకటేశ్వరరావు, దాసరి నారాయణరావు, మైనార్టీ కమీషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహ్మద్(మాము), కొల్లేరు శ్రీనివాసరావు, దేవరకొండ గోపి, వట్టిప్రోలు రంగారావు, అమిరినేని సాంబశివరావు, అంబటి వెంకటేశ్వరరావు, గేరా కుమారి తదితరులున్నారు.

## సంక్షేమ పథకాలకు అర్హతే ప్రామాణికం: -ఎమ్మెల్యే కిలారి

పొన్నూరు, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త: పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో గురువారం కొత్తగా మంజూరైన పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో అర్హులను పక్కనపెట్టి జన్మభూమి కమిటీలు సిఫారసు చేసినవారికి మాత్రమే సంక్షేమ ఫలాలు అందించారన్నారు. జగన్మోహనరెడ్డి ఇచ్చిన మేనిపెస్టో ప్రకారం సంక్షేమ ఫలాలను అందిస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు.



రానున్న 2024ఎన్నికల్లో మళ్ళీ జగన్మోహనరెడ్డిని గెలిపించాలని, తద్వారా రాష్ట్రానికి, ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. మునిసిపల్ కమిషనర్ నయీం అహ్మద్ మాట్లాడుతూ పట్టణంలో నూతనంగా 177మందికి పెన్షన్లు మంజూరయ్యాయన్నారు. జగనన్న సురక్ష ద్వారా అనేకమందికి అవసరమైన సర్టిఫికెట్లను అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, నాయకులు కొల్లేరు శ్రీనివాసరావు, దేవరకొండ గోపి, అమిరినేని సాంబశివరావు, వట్టిప్రోలు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## సిఐడి చీఫ్ దుష్ప్రచారం: ధూళిపాళ్ళ

పొన్నూరు, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో వాస్తవాలను తెలియజేయకుండా సిఐడి చీఫ్ దుష్ప్రచారం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ దుయ్యబట్టారు. టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా జరుగుతున్న రిలే నిరాహారదీక్షలో నరేంద్రకుమార్ పాల్గొని మాట్లాడారు. సీమెన్స్ సంస్థ పన్నుల రూపంలో ప్రభుత్వానికి రూ.40కోట్లు చెల్లించిందన్నారు. కొన్ని డొల్ల కంపెనీలను విచారణలో చేర్చి సిఐడి డీఫ్ దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. సిఐడీ చీఫ్ డిజైన్ టెక్ సంస్థను విచారణలో భాగంగా 330కోట్లకు సంబంధించిన చెల్లింపులపై వివరణ కోరగా అణా పైసలతో సహా ఆ సంస్థ లెక్కలు తెలిపిందన్నారు. అధికారంలో వున్న



రాజకీయ నాయకుల ప్రయోజనాలను కాపాడేందుకు సీఐడి చీఫ్ దిగజారి ఈ విధంగా ప్రవర్తిస్తున్నాడన్నారు. కేసు నమోదు చేసి 20నెలలు అయినప్పటికీ డబ్బులు ఏ ఖాతాలోకి వెళ్ళాయో నిర్ధారించలేకపోయారన్నారు. చంద్రబాబునాయుడు ఖాతాలోకి డబ్బులు ఎప్పుడు ఎలా వచ్చాయో సిఐడి చీఫ్ చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబునాయుడిని అరెస్ట్ చేయాలనే కారణం తప్పా మరొకటి కాదన్నారు. ఏపిలో 42స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2020 సంవత్సరంలో డిజైన్ టెక్ సంస్థ పనితీరు బాగుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కూడా కితాబిచ్చిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. పొన్నూరు నియోజకవర్గంలో కూడా రెండు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అందులో ఒకటి ప్రస్తుత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపి శ్రీకృష్ణదేవరాయల సంస్థలో ఉన్నమాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. జగన్మోహనరెడ్డిలాగా మేము గంజాయి బ్యాచ్, గుట్కా, సింగిల్‌నంబర్, లాటరీల బ్యాచ్‌లన తయారు చేయలేదన్నారు. సిఐడి చీఫ్ అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఉన్నత చదువు చదివిన వ్యక్తి ఒక ఐపిఎస్ హోదాలో ఉండి కులాల గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలోని విద్యార్థులు బాగుపడాలనే సదుద్దేశంతో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌ను చంద్రబాబునాయుడు ఏర్పాటు చేశారన్నారు. కావాలనే ఈ ప్రభుత్వం దుష్ప్రచారం చేసి బురద చల్లుతుందన్నారు. నేరస్థుడు ముఖ్యమంత్రిగా ఉన్న ఈ రాష్ట్రంలో అధర్మం తాత్కాలికంగా గెలవవచ్చు అంతిమ విజయం మాత్రం ధర్మానిదేనన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్ట్ సక్రమమే: మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల

పొన్నూరు, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టు సక్రమమేనని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాములో చంద్రబాబునాయుడు ప్రమేయం ఉండడం వల్లే సిఐడి వారు అరెస్టు చేశారన్నారు. అయితే



దీన్ని టిడిపి నాయకులు గగ్గోలు పెట్టి ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, ఎవరు ఎన్ని విధాలుగా గగ్గోలు పెట్టినా చట్టం ముందు అందదూ సమానమేనన్నారు. చంద్రబాబునాయుడు ఇంతకాలం వ్యవస్థలను మేనేజ్ చేయడం వల్లే జైలుకెళ్ళలేదన్నారు. ఎప్పుడూ ఒకే రంగా ఉంటుందని టిడిపి నాయకులు అనుకోవడం తగదన్నారు. 27కేసుల్లో చంద్రబాబునాయుడు స్టేలు తెచ్చుకొని తాను నిప్పునని చెప్తున్నారన్నారు. ఇప్పటికైనా చ ంద్రబాబునాయుడు సిఐడి వారికి సహకరించి స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో వాస్తవాలను తెలియజేయాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ముమ్మాటికి చంద్రబాబునాయుడి ప్రమేయం ఉందన్నారు. అందుకే ప్రజలు కూడా పెద్దగా టిడిపికి మద్దతుగా రావడం లేదన్నారు. ఈ నెల 11న జరిగిన రాష్ట్ర బంద్‌కు కూడా స్పందన కరువైందన్నారు. టిడిపి అధ్యక్షుడే స్వయంగా ప్రజలంతా రోడ్లపైకి వచ్చే విధంగా మోటివేట్ చేయాలని చెప్పడాన్ని బట్టే ప్రజల్లో టిడిపి పట్ల ఏ మేరకు సానుభూతి ఉందో అర్థమవుతుందన్నారు. చంద్రబాబునాయుడు స్టేలు తెచ్చుకొన్న 27కేసులను కూడా విచారణ చేస్తే చంద్రబాబునాయుడి నిజ స్వరూపం బయటపడుతుందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులు చంద్రబాబునాయుడి ప్రమేయం ఉండబట్టే ఆ కేసు నుంచి బయట పడేందుకు ఢిల్లీ నుంచి ప్రత్యేక లాయర్‌ను పెద్ద మొత్తంలో డబ్బులిచ్చి తెప్పించుకొన్నారన్నారు. ఎంత పెద్ద లాయరు, ఎక్కడి నుంచి వచ్చినా అన్ని ఆధారాలున్న ఈ కేసు నుంచి చంద్రబాబునాయుడు బయట పడడం కల్ల అని చెప్పారు. ఇప్పటికైనా టిడిపి నాయకులు వాస్తవాలు తెలుసుకొని వాటినే ప్రజలకు చెప్పాలని లేకపోతే ప్రజలు టిడిపి నాయకుల మాటలను విశ్వసించేందుకు సిద్దంగా లేరన్నారు. సమావేశంలో దాసరి నారాయణరావు, భవనం వంశీరెడ్డి, అంబటి రాఘవయ్య, కొల్లేరు శ్రీనివాసరావు, దేవరకొండ గోపి తదితరులున్నారు.

## హనుమత్ పీఠంలో ఎమ్మెల్యే కిలారి ప్రత్యేక పూజలు

పొన్నూరు, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త: పట్టణంలోని వేదాల వారి హనుమత్ పీఠంలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అత్యంత మహిమాన్వితమై వెలుగొందుతున్న హనుమత్ పీఠంలో ప్రత్యేక పూజలు చేసి మనసులో అనుకొన్న కోరికలు తీరుతాయని ప్రజల విశ్వాసం. పట్టణంలోని ప్రముఖులు, రాష్ట్రంలోని ప్రముఖులు, ఐపిఎస్‌లు, ఐఎఎస్‌లు కూడా ఈ హనుమత్ పీఠాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలోని గడప గడపకు తిరుగుతున్న ఎమ్మెల్యే కిలారి హనమత్ పీఠాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. హనుమత్ పీఠం నిర్వాహకులు వేదాల భరణీకుమార్ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యకు హనుమత్ కంకణాన్ని కట్టారు. పీఠంలో కిలారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఎమ్మెల్యే వెంట ఆకుల వెంకటేశ్వరరావు,



గోపిశెట్టి వాసు, భవనం వంశీరెడ్డి తదితరులున్నారు.

## ఎంతమంది కలసివచ్చినా ఎన్నికల్లో వైసిపిదే విజయం: మోపిదేవి

రేపల్లె, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్ని పార్టీలు ఏకమై వచ్చినా వైసిపి పార్టీదే విజయమని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. గురువారం నిజాపట్నం మండలం ప్రెగ్నం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీ ప్యాకేజి బంధం బలపడిందని ఆయన అన్నారు. పవన్ కళ్యాణ్ రాజమండ్రి సెంటర్ జైలుకెళ్ళి తెలుగుదేశం పార్టీతో పొత్తును కుదుర్చు కున్నారన్నారు. జనసేన పార్టీ నాయకులకు, అభిమానులకు పవన్ కళ్యాణ్ మీద నమ ్మకం పూర్తిగా కోల్పోయారని ఆయన అన్నారు.



కాస్తో, కూస్తో నమి ్మనవాళ్ళకు ఈరోజు భ్రమలు తొలిగిపోయాయన్నారు. ఇకమీదట మూకుమ్మడిగా వచ్చినా ఎన్నిక పార్టీలు కలసి వచ్చినా వారికి భంగపాటు తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, ఎంపిపి మోపిదేవి హరినాద్‌బాబు, ప్రసాదంవాసుదేవ, షేక్‌సుభాని, పెద్దపల్లి జానుహానుక్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ కక్షతోనే చంద్రబాబు అరెస్టు: గూడపాటి

రేపల్లె, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త : టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ స్థా ్నిక శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు టిడిపి కార్యాలయం వద్ద రిలేనిరాహారదీక్షలు చేపట్టారు. ఈ దీక్షలో టిడిపి నియోజకవర్గస్థాయి మహిళలు సామూహిక రిలేనిరాహారదీక్షలో పాల్గొన్నారు. దీక్షా శిబిరంలో బాబుకు తోడుగా మేముసైతం నియంతపై పోరాటానికి సిద్ధం అంటూ నినాదాలు చేశారు. పార్టీ శ్రేణులు నల్లజెండాలు పట్టుకొని సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ



నిరుద్యోగులైన యువతకు ఉపాధి అవకావశాలు కల్పించేందుకు నైపుణ్య శిక్షణా తరగతులను సీమెన్స్ డిజైన్‌టెక్ సంస్థలతో స్కిల్ డెవలప్‌మెంట్ ఒప్పందం కుదుర్చుకోవటం జరిగిందన్నారు. అప్పటి ప్రభుత్వ కార్యదర్శి ప్రేమ్ చంద్రారెడ్డి, గుజరాత్ వెళ్ళి పరిశీలించి ఆంధ్రాకు తీసుకొచ్చారన్నారు. ఆర్థికశాఖ కార్యదర్శి అజయ్‌కలాం క్యాబినెట్ తీర్మానంతో యువత భిష్యత్తుకు పునాదులు వేసి అభివృద్ధి చేయటమే చంద్రబాబు చేసిన తప్పు అని ఆయన ప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచి ్చన దగ్గరనుంచి కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తూ ప్రజల వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పి గద్దె దించుతారన్నారు. ఈ కార్యక్రమంలో అనగాని శివ ప్రసాద్, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పంతాని మురళీధర్, జయప్రద, గోగినేని వసూద, నాగేశ్వరరావు, సుబ్రమణ్యం, ధర్మతేజ, లక్ష్మీ, శివమ ్మ, అరుణకుమారిలు పాల్గొన్నారు.

## 'ప్రజాసమస్యలు పరిష్కరించాలి'

రేపల్లె, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :.రాష్ట్రంలో రైతాంగం, వ్యవసాయకూలీలు త్రీవమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపియం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి.రమాదేవి ఆరోపించారు. గురువారం స్థానిక సిపియం కార్యాలయంలో ఏర్పాటు



చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎప్పుడూ చూడనటువంటి రీతిలో రైతులు, వ్యవసాయకూలీలు కరువును ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్రంలో అత్యధిక భూమి నిరుపయోగంగా సాగులేక ఉండిపోయిందన్నారు. వ్యవసాయ కూలీలకు పనులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సచివాలయాలకు ప్రభుత్వ కార్యాలయాలకు వాడుకున్న విద్యుత్‌కు అయినటువంటి వడ్డీ రూ.1500 కోట్ల రూపాయలు కూడా సాధారణ ప్రజలపై ట్రూ ఆఫ్ చార్జ్ రూపంలో వేయటానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకోవటానికి భాదాకరమన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై అక్టోబర్ 22 నుచి నవంబర 7వ వరకు సిపియంగా బస్సు యాత్రలు చేసి నవంబర్ 7న విజయవాడలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశానికి సిపియం పట్టణ కార్యదర్శి సిహెచ్‌మణిలాల్, కమిటి సభ్యులు కెవి లక్ష్మణ్‌రావు, కె.ఆశీర్వాదంలు పాల్గొన్నారు.

## న్యాయమూర్తిపై ఆరోపణలు తగదు

రేపల్లె, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త : ఇటీవల మాజీ ముఖ ్యమంత్రి నారా చంద్రబాబనాయుడు కేసులో రిమాండ్ విధించిన న్యాయమూర్తి హిమబిందుపై టిడిపి శ్రేణులు అనుచిత వ్యాఖ్యలు చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర బీసి సంఘం రాష్ట్ర కార్యదర్శి కాటూరి శివనాగబాబు అన్నారు. గురువారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకలు న్యాయమూర్తి బీసి మహిళ అయినందు వలన న్యాయమూర్తి అని కూడా



చూడకుండా ఆమెను నిందించటం అకౌంట్లను పరిశీలించానటం బాధాకరమని ఆయన అన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఈ విధానం కొనసాగిస్తే బీసిలంతా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## హిందీ భాషా దినోత్సవం

రేపల్లె, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త : భాష్యం పాఠశాలలో గురువారం హింది భాషా దినోత్స వం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యారు ్థలకు హింది భాషా ప్రావిణ్యతపై



వ్యాసరచనలు పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ప్రముఖ హింది రచయితలైనటువంటి మీరాభాయి, సరోజినినాయుడు వంటి వేషధారణల్లో విద్యార్థులను ఆకట్టుకున్నారు. బేటాబచావో బేటా పడావో అనే లఘు నాటికను మరియు భారతదేశంలో ప్రతి ఒక్కరూ చదువుకోవాలని చదువు యొక్క ప్రాధాన్యతను తెలిపే విధంగా హింది లఘు నాటికను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో హింది పండిట్ సరితా, లావణ్య, సంధ్యా, రాఘసుధా, నాగమోహిని, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి : ఎస్ఐ రవీంద్రరెడ్డి

కొల్లిపర,సెప్టెంబరు 14 ప్రభాతవార్త: గణేష్ ఉత్స వాలు పురస్కరించుకుని మండల గ్రామాల్లో వినాయక విగ్రహాలు ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీసులు అనుమతులు తీసుకోవాలని ఎస్ఐ రవీంద్రరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషనులో జరిగిన సమావేశంలో రవీంద్రరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసేవారు కమిటీగా ఏర్పడి స్థలం వివరాలు తెలియజేయాలన్నారు. వివాదాలు లేని ప్రదేశాలలో మాత్రమే వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చూచుకోవటంతో పాటు, ఎటువంటి



అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా చూచుకోవాలన్నారు. విద్యుత్ అధికారుల నుండి విద్యుత్ ధీపాల ఏర్పాటుకు చలానా రూపంలో నగదు చెల్లించి అనుమతి పొందాలన్నారు. గణేష్ విగ్రహాల వద్ద ఏమైనా సంఘటనలు చోటుచేసుకున్నయితే పూర్తిగా కమిటీ వారే బాధ్యత వహించాలన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షా క్యాంపును సద్వినియోగించుకోవాలి

కొల్లిపర,సెప్టెంబరు 14 ప్రభాతవార్త: ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమం ఏర్పాటు చేసిందని..పేద ప్రజలు మెడికల్ క్యాంపును సద్వినియోగం చుకోవాలని మండల వైద్యాధికారి లక్ష్మీసుధ అన్నారు. గురువారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమం ప్రణాళికపై మండల స్థాయి అధికారులతో ఆమె సమీక్షా సమావేశం



నిర్వహిం చారు. ఈ సందర్భంగా లక్ష్మీ సుధ మాట్లాడుతూ మండలంలో 5 విడతలుగా జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమం ద్వారా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. పేద ప్రజలకు మెరుగైన అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలక్ష్మీ, వైద్యాధికారి ప్రియాంక, పరిపాలనాధికారి చంద్రమోహన్, సీనియర్ అసిస్టెంటు భీమవరపు మధుసూధనరెడ్డి, ఎంపిహెచ్ఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ కళ్లల్లో ఆనందం చూడాలని ఆ ఇద్దరి తాపత్రయం

**హైదరాబాద్ లేక్‌వ్యూ గెస్ట్‌హౌస్‌కు వెళ్లి ప్రెస్‌మీట్ పెట్టటం రాజకీయమే -సంజయ్, పొన్నవోలు చెప్పిందాంట్లో ఒక్కటీ నిజం లేదు - ఎక్కడి నుంచి ఎవరి ద్వారా చంద్రబాబుకు డబ్బులు వచ్చాయో సిఐడి, జగన్‌రెడ్డి బయటపెట్టాలి - మీడియా సమావేశంలో తెదేపా నేత ధూళిపాళ్ల నరేంద్ర సూటిప్రశ్నలు**

**అమరావతి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ అదనపు అడ్వకేట్ జనరల్ పొన్నవోలు, సిఐడి చీఫ్ విజయ్‌లు జగన్ సొంత పత్రిక రిపోర్లకంటే ఎక్కువుగా అత్యుత్సాహం చూపుతున్నట్టుగా అన్పిస్తోంది, ఎంతో తపన పడుతున్నారని తెదేపా సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అన్నారు. గురువారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎక్కడో హైదరాబాద్‌లో లేక్‌వ్యూ గెస్ట్ గౌస్ నుంచి జగన్‌రెడ్డి కళ్లల్లో ఆనందం చూడటానికి వీరిద్దరూ పోటీపడి మరీ నటించారని నరేంద్ర ఎద్దేవా చేశారు.. పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, సంజయ్‌లకు హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు.. సంజయ్ ప్రభుత్వ అధికారా? వైకాపా కార్యాకర్తా? అని ప్రశ్నించారు.. చంద్రబాబు ఇమేజ్‌ను దెబ్బతీయాలన్న పాలకుల కుట్రలో



భాగంగానే వీరిదనదరూ హైదరాబాద్‌లో అసత్యాలు చెప్పుకొచ్చారన్నారు.. చంద్రబాబు హయాంలో తీసుకొచ్చి ఐటి సాంకేతిక పరిజ్ఞానం వల్ల లబ్దింపొందిన యువత నిన్న హైదరాబాద్‌లో టిడిపి అధినేతను జైలుకు పంపటం అన్యాయం, అక్రమమని నిరసించారని, దాంతో ఎపి ప్రభుత్వానికి చెమటలు పట్టాయన్నారు.. దీంతో పొన్నవోలుని, సంజయ్‌ను హైదరాబాద్‌కు పంపించి, ఇక్కడ చెప్పిందే అటు ఇటు మార్చి మాట్లాడించారన్నారు.. అసత్యాలు, అవాస్తవాలు చెప్పటం నిన్న సంజయ్ వల్ల కాలేదని, ఇవాళ పొన్నవోలును అతనికి జతచేశారన్నారు. మీడియా ముందు వారు పడుతున్న బాధలు చూస్తుంటే జాలివేస్తోందన్నారు.. ఏదో పొడిచేస్తామని, 10 అంశాల మీద క్లారిటీ ఇస్తామని చెప్పినవారు ..తీరా విలేకరులు ప్రశ్నలు అడిగితే సమయానికి దుకాణం కట్టేశారన్నారు.

జీవో నెం 4లోని సమాచారం పూర్తిగా తెలుసుకోకుండా సంజయ్ తనకు అవసరమైవే చెప్పుకొచ్చారు.

జీవో నెం 4పై సంజయ్ అసత్యాలు మాట్లాడారని అన్నారు. దానిలో చాలా స్పష్టంగా పాయింట్ నెం6లో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు సంబంధించి సంతకాలు పెట్టాల్సిన డాక్యుమెంట్స్ ప్రభుత్వానికి ఇచ్చారని స్పష్టంగా పేర్కొన్నారని, ఆ సమాచారం నాలుగు కళ్లున్న సిఐడికి కన్పించలేదన్నారు. సునీత, ప్రేమచంద్రారెడ్డి గారితో కలిసి నవంబర్ 5మరియు 6, 2015లో గుజరాత్ రాష్ట్రానిన సందర్శించి అక్కడ ఈ ప్రాజెక్టు అమలవుతున్న ప్రదేశాలను సందర్శించి అక్కడి ప్రభుత్వ కార్యదర్శులతో మాట్లాడి 3 విషయాలు రాశారన్నారు.

గుజరాత్ వెళ్లిన కమిటీలో, డబ్బు చెల్లింపుల్లో ప్రేమచంద్రారెడ్డి పాత్ర సుస్పష్టం:

కానీ సంజయ్ ఎకనకడా ఆయన పేరు ఎందుకు ప్రస్తావించలేదు?

ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, డిజైన్ టెక్, సీమెన్స్ సంస్థలు కలిసి సంతకాలు చేసిన అండర్ టేకింగ్ ఒప్పందంలో డబ్బులు ఎలా ఇవ్వాలో స్పష్టంగా ఉందని, దానిలో ప్రేమచంద్రారెడ్డి సంతకం కూడ ఉందన్నారు. దానిలోసాక్షిగా గంటా సుబ్బారావు పేరు ఉందన్నారు. ఈకేసులో ఇంతకుముందు సాక్షిగా ఉన్న సుబ్బారావుని విచారించిన సిఐడి కీలకవ్యక్తి అయిన ప్రేమచంద్రారెడ్డిని వదిలేసిందన్నారు.

ఎందుకంటే ఆయన వైకాపా ప్రభుత్వంలో జగన్‌కు నమ్మిన బంటుగా పనిచేస్తున్నారు కాబట్టే అన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు మదింపు బాధ్యతను కేంద్ర ప్రభుత్వం సంస్థ అయిన సెంట్రల్ టూల్ డిజైనింగ్‌కు (సిఐటిడీ) అప్పగించారని,సదరు సంస్థను మదింపు చేయమని కోరిందని, మదింపు తర్వాత ఆ సంస్థకు ఫీజుగా రూ.30లక్షలు ప్రేమచంద్రారెడ్డే చెల్లించారని అన్నారు. దాని డైరెక్టర్ జనరల్ హోదాలో ఆయన ఇచ్చిన సర్టిఫికెట్‌ను 8 సంవత్సరాల తర్వాత కాదటే అది చెల్లుతుందా? అని అన్నారు. సిఐటీడీ సర్టిఫికెట్ తీసుకున్న, మరియు నిధులు విడుదల చేసిన ప్రేమచంద్రారెడ్డి పేరు ఎఫ్ఐఆర్‌లో లేకపోవటం, ఆ విషయాన్ని కప్పిపుచ్చుకోవటానికి సంజయ్, ప్రభుత్వ పెద్దలు పడుతున్న తంటాలు చేస్తుంటే జాలి వేస్తోందన్నారు. ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వ్యవహారాల్లో అవకతవకలు జరిగితే కంపెనీ చట్టం కింద చర్యలు తీసుకోవాలని, భాగస్వామ్య సంస్థలకు నోటీసులివ్వాలని , అది చేయకుండా నిధులు పక్కదారి పట్టాయని చంద్రబాబు కాజేశారని చెప్పటం కక్షసాధింపు కాక మరేంటని అన్నారు. జగన్‌రెడ్డి అండతో ఏమీ లేని దానిలో నిప్పు రాజేసిన అధికారులు చివరకు అదే దావానలంలో మాడి మసైపోవటం ఖాయం అన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా 'బాబుతో నేను' రిలేనిరాహార దీక్షలు



**- జనసేన, సిపిఐ, సిపిఎం, లోక్‌సత్తా, ఎమ్మార్పీఎస్, జైభీం పార్టీలు సంఘీభావం**
**- చంద్రబాబు విడుదల కోరుతూ ప్రత్యేకపూజలు, ప్రార్థనలు**

**అమరావతి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా జాతీయ అధ్యక్షుడ చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేక తప్పుడు కేసుతోఅక్రమ అరెస్టు చేశారని పార్టీనేతలు నినదించారు.. ప్రభుత్వ వైఖరి నియంతృత్వ పోకడిగా ఉందని, నిరసిస్తూ నిరాహార దీక్షలకు శ్రీకారం చుట్టారు. రెండో రోజు గురువారం రాష్ట్రవ్యాప్తంగా జగన్‌రెడ్డి చర్యలను నిరసించారు.. చంద్రబాబు అవినీతి చేశారని అనేందుకు ఆధారాలు లేకుండాకేసులు పెట్టిపైశాచికఆనందం పొందుతున్నారని దుయ్యబట్టారు. పిచ్చోడి చేతిలో కత్త, జగన్ రెడ్డి చేతిలో అధికారం ఒక్కటేనన్నారు. యువతకు ఉపాధి, ఉద్యోగాకాశాలు పెంపొందించటమే లక్ష్యంగా చంద్రబాబు గతంలో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. రెండున్నర లక్షల మందికిశిక్షణ ఇచ్చి 80వేల మంది యువత మెరుగైన ఉద్యోగాలు పొందేలా చర్యలు తీసుకున్నారని అన్నారు. నాలుగున్నర సంవత్సరాలుగా జగన్‌రెడ్డి స్కిల్ డెవలప్‌మెంట్ అనేది లేకుండా చేసి చంద్రబాబుపై కక్ష సాధింపులకు దిగటం దుర్మార్గం అని నేతలు విమర్శించారు.. అవినీతి జరిగిందని ఆరోపించే స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలనే గతంలో విశాఖ వేదికగా జరిగిన పెట్టుబడి దారుల సదస్సులో తమ ఆస్తిగా చూపించారని, అంతకుముందు స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఏపి అగ్రస్థానంలో ఉందని, అది తమ ఘనతే అన్నట్టు భారీ ప్రకటనలు గుప్పించుకున్నారని పేర్కొన్నారు. అపుడు అవినీతి కన్పించలేదా? అని ప్రశ్నించారు..సీమెన్స్ కంపెనీ అసలు ఒప్పందమే చేసుకోలేదంటూ నిస్సిగ్గుగా పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.జగన్‌రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని కుతంత్రాలకు పాల్పడినా చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారనితెదేపా నేతలు జగన్‌రెడ్డికి సవాల్ విసిరారు. తెదేపా చేస్తున్న దీక్షలకు జనసేన, సిపిఐ, సిపిఎం, లోక్‌సత్తా, ఎమ్మార్పీఎస్, జైభీం పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు.. దీక్షా శిబిరాల వద్ద ఏర్పాటు చేసిన 'బాబుతో నేను' బోర్డుపై సంతకాలు చేసి తమ మద్దతు తెలిపారు. చంద్రబాబు జైలు నుంచి త్వరగా బయటకు రావాలని కోరుతూ, పలు నియోజకవర్గాల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు.. ఈ నిరసన దీక్షల్లో పొలిట్ బ్యూరో సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, నక్కా ఆనంద్‌బాబు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బొండాఉమామహేశ్వరరావు,పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు కూన రవికుమార్, కిమిడి నాగార్జున, పల్లా శ్రీనివాసరావు. బుద్ధా నాగజగదీశ్వరరావు, జ్యోతుల నవీన్, రెడ్డి అనంతకుమారి, కెఎస్‌జవహర్, గన్ని వీరాంజనేయులు, కొనకళ్ల సత్యనారాయణ, నెట్టెం రఘురామ్, తెనాలి శ్రావణ్‌కుమార్, జివి ఆంజనేయులు, మల్లెల రాజశేఖర్ గౌడ్,బిటి నాయుడు, బికె పార్థసారధి, మల్లెల లింగారెడ్డి, గొల్లా నరసింహా యాదవ్,పులివర్తి నాని, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, రాష్ట్ర కమిటీ సభ్యులు, పార్లమెంట్ నియోజకవర్గ, మండల నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు, అభిమానులు పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# దెందులూరు పంచాయతీలో రూ 1.09 కోట్లు నిధులు స్వాహా

**నిధులు దుర్వినియోగంపై సర్పంచ్ పూర్వపు పంచాయతీ కార్యదర్శికి తాఖీదు: డిపిఒ**

**ప్రభాతవార్త-ఏలూరు** ప్రజల సొమ్ము సక్రంగా వినియోగించి ప్రజలకు సేవలందించాలి స్న సర్పంచ్,కార్యదర్శి నిధులు పక్కదారి పట్టించి స్వాహా చేశారు.ఇంటి పన్నుల రూపంలో వసూలు చేసిన సొమ్మును ప్రభుత్వ ఖజానాకు జమ చేయకుండా తమ వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు మళ్ళించారు.ఈ వ్యవహారం కాస్త కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో విచారణలో గుట్టు రట్టయ్యింది. ఏలూరు జిల్లా దెందులూరు గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం అయ్యాయని ఏలూరు డివిజనల్ పంచాయతీ అధికారి చంద్రశేఖర్ విచారణలో తేలింది.స్పందనలో ఇచ్చిన పిర్యాదు మేరకు జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాద్ విచారణ చేపట్టమని డిఎల్పిఓ చంద్రశేఖర్ ని ఆదేశించగా సుమారు రూ 1 కోటి 9 లక్షలు రూపాయలు దుర్వినియోగం అయ్యాయని విచారణలో తేలింది.ప్రజల నుంచి వసులు చేసిన ఇంటిపన్ను నగదును ప్రభుత్వ ఖాజానాకు కట్టకుండా స్వంతానికి వాడుకున్నట్టు అలాగే గ్రామ పంచాయతీ సాధారణ నిధులను సర్పంచ్ టి యేసమ్మ దెందులూరు పూర్వపు పంచాయతీ కార్యదర్శి యెహోసువా సొంత బ్యాంకు ఖాతాలోకి బదిలీ చేసినట్టు విచారణలో గుర్తించినట్లు తెలిసింది.కాగా దెందులూరు గ్రామ పంచాయతీలో రూ 1.09,36,044 కోట్లు నిధులు దుర్వినియోగం అయ్యాయని నివేదిక కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ దృష్టికి జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాద్ తీసుకురాగా సర్పంచ్ టి.యేసమ్మకు పూర్వపు పంచాయతీ కార్యదర్శి జి యెహోషువాకు వివరణ కోరుతూ తాఖీదులు జారి చేశారు.విచారణలో సర్పంచ్ 50.02.054 లక్షలు,కార్యదర్శి రూ 59,33,990 లక్షలు నిధులు దుర్వినియోగం చేసినట్లు విచారణలో తేలింది.దీంతో సర్పంచ్ యేసమ్మ కార్యదర్శి యెహోసువా నుంచి వివరణ తీసుకుని అనంతరం శాఖాపరంగా తుది చర్య చేపట్టడం జరుగుతుందని డిపిఓ తెలిపారు.పంచాయతీ నిధులు దుర్వినియోగం చేసి అవినీతికి పాల్పడిన వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# నేటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో పలు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లోని, దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజన్‌లో జరుగుతున్న మౌలిక సదుపాయాల కల్పన, నిర్వహణ పనుల కారణంగా తెలుగు రాష్ట్రాల్లోని రాయలసీమ ప్రాంతం మీదుగా తిరిగే పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లను శుక్రవారం నుంచి రద్దు చేసినట్లు రైల్లే వర్గాలు తెలిపాయి. హుబ్లీ నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17329 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15 నుంచి 17 వరకు రద్దు చేశారు. విజయవాడ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 17330 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 16 నుంచి 18 వరకు, గుంటూరు నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 17251 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15 నుంచి 17 వరకు, కాచిగూడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17252 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 16 నుంచి 18 వరకు రద్దు చేశారు. గుంటూరు- ।సికింద్రాబాద్-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 17253/54 ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 15 నుంచి 17 వరకు, మెదక్-కాచిగూడ-మెదక్‌ల మధ్య తిరిగే నెంబర్ 07578/77 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 16 నుంచి 18 వరకు, మచిలీపట్నం నుంచి మంత్రాలయం వెళ్లే నెంబర్ 07067 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 16న, మంత్రాలయం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 07068 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 17న రద్దు చేశారు.

# దుర్గమ్మకు బంగారు గొలుసు - 2 వెండి గంగాళాలు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 14, ప్రభాతువార్త' :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు విజయవాడకు చెందిన డా॥నోరి రామకృష్ణ శాస్త్రి కుటుంబ సభ్యులతో సహా అమ్మవారికి కానుకగా 2కేజీల 145గ్రాముల బరువు గల 2 వెండి గంగాళములను అందచేశారు. అలాగే మహారాష్ట్ర, థానే, వర్తక్‌నగర్‌కు చెందిన ఉప్పుగుంటూరి ఎల్‌డిపి శ్రీనివాస్, సునీత కుటుంబ సభ్యులతో సహా కలసి అమ్మవారికి అలంకారం



నిమిత్తం 24 గ్రాముల బరువు గల బంగారు చైన్‌ను ఆలయ ఈవో దర్బముళ్ల భ్రమరాంబకు అందచేశారు. దాతలకు స్వామి అమ్మవార్ల దర్శనం ఏర్పాటుచేసి, దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేసి శేషవస్త్రం, ప్రసాదములు అందచేశారు.

– దుర్గమ్మ సేవలో ప్రముఖులు : ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు ప్రముఖ నటి జోగిని శ్యామల స్వామి అమ్మవార్ల దర్శనార్ధం రాగా ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు వారికి స్వామి అమ్మవార్ల దర్శన ఏరా ్పట్లు చేసి, దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేయగా శేషవస్త్రం, ప్రసాదములు అందచేశారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే రైళ్ల స్టాపింగ్ కొనసాగింపు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల మీదుగా ప్రస్తుతం రైల్వేశాఖ నడుపుతున్నపలు రైళ్లను, ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తదుపరి ఉత్తర్వులు జారీ చేఏసే వరకు ప్రస్తుం ఉన్న తాత్కాలిక స్టాపింగ్(హాల్టింగ్)లను కొనసాగిస్తున్నట్లు దక్షిణ మధ్యరైల్వే తెలిపింది. సికింద్రాబాద్-దర్భాంగా-సికింద్రాబాద్‌ల మధ్య తిరిగే నెంబర్ 17007/08 దర్భాంగ ఎక్స్‌ప్రెస్‌లను మహారాష్ట్రలోని వడ్స రైల్వే స్టేషన్‌లోను, బిలాస్‌పూర్-చెన్నై-బిలాస్‌పూర్‌ల మధ్య తిరిగే నెంబర్ 12851/52 బిలాస్‌పూర్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను మహారాష్ట్రలోని నాగ్భిర్ రైల్వే స్టేషన్‌లలో కల్పించిన తాత్కాలిక స్టాపింగ్ (హాల్టింగ్)లను తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు యదావిధిగా కొనసాగిస్తున్నట్లు రైల్వే శాఖ తమ ఆదేశాల్లో పేర్కొంది.

# ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు : జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** అభివృద్ధిపథంలో అనేక పథకాలు, కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి, ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఎ సామినేని ఉదయభాను విశేషమైన పరిశ్రమ చేస్తున్నారని అభినందిస్తూ యూరప్ మేయర్ చేన్ చిరుసత్కారం చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ఎంఎల్‌ఎ ఉదయభాను, ఆయన తనయుడు నియోజకవర్గ యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్‌ను గురువారం మర్యాద పూర్వకంగా కలుసుకున్న చేన్ జరుగుతున్న అభివృద్ధి పనులు, విద్యావ్యవస్థను నాడు నేడు కార్యక్రమాల ద్వారా ఆధునీకరిస్తున్న పనులను గమనించానని అంటూ ప్రశంశించారు. ఆర్‌బికె సెంటర్లు, హెల్త్ సెంటర్లు, గ్రామ వార్డు సచివాలయాల ఏర్పాటు అద్భుతమన్నారు. జగ్గయ్యపేట-చిల్లకల్లు రహదారిలో కొత్తగా ఏర్పాటుచేసిన ఫోర్‌లైన్ రోడ్డు నిర్మాణం చాలా బాగుందని అభినందించారు.

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

రాష్ట్రంలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అని ప్రభుత్వవిప్ ఉదయభాను అన్నారు. పట్టణంలోని 14వ సచివాలయం 30వ వార్డులో యువనేత వెంకటకృష్ణప్రసాద్‌తో కలిసి గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉదయభాను పాల్గొన్నారు. కొత్తగా మంజూరైన పింఛన్లను పంపిణీచేశారు. మధ్యాహ్నం మండల కేంద్రమైన చిల్లకల్లులో ఏర్పాటుచేసిన సభలో కూడా కొత్తగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు ఉదయభాను పంపిణీచేశారు. 30వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణ కోసం అందిస్తున్న పౌష్టికాహారం వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం సత్ఫలితాలను ఇస్తుందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పోషణ కిట్స్‌ను సద్వినియోగం



**ప్రభుత్వవిప్ సామినేని ఉదయభానును సత్కరించిన యూరప్ మేయర్ చేన**

చేసుకోవాలని కోరారు. పట్టణంలో గురువారం 44వ రోజు కొనసాగిన రాజన్న ఉచిత భోజన కార్యక్రమంలో పాల్గొని భోజనాల పంపిణీని ప్రారంభించారు. కార్యక్రమాల్లో కెడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్ హాఫీజున్నీసా, బాజీ, పి రోశయ్య, గింజుపల్లి వెంకటరామయ్య, నర్సింశెట్టి శ్రీను, మీసాల రవికుమార్, ఉలవలపూడి అప్పారావు, జలీల్, బాలకృష్ణ, ఎన్ రామ్మూర్తి, లాలా పుండరీనాథ్, పి సంసోన్, రాజు, రంజిత్, ఎం శ్రీనివాసగౌడ్, బజారు సాయి, కాసరగడ్డ సీతమ్మ, ధారావత్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మెర నుంచే ఆరంభమైన కెసిఆర్ పతనం

**మృతి చెందిన రైతు కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి**
**బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** కుమ్మెర నుంచే కెసిఆర్ పతనం ఆరంభమైందని, ప్రాజెక్టుల పేరుతో రైతుల నుంచి భూములు తీసు కొని వారికి నష్టపరిహారం చెల్లించకుండా వారి చావులకు ప్రభుత్వం కారణమ వుతోందని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నిర్వాసిత రైతు ఆత్మహత్యకు కారకులు నేటి బీఆర్ఎస్ పాలకులేనని, ముమ్మాటికి ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన హత్య నేనన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో పాలమూరు ప్రాజెక్టు పరిధిలో భూములు కోల్పోయి సరైన పరిహారం అందలేదని, ఆత్మ హత్యకు పాల్పడిన రైతు అనంత అల్లోజి మృతదేహానికి నివాళులర్పించారు. డికె అరుణ మాట్లాడుతూ ఈ ప్రాంతం బాగుపడుతుందని గొప్పగా ప్రచారం చేసిన ఈ ప్రభుత్వానికి రైతులు భూములు అప్పగిస్తే వారిని గడ్డిపూస లెక్క భావించి సరైన పరిహారం ఇవ్వకుండా వారి బతుకులను రాష్ట్ర ప్రభుత్వం చిత్త చేస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన నిర్వాసితులు ఆత్మహత్యలకు పాల్పడటంలో మొదటి ముద్దాయి ముఖ్యమంత్రినని ఆమె గుర్తు చేశారు. అల్లోజి కుటుంబానికి న్యాయం జరిగే వరకు బీజేపీ పార్టీ అండగా ఉంటుందని, హైకోర్టుకు తప్పుడు పత్రాలు సమర్పించిన అధికారులు, ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి పూర్తి బాధ్యత వహించి మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. అనంతరం జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ నిర్వాసిత రైతు కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తేనే అంత్యక్రియలు జరుగుతాయని, లేదంటే ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం తన 5 ఎకరాల భూమి అవసరం ఉంటే మిగతా 14 ఎకరాలు ఎవరి కోసం లాక్కున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండ మణెమ్మ, దీలిప్‌చారి, పార్లమెంట్ కన్వీనర్ బుసిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# 24 గంటల దీక్షను విరమించిన కిషన్‌రెడ్డి

**తెలంగాణ ప్రజల హక్కులను సిఎం కెసిఆర్ కాలరాస్తున్నారు:**
**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**
**కిషన్‌రెడ్డి సాహసోపేతమైన నిర్ణయాన్ని అభినందిస్తున్నా:**
**ఆయనకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపచేసిన**
**కేంద్ర మాజీమంత్రి ప్రకాష్‌జావ్డేకర్**

**హైదరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అనేక ప్రజా సమస్యలపై బిజెపి అలుపెరగని పోరాటం చేస్తుందని, కానీ పోలీసుల సహాయంతో వీటన్నింటిన సిఎం కెసిఆర్ అణచివేయాలని చూస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.నిరుద్యోగులను దగా చేసిన బిఆర్ఎస్ సర్కారుకు వ్యతిరేకంగా కిషన్‌రెడ్డి 24గంటల దీక్ష గురువారం సైతం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కొనసాగించారు. బుధవారం ఉదయం నుంచి గురువారం ఉదయం వరకు 24గంటల పాటు ఈ దీక్షను కొనసాగించారు. గురువారం మాజీ కేంద్ర మంత్రి ప్రకాష్ జావడేకర్ కిషన్‌రెడ్డికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు. ఈ సందర్భంగా జావదేకర్ మాట్లాడుతూ కిషన్‌రెడ్డి సాహసోపేతమైన నిర్ణయాన్ని అభినందించారు. ఈసందర్భంగా కార్యకర్తలు చూపిన తెగువను కూడా అభినందిస్తున్నానన్నారు. శాంతియుతంగా ధర్నా చేస్తే కెసిఆర్ సర్కారుకు సమస్య ఏమిటని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి దీక్షకు కెసిఆర్ భయపడ్డారని, అందుకే పోలీసులను పంపించి దీక్షను భగ్నం చేసేందుకు కుట్ర చేశారన్నారు. వంద రోజుల సమయం ఉందని, కెసిఆర్ అవినీతి, అక్రమాలను ప్రజలకు తెలియజేసే ఉద్యమాన్ని కొనసాగిద్దామన్నారు.

అనంతరం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల హక్కులను కెసిఆర్ కాలరాస్తున్నాడన్నారు. నిరసన తెలిపే హక్కు అందరికి ఉందని, కానీ తెలంగాణలో మాత్రమే



నిరసన తెలిపే హక్కు లేదన్నారు. నీలాంటి అవినీతి పరులు, నీలాంటి నియంతృత్వ శక్తులను సమాజం చాలామందిని చూసిందన్నారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం ముందు ఇలాంటి వారంతా కనుమరుగైపోయారని, రానున్న రోజుల్లో నీ పరిస్థితి కూడా అంతే అన్నారు. శాంతియుతంగా ధర్నాచౌక్ వద్ద 24గంటల నిరాహార దీక్ష చేస్తే మీకు కలిగిన ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. తొమ్మిది సంవత్సరాలుగా మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చమంటే ఎందుకు ఉలిక్కిపడుతున్నాన్నారు.

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో కూడా ఖాళీలు ఉన్నాయన్నారు. 17 పరీక్షలు పెడితే ఆ పరీక్షలు అన్ని లీక్ అయ్యాయన్నారు. ఈ రోజు ప్రధానమంత్రి నరేంద్రమోడి నేతృత్వంలో టైమ్‌బౌండ్ పెట్టుకుని నెలకు 80వేల ఉద్యోగ నియమక పత్రాలను అందిస్తున్నామన్నారు. ప్రతినెల నా చేతుల మీదుగా మూడు నుంచి నాలుగు వేల మంది అపాయింట్‌మెంట్ లెటర్‌లు ఇస్తున్నాన్నారు. రైతు కూలీలు, పేదరికంలో ఉన్న పిల్లలు ఎలాంటి రెకమండేషన్‌లు లేకుండా కేవలం వారి టాలెంట్ ఆధారంగా ఉద్యోగాలు సంపాదించుకుంటున్నారని, నాపై కెటిఆర్ అర్థంపర్థం లేని విమర్శలు చేస్తున్నారడన్నారు. సకల జనుల సమ్మెకు రాకుండా పారిపోయిన మీ అయ్యను అడుగు కెటిఆర్ అంటూ వ్యాఖ్యానించారు. సాగరహారంలో పారిపోయాడన్నారు. తెలంగాణ కెసిఆర్ జాగీరు కాదని, నాలుగు కోట్ల మంది ప్రజలది అన్నారు. ప్రజల ఆశీస్సులు మాతోనే ఉన్నాయన్నారు. కార్యకర్తలు, ప్రజలే నా గురువుల అన్నారు. మేము అధికారంలోకి రాగానే ఉద్యోగాల క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. యుపిపిఎస్సీ తరహాలో మెరుగైన పద్ధతుల్లో తెలంగాణలో ఉద్యోగాలను పక్కాగా నిర్వహించి నిరుగ్యోగ యువతకు ఉద్యోగాలను అందిస్తామన్నారు. యువత ఆకాంక్షల అమలులో మనసా, వాచా చిత్తశుద్దితో పనిచేస్తామన్నారు.


గురువారం విజయవాడ బెంజి సర్కిల్ వద్ద తెలుగుమహిళ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న దృశ్యం

# విజయవాడలో 'తెలుగుమహిళ'ల ఆందోళన

విజయవాడ,సెప్టెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి: తెలుగుదేశం అధినేత చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ విజయవాడ బెంజి సర్కిల్ వద్ద తెలుగు మహిళ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు.బెంజ్ సర్కిల్ దగ్గర గురువారం భారీగా చేరుకున్న తెలుగు మహిళలు చంద్రబాబును ఏ మాత్రం ఆధారాలు లేకుండా, ప్రాథమిక పరిశోధక నివేదిక(ఎఫ్ఐఆర్)లో పేరులేకున్నా,ఆయనపై ఉద్దేశ పూర్వకంగా కేసు పెట్టి అరెస్ట్ చేసారని వారు ఆరోపించారు."ఇదేక్కడి న్యాయం,జగన్ రౌడీ రాజకీయం" అంటూ నినాదాలు చేసారు. సీఎం నేరాల్లో నిందితుడిగా ఉండి, విచారణను ఎదుర్కొంటున్న జగన్ ఉద్దేశపూర్వకంగా చంద్రబాబును అవమాన పరిచేందుకు చంద్రబాబును అరెస్ట్ చేయించాడన్నారు. చంద్రబాబును అక్రమ అరెస్ట్ చేయస్తే జనం తిరగబడతారని భయపడి విదేశాలకు వెళ్లి చక్రం తిప్పాడని తెలుగుమహిళా నాయకురాలు ఆచంట సునీత ఒక ప్రకటనలో ఆరోపించారు. చంద్రబాబు అరెస్ట్‌కు జగన్ తగినమూల్యం చెల్లించు కుంటాడని నందిగామ మాజీ ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య ఆరోపించారు.ఈ దశలో బెంజీ సర్కిల్‌లో మోహరించిన ఉన్న పోలీసులు వారినిఅక్కడి నుంచి పంపించేసారు. ఈ సందర్భంలో కొద్ది సేపు ఆందోళన కారులకు. పోలీసులకు వాగ్వాదం జరిగింది. తరువాత పరిస్థితి సద్దుమణిగింది. అనంతరం ఈరోజు సీఐడీ కోర్టులో ఆయన బెయిల్‌కోరుతూ చంద్రబాబు న్యాయవాదులు బెయిల్ పిటిషన్ వేసారు.ఈ సందర్భంలో కోర్టు బయట తెలుగు మహిళా నాయకులు వియ్ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేసారు.

## జనసేన 'ప్యాకేజి'

≫ శ్రీనివాస్, కొడాలి నాని,పేర్నినాని,రాష్ట్ర ప్రజాశక్తి సంఘం వైఎస్ ఛైర్మన్ మల్లాది విష్ణు, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను.శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్,డాక్టర్ మొండితోక జగన్మోహన రావు,కొక్కిలగడ్డ రక్షణనిధి,సింహాద్రి రమేష్, కైలా అనిల్‌కుమార్,దూలం నాగేశ్వరరావు.ఎంఎల్‌సీలు లేళ్ల అప్పిరెడ్డి, మొండితోక అరుణ్‌కుమార్,డొక్కా మాణిక్యవరప్రసాద్.పోతుల సునీత,విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి,విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్‌లు ఏద్దేవా చేసారు.జనసేన, టిడిపిపొత్తు నిర్ణయం ఇప్పుడే తీసుకున్నారని పవన్ అంటున్నారని,నమ్మే పిచ్చోళ్లు ఎవరులేరని వారు వ్యాఖ్యానించారు. ఈ విషయంలో జనసైనికులు ఆలోచించాలన్నారు. ఊళ్లో పెళ్లికి కుక్క హడావిడిలా ఉందన్నారు. చంద్రబాబుకు దత్తపుత్రుడుని పవన్ తనచేష్టలతో రుజువు చేసారన్నారు.తనకు విపరీతంగా ప్యాకేజీలు ఇచ్చి పెంచి పోషిస్తున్న దత్తతండ్రి జైలులోకి వెళ్ళేసరికి ఆయన తట్టుకోలేక పోతున్నాడన్నారు.చంద్రబాబు అవినీతిలో పవన్, బాలకృష్ణకి వాటా ఉందా? చంద్రబాబు ఆర్థిక నేరస్తుడు, బిజెపితో వివాహం, టిడిపితో కాపురం చేస్తున్నాడని వ్యాఖ్యానించారు.

# కృత్రిమమేధ వృద్ధికి చర్యలు

≫తరగతి వరకు చదువుకుంటున్న విద్యార్థులు ఉన్నట్లు అధికారులు సిఎం జగన్ దృష్టిలో ఉంచారు.8వ తరగతి విద్యార్థులకు ఈ ఏడాది రెండో విడత ట్యాబులు ఇచ్చేందుకు సిద్ధం కావాలని అధికారులను సిఎం జగన్ ఆదేశించారు.గ్రామ,వార్డు సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్లతో డివైజ్ వినియోగంపై బడిపిల్లలకు క్లాసులు ఇప్పించాలన్నారు.తొలివిడతగా నిర్దేశించుకున్న మేరకు ఇప్పటికే 4,804 పాఠశాలల్లో 30,213 ఐఎఫ్‌పీలు బిగించామంటూ అధికారులు అందజేసిన నివేదికలపట్ల సీఎం జగన్ సంతృప్తిని వ్యక్తం చేసారు.ఇంకా మెరుగైన ఫలితాలు సాధిస్తే బాగుండేదన్నారు.6,515 పాఠశాలల్లో స్మార్ట్ టీవీలు ఏర్పాటు పూర్తి చేసినందుకు అధికారులను అభినందించారు.వారందించిన సమాచారాన్ని అనుసరించి ఐఎఫ్‌పీ, స్మార్ట్ టీవీల వినియోగంపై టీచర్లకు శిక్షణను ఇప్పించనున్న ఆ దిశలో కార్యచరణ చేపట్టాలన్నారు. మొదటి ఫేజ్‌లో నాడు,నేడు పూర్తి చేసుకున్న స్కూళ్లకు డిసెంబర్ నాటికి ఐఎఫ్‌పీ,స్మార్ట్ టీవీలను ఏర్పాటు చేయాలని సిఎం జగన్ ఆదేశించారు.ప్రతి పాఠశాలల్లో బ్రాడ్ బ్యాండ్/ 4జీ ఇంటర్నెట్ కనెక్టివిటీ ఇవ్వాలన్నారు.ఐఎఫ్‌పీ ప్యానెల్స్ ఉన్నచోట రెండు రకాల సర్వీసులు అందుబాటులో ఉన్నాయన్న అధికారులు ఆయన ప్రకటనిస్తూ,ఇదే రీతిలో ఆఫీషియల్ శ్రద్ధ తీసుకోవాలన్నారు,మొదటి ఫేజ్‌లో నాడు,నేడు పూర్తిచేసుకున్న స్కూళ్లకు డిసెంబర్ నాటి ఐఎఫ్‌పీ, స్మార్ట్ టీవీలు ఏర్పాటు కావాలని ముఖ్యమంత్రి జగన్ అన్నారు.వచ్చే డిసెంబరు కల్లా ఐఎఫ్‌పీ, స్మార్ట్ టీవీల మొదటి దశ నిర్దేశిత పాఠశాలలల్లో రావాలన్నారు.ఆగస్టులో నిర్వహించిన మొదటి అసెస్మెంట్ పరీక్షల్లో రాసారని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు..మన బడి నాడు,నేడు పనులను గురించి సీఎం జగన్ అధికారులను ఆరా తీసారు. రాష్ట్రంలోని 679 మండలాల్లో 473 మండలాల్లో ప్రభుత్వ బాలికలు, కో-ఎడ్యుకేషన్ కాలేజీలు అందుబాటులోకి తీసుకుని వచ్చే విధంగా కార్యచరణను అమలు చేస్తున్నట్లు అధికారులు సిఎం జగన్‌కు వివరించారు.కేవలం రెండు మండలాల్లో బాలికలకు కాలేజీలు లేవన్నారు.206 మండలాల్లో కో ఎడ్యుకేషన్ జూనియర్ కాలేజీలు లేవన్నారు.కేవలం బాలికల కోసం జూనియర్ కాలేజీలు ఉన్నాయనిఆని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు.అక్కడున్న ఉన్నత పాఠశాలలను జూనియర్ కాలేజీలుగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు సిఎం జగన్ దృష్టిలో పెట్టారు. ఐఎఫ్‌పీ సహా సౌకర్యాలు ఈ కళాశాలల్లో ఉండాలని సీఎం జగన్ ఆదేశించారు.మన ప్రభుత్వం వచ్చిన తరవాత బడి పిల్లలకు అందించే ఆహారంపై ప్రత్యేక శ్రద్ధపెట్టామన్నారు.గతంలో ఎప్పుడు లేని విధంగా డబ్బు ఖర్చు చేస్తున్నామన్నారు.గోరుముద్దలో మెనూను మార్చి పిల్లలకు రుచికరమైన, పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు.రాగి జావను కూడా ప్రవేశ పెట్టామన్నారు.ఎట్టి పరిస్థితుల్లోను క్వాలిటీ తగ్గరాదన్నారు.నాణ్యతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ప్రతి రోజు కూడా పిల్లలకు అందిస్తున్న ఆహారంపై పర్యవేక్షణ ఉండాలన్నారు.దీని వల్ల నాణ్యత ఎప్పటికి నిలిచి ఉంటుందన్నారు.ఇందుకు అనుగుణంగా ఎస్‌ఓపీ ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు..ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో బలహీనంగా ,రక్తహీనతతో బాధపడుతున్న పిల్లలపై శ్రద్ధపెట్టాలన్నారు.వారికి మంచి పౌష్టికాహారం,మందులు అందే విధంగానిచర్యలు తీసుకోవాలన్నారు.విద్యార్థుల ఆరోగ్యవిషయంలో నిరంతరం దృష్టిపెట్టాలన్నారు. వారికి తరచు ఆరోగ్య కార్యకర్తలు వైద్యపరీక్షలు,సమీప ప్రాథమిక వైద్యఆరోగ్య కార్యకర్తలు శ్రద్ధపెట్టి చేయాలన్నారు.వారికి వ్యాయామవిద్య అందించడం, క్రీడల పట్ల విద్యతో పాటు సమానతర ప్రాధాన్యతను కల్పించాలన్నారు. ప్రభుత్వ విద్యార్థులకు అన్ని విధాలుగా సహకరిస్తుందన్నారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభకు గీటురాళ్ళుగా ఉండాలన్నారు, విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ,విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కవితకు మళ్లీ ఇడి నోటీసు

≫మళ్లీ తెరపైకి రావటం కలకలం రేపుతుంది. ఇప్పటికే కవిత ఓసారి ఈడీ విచారణకు వెళ్లి వచ్చారు. ఈ కేసులో మార్చి 16,20,21 తేదీల్లో ఢిల్లీలో కవితను విచారించిన ఈడీ... తాజాగా మరోసారి నోటీసులు జారీ చేసింది. సంచలనం సృష్టించిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఎమ్మెల్సీ కవిత ఇప్పటికే పలుమార్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణ ఎదుర్కొన్నారు. మార్చి నెలలో ఢిల్లీలోని ఇడవి కార్యాలయంలో అధికారులు ఆమెను సుదీర్ఘంగా విచారించారు. ఆమె పాత ఫోన్లనూ పరిశీలించారు. కవిత కొన్ని నెలల్లోనే 10 ఫోన్లు మార్చారని... ఈ ఫోన్లను ధ్వంసం చేశారని ఇడి తన చార్జ్‌షీట్‌లో పేర్కొంది. మద్యం కేసు ఆధారాలున్న ఫోన్లను ధ్వంసం చేశారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వెల్లడించింది. ఈ క్రమంలో ఆ 10 ఫోన్లను ఇడి అధికారులకు అప్పగించారు. కవిత విచారణ ముగిసింది అనుకుంటున్న సమయంలో మళ్లీ విచారణకు పిలవటం బిఆర్ఎస్ పార్టీలో చర్చనీయాంశం అయింది.


భారీ వరదలతో తీవ్ర నష్టానికి గురైన లిబియాలోని డెర్నా నగరం

# కంపించిన టాలీవుడ్

● మళ్లీ డ్రగ్స్ ప్రకంపనలు ● 'బేబీ' సినిమా బృందానికి నోటీసులు ● డ్రగ్స్ కేసులో నవదీప్, అరెస్ట్ కోసం పోలీసుల గాలింపు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్14: చిన్న సినిమా అయినా బాక్సాఫీస్ వద్ద బంపర్ హిట్ అందుకున్న బేబీ మూవీకి కొత్తచిక్కులు ఎదురవుతున్నాయి. ఈమూవీపై హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రగ్స్ ను ప్రోత్సహించేలా సినిమాలో సీన్లు ఉన్నాయని, డ్రగ్స్‌ను ఏవిధంగా ఉపయోగించాలనే సన్నివేశాలనుచూపించారన్నారు. మాదాపూర్‌లోని ఫ్రెష్ లివింగ్ అపార్ట్‌మెంట్‌లో దాడులునిర్వహించిన సమయంలోని కొన్ని సన్నివేశాలు 'బేబీ' సినిమాలో యథాతథంగా పొందు పరిచారని సిపి తెలిపారు. కాగా, సినిమా బృందానికి ఈ విషయంలో నోటీసులు ఇవ్వనున్నట్లు సీపీ ఆనంద్ చెప్పారు. అలాంటి దృశ్యాలను చిత్రీకరించొద్దని సినిమా రంగానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు వెల్లడించారు. ఇక ఇప్పటి నుంచి ప్రతి సినిమాపై పోలీసుల నిఘా ఉంటుందని సిపి హెచ్చరించారు. డ్రగ్స్‌కు సంబంధించిన సన్నివేశాలు ఉంటే ఊరుకునేది లేదు' అనితెలిపారు. 'బేబీ' సినిమాలోని అభ్యంతరకర సన్నివేశాలను స్క్రీన్ పై చేసి మరీ సిపి వివరించారు. బేబీ సినిమాలోని నిందితులు పార్టీచేసుకున్నారు. సినిమాలో సన్నివేశాలు పెట్టే కనీసం హెచ్చరికలుకూడా వేయకుండా డైరెక్టర్ షూట్‌చేశారు. మేముహెచ్చరించిన తర్వాత యూనిట్ హెచ్చరిక లైన్ వేశారు. తాజాగా ఈ డ్రగ్స్ కేసులో టాలీవుడ్‌లో ఉన్నవారు సైతం బయటకు వస్తున్నారు. తాజాగా మాదా పూర్‌లో నార్కోటిక్ టీమ్ భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకుంది. ఈ డ్రగ్స్ కేసులో ఓ హీరో, మరో సినీనిర్మాత అడ్డంగా బుక్కయ్యారు. ఈకేసు వివరాలను సీపీ సీవీ ఆనంద్ గురువారం మీడియాకు వెల్లడించారు. ఈ కేసులో ఐదుగురిని అరెస్ట్ చేయడంతో పాటు వారివద్ద నుంచి డ్రగ్స్‌నుస్వాధీనం చేసుకున్నామని, నిందితుల ఫోన్లను కూడా సీజ్ చేసినట్లు వివరించారు. ఈ కేసులో మొత్తం డ్రగ్స్ బెంగుళూరు నుంచి వచ్చిందని తెలిపిందని, ఓ ప్రత్యేక ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసుకుని డ్రగ్స్ సరఫరా చేస్తున్నారని తెలిపారు. డ్రగ్స్ కొనుగోలు చేస్తున్న వారిలో వరంగల్‌కు చెందిన వ్యక్తి ఉన్నారని గుర్తించామని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా డ్రగ్స్ విక్రయాలు జరుపుతున్నారని, ఇదే కేసులో మాజీ ఎంపీ కుమారుడు దేవరకొండ సురేష్‌రావును అరెస్ట్ చేశామని ఆయన వివరించారు. మాదాపూర్ డ్రగ్స్ కేసు విచారణలో హీరో నవదీప్ కూడా డ్రగ్స్ వాడుతున్నట్లు గుర్తించామని, నవదీప్ పరారీలో ఉన్నారని, నవదీప్ స్నేహితుడు కొల్లి రాంచంద్‌ను అదుపులోకి తీసుకున్నామని, రాంచంద్‌ద్వారా నవదీప్ డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. షాడో ప్రొడ్యూసర్ రవి ఉప్పలపాటి కూడా పరారీలో ఉన్నట్లు వివరించారు. నిర్మాత అనుగు సుశాంత్‌రెడ్డి మాదాపూర్ డ్రగ్స్ కేసులో ఉన్నట్లు తేలింది. డ్రగ్స్ కేసులో నవదీప్ పరారీలో ఉన్నాడనే వార్తలు ప్రచారం కావడంతో కొన్ని టీవీ ఛానళ్లు హీరో నవదీప్ డ్రగ్స్ కేసులో ఇరుకున్నారని ప్రచారం చేశాయి.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:14/09/23

DAY - SINGAM SERIES Dr No:204
1st Prize Rs.100000/- 593124
2nd Prize Rs.7000/- 86710
3rd Prize Rs.3500/-
21642 43405 43764 56645 66253
75907 77021 80040 88580 93693
4th Prize Rs.200/-
0082 0423 0623 1925 2611 4537 4794
5731 6218 9847
5th Prize Rs.100/-
0936 1429 1556 4910 7143 8563 9279
9299 9798 9857
6th Prize Rs.50/-
0035 1348 2446 3660 5163 6729 8581
0079 1379 2564 3679 5274 6894 8848
0179 1415 2683 4009 5295 6981 9360
0249 1562 2688 4063 5376 6995 9382
0300 1677 2728 4099 5459 7063 9394
0380 1704 2734 4460 5724 7067 9649
0518 1780 2933 4593 6086 7204 9655
0539 1791 2935 4643 6099 7662 9827
0568 1904 2981 4760 6142 7969 9837
0690 1956 3010 4808 6214 8057 9842
0742 1995 3325 4873 6330 8135
0879 2022 3390 4989 6353 8330
1204 2073 3435 5018 6502 8479
1231 2188 3485 5084 6675 8484
1347 2321 3584 5136 6695 8566

DAY - KUIL SERIES Dr No:204
1st Prize Rs.100000/- 774705
2nd Prize Rs.7000/- 96501
3rd Prize Rs.3500/-
00289 19100 38109 40647 43231
51961 66225 68619 83112 98347
4th Prize Rs.200/-
2143 2884 3359 3785 6936 7584 7968
8434 9629 9872
5th Prize Rs.100/-
0350 0612 2259 2842 3747 5848 6797
7382 7505 8967
6th Prize Rs.50/-
0051 1387 2886 4582 6143 7847 8734
0183 1476 3025 4634 6145 7867 8960
0224 1636 3105 4803 6178 8019 9328
0326 1834 3376 5086 6641 8032 9373
0434 1890 3770 5123 6832 8149 9379
0668 1980 3808 5370 7005 8179 9498
0697 2079 3842 5445 7062 8209 9663
0716 2174 3941 5511 7111 8266 9666
0728 2236 4106 5664 7151 8327 9728
0950 2249 4134 5682 7157 8493 9822
1218 2340 4136 5769 7456 8494
1254 2642 4224 5814 7608 8576
1273 2673 4331 5864 7635 8636
1326 2680 4504 6074 7673 8638
1348 2728 4505 6119 7731 8704

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:14/09/23

DAY - ROSA SERIES Dr No:204
1st Prize Rs.100000/- 818480
2nd Prize Rs.7000/- 06813
3rd Prize Rs.3500/-
00677 18428 22026 28572 50828
72653 90441 91610 99430 99619
4th Prize Rs.200/-
0446 0694 0714 3689 6143 6443 6693
7137 9094 9744
5th Prize Rs.100/-
0554 1617 2273 3468 4022 4592 6642
7864 8078 8427
6th Prize Rs.50/-
0073 1155 2805 4424 5648 7422 8873
0158 1343 2843 4723 5803 7431 8924
0195 1571 2859 4803 5947 7563 8929
0231 1574 3233 4825 5997 7613 9029
0305 1575 3240 5012 6045 7801 9105
0353 1641 3288 5082 6288 7920 9256
0382 1903 3339 5089 6323 8035 9320
0456 2086 3382 5110 6439 8114 9373
0521 2150 3703 5158 6578 8294 9543
0572 2229 3824 5284 6591 8344 9645
0593 2565 3920 5292 6682 8470
0740 2599 3979 5452 6907 8614
0748 2635 4119 5481 6958 8643
0857 2783 4277 5487 6968 8697
0962 2803 4289 5565 7342 8710

DAY - DEAR SERIES Dr No:204
1st Prize Rs.100000/- 435616
2nd Prize Rs.7000/- 68105
3rd Prize Rs.3500/-
13283 20263 24225 34486 59412
61871 76830 78857 92476 99755
4th Prize Rs.200/-
1025 3271 3483 4402 5197 5450 718[illegible]
7663 8026 8103
5th Prize Rs.100/-
1205 2440 2997 4073 6041 7759 824[illegible]
9030 9715 9794
6th Prize Rs.50/-
0058 1475 3289 4133 5568 6955 867[illegible]
0162 1581 3306 4266 5588 7070 871[illegible]
0166 1590 3386 4374 5653 7074 898[illegible]
0174 1650 3396 4417 5872 7083 933[illegible]
0202 1699 3424 4419 5889 7135 939[illegible]
0611 2111 3428 4450 5946 7292 943[illegible]
0825 2264 3538 4613 5954 7566 943[illegible]
0938 2267 3576 4913 6139 7607 957[illegible]
0954 2472 3593 4925 6422 7622 967[illegible]
1190 2477 3647 4955 6432 7835 973[illegible]
1223 2544 3684 5075 6481 7941
1353 2900 3791 5106 6504 8086
1411 2932 3802 5536 6595 8268
1450 2999 4018 5540 6845 8552
1455 3219 4026 5541 6871 8627

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:14/09/23

DAY - THANGAM SERIES Dr No:204
1st Prize Rs.100000/- 384852
2nd Prize Rs.7000/- 18058
3rd Prize Rs.3500/-
10771 18143 23750 28748 31752
48751 57996 68558 83345 94638
4th Prize Rs.200/-
0400 1476 3075 3772 4380 4419 5137
6199 6853 7530
5th Prize Rs.100/-
0722 1566 1844 4797 4950 5482 6679
6995 8154 9120
6th Prize Rs.50/-
0036 1318 2709 4731 5258 7556 8836
0133 1390 2725 4817 5532 7657 9011
0247 1405 2873 4844 5643 7808 9113
0345 1477 2985 4855 5998 7859 9186
0359 1707 3054 4857 6016 7889 9207
0387 1765 3230 4878 6047 7893 9547
0484 1966 3471 4929 6169 7947 9640
0785 2024 3486 4999 6184 8197 9836
0924 2134 3646 5002 6312 8293 9914
1005 2169 3790 5013 6383 8376 9917
1065 2171 3901 5114 6750 8497
1090 2260 4013 5182 6864 8607
1113 2322 4196 5234 7047 8620
1269 2669 4466 5249 7318 8746
1299 2688 4476 5253 7507 8781

DAY - VAIRAM SERIES Dr No:63
1st Prize Rs.50000/- 948631
2nd Prize Rs.7000/- 40929
3rd Prize Rs.3500/-
04140 04216 31196 34994 36984
59793 69528 70180 75998 99017
4th Prize Rs.200/-
0295 1116 1382 1526 1836 2103 3920
4908 6258 9073
5th Prize Rs.100/-
1020 1481 1905 3447 6118 6302 6661
6942 7786 9363
6th Prize Rs.50/-
0329 1493 3255 4360 6265 7888 9293
0368 1653 3425 4708 6399 8130 9352
0449 1805 3437 4832 6703 8200 9494
0643 1831 3525 5125 6799 8342 9525
0797 2056 3580 5150 6923 8419 9643
0846 2374 3608 5192 6998 8439 9720
0847 2469 3671 5245 7168 8482 9904
0964 2473 3686 5512 7263 8620 9922
1125 2497 3831 5519 7360 8630 9941
1154 2584 3918 5626 7366 8691 9983
1202 2673 3956 5651 7384 8726
1206 2995 3999 5863 7465 9003
1214 3008 4029 5976 7809 9117
1451 3098 4218 5981 7838 9143
1489 3237 4240 6167 7867 9204

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:14/09/23

DAY - NALLANERAM SERIES Dr No:204
1st Prize Rs.50000/- 673137
2nd Prize Rs.7000/- 17533
3rd Prize Rs.3500/-
01281 18343 35929 45722 49940
62452 71241 76650 80375 88907
4th Prize Rs.200/-
3520 3746 4023 4708 5062 5132 6495
8067 8747 9924
5th Prize Rs.100/-
0010 2270 2833 3016 3262 5496 6674
7126 8090 8478
6th Prize Rs.50/-
0195 1048 2178 4287 5825 7280 8911
0249 1311 2195 4411 5902 7319 8922
0370 1355 2465 4477 5997 7328 8929
0387 1609 2469 4767 6088 7487 9243
0413 1683 2748 4860 6242 7536 9314
0531 1723 2893 4924 6261 7544 9482
0573 1903 3153 4972 6284 7737 9644
0596 1968 3201 4994 6416 7830 9867
0690 1995 3364 5026 6694 7904 9941
0777 2032 3484 5060 6730 7968 9969
0859 2035 3536 5112 6849 8102
0883 2067 3584 5201 7025 8209
0988 2076 3824 5368 7077 8406
0989 2082 4121 5424 7112 8521
1017 2126 4216 5632 7187 8799

DAY - MANI SERIES Dr No:63
1st Prize Rs.50000/- 315974
2nd Prize Rs.7000/- 21990
3rd Prize Rs.3500/-
02848 03442 07523 24795 29657
34837 57697 60301 84714 97556
4th Prize Rs.200/-
0057 0309 1286 2663 3242 4685 6632
8257 8927 9470
5th Prize Rs.100/-
0120 0519 0624 1675 2847 4893 6290
7121 7271 9785
6th Prize Rs.50/-
0209 1442 3355 4537 5935 7327 9112
0250 1456 3411 4545 6072 7638 9280
0291 1467 3485 4547 6297 7652 9292
0343 1554 3649 4554 6373 7733 9465
0482 1772 3654 4580 6507 7821 9619
0573 1801 3691 4674 6521 7940 9682
0735 2002 3731 4850 6586 8109 9712
0816 2119 4011 5097 6668 8224 9735
0841 2143 4025 5312 6690 8245 9782
0988 2145 4219 5428 6694 8287 9897
1080 2367 4342 5589 6696 8347
1108 2515 4377 5735 6804 8730
1157 2535 4455 5770 7076 8753
1207 2953 4480 5775 7238 8867
1403 2973 4525 5918 7274 8979

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:14/09/23

DAY - KUMARAN SERIES Dr No:204
1st Prize Rs.50000/- 432522
2nd Prize Rs.7000/- 28700
3rd Prize Rs.3500/-
02120 06192 15429 16481 19541
56007 70622 75857 77526 83825
4th Prize Rs.200/-
1169 2874 5627 5805 6098 6811 7016
7184 7796 8843
5th Prize Rs.100/-
0925 1578 1982 2118 6086 6772 7191
8621 8673 9119
6th Prize Rs.50/-
0103 2358 4625 5917 6953 8027 9281
0186 2689 4962 5933 6954 8039 9297
0295 2775 5044 5961 7144 8162 9318
0485 2926 5090 5983 7207 8289 9470
0695 3082 5130 6033 7308 8416 9501
0805 3237 5145 6178 7332 8419 9768
1176 3274 5244 6198 7401 8576 9843
1408 3311 5387 6276 7417 8617 9881
1564 3500 5515 6297 7501 8707 9893
1716 3684 5712 6393 7520 8759 9939
1750 3771 5722 6521 7578 8845
1995 3895 5750 6529 7704 8866
2015 4343 5810 6625 7779 9056
2126 4347 5825 6742 7859 9134
2294 4473 5904 6791 7958 9255

DAY - VISHNU SERIES Dr No:204
1st Prize Rs.50000/- 234546
2nd Prize Rs.7000/- 42911
3rd Prize Rs.3500/-
25223 48538 51415 57283 59965
76115 84486 85011 90557 90569
4th Prize Rs.200/-
1432 1551 1773 3192 4315 5469 7531
8328 9219 9866
5th Prize Rs.100/-
0506 1133 1292 1426 1496 2489 3100
4020 7269 8275
6th Prize Rs.50/-
0044 1250 2841 4225 5763 7048 9114
0050 1281 2882 4243 5988 7341 9154
0400 1306 3058 4366 5989 7523 9505
0418 1371 3059 4640 6006 7618 9507
0600 1376 3296 4641 6097 7761 9777
0664 1437 3307 4672 6219 7777 9805
0776 1825 3384 4782 6223 7839 9882
0822 2209 3406 4872 6368 7872 9928
0892 2258 3458 4950 6411 7914 9929
0897 2487 3712 5034 6572 7951 9968
0925 2622 3730 5095 6605 8472
1049 2629 3804 5275 6646 8582
1054 2630 3860 5335 6728 8672
1209 2752 3862 5373 6858 8765
1246 2822 4048 5606 7036 8782

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:14/09/23

SWARNALAXMI SERIES Dr No:204
1st Prize Rs.50000/- 638245
2nd Prize Rs.7000/- 62344
3rd Prize Rs.3500/-
16747 27600 38438 49205 51113
51619 62813 73479 84645 95573
4th Prize Rs.200/-
0116 0214 1304 2638 2990 4274 6248
8699 9042 9735
5th Prize Rs.100/-
2463 3184 3195 4794 4816 5093 6199
6863 8425 8655
6th Prize Rs.50/-
0001 1611 2867 4022 5911 7055 8651
0122 1710 2997 4256 5940 7090 8673
0172 1779 3174 4298 5985 7228 9496
0302 1974 3209 4324 6200 7239 9581
0478 2008 3257 4368 6309 7454 9700
0607 2275 3283 4383 6362 7512 9714
0734 2351 3341 4470 6380 7558 9724
0757 2397 3429 4508 6472 7610 9888
0788 2434 3477 4823 6481 7648 9906
0846 2451 3513 4904 6640 7826 9916
0964 2478 3515 5105 6672 7836
0971 2593 3624 5106 6808 8033
1013 2623 3872 5253 6890 8153
1494 2636 3896 5574 6959 8223
1556 2692 3976 5705 7044 8366

DAY - LION SERIES Dr No:63
1st Prize Rs.50000/- 948810
2nd Prize Rs.7000/- 94102
3rd Prize Rs.3500/-
15111 26464 37189 37656 48254
49171 59673 61877 72520 83474
4th Prize Rs.200/-
0122 1836 5048 5378 5525 6412 7149
7433 7635 9430
5th Prize Rs.100/-
2978 3238 3905 4477 5393 6004 6932
7507 8296 8528
6th Prize Rs.50/-
0013 1998 3493 4458 5728 7329 8988
0160 2024 3622 4540 5939 7496 8994
0165 2075 3681 4544 5952 7517 9190
0406 2182 3727 4718 6319 7612 9566
0414 2409 3731 4963 6445 7809 9683
0596 2597 3786 4970 6497 7985 9723
0714 2820 3916 5144 6508 8142 9752
0719 2821 3958 5192 6556 8156 9764
0869 2832 4001 5207 6574 8176 9777
1213 2898 4016 5260 6600 8334 9845
1287 3080 4198 5270 6966 8599
1426 3186 4205 5297 6996 8614
1427 3341 4211 5334 7281 8660
1518 3422 4304 5349 7289 8668
1834 3451 4449 5521 7309 8960

# టిడిపి, జనసేన పొత్తుకు సై

≫ చేసారు. వాటిని మన రాష్ట్రంలోనూ ప్రాతిపదికనే అమలు చేసారు.తప్పులు జరిగితే సందందిత వ్యక్తులను విచారించాలి.కోట్లాది రూపాలయలు ఆదాయం వచ్చే సైబరాబాద్ నిర్మించిన వ్యక్తిని రూ.371 కోట్లు అక్రమాలు జరిగాయని అభియోగం మోపి జైల్లో పెట్టడం సమంజసం కాదన్నారు. అక్రమాలు జరిగితే ఇడి కాదా విచారించాలి.ప్రభుత్వం ఎందుకు ఇలా చేస్తోంది?.ఈ కేసులు పెట్టిస్తున్న జగనే పెద్ద ఎత్తున ఆర్థిక నేరాలకు పాల్పడ్డారని ఆరోపించారు.చంద్రబాబుతో గతంలో విభేదాలున్నది కేవలం విధానపరంగానే.ఈ రోజు చంద్రబాబుపై అభియోగాలు మోపిన వ్యక్తి లాల్ బహుదూర్ శాస్త్రినా లేక వాజ్‌పేయినా అని ప్రశ్నించారు. జగన్‌పై ఈడీ అభియోగాలు మోపింది. విదేశాలకు పోవాలంటే కోర్టు అనుమతి కావాలి.జగన్ రాజ్యాంగ ఉల్లంనలకు పాల్పడుతున్నారు.ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని,వలంటీర్ల ద్వారా డేటా చోరీ చేస్తున్నాడంటే రాజ్యాంగ ఉల్లంగనే అన్నారు.రాష్ట్రంలో ఉపాధి కల్పన,అభివృద్ధి ఉందా,సిపిఎస్ రద్దు, మద్యాన్ని నిషేదించాడా,2,3 లక్షల ఉద్యోగాలిస్తానని ఎన్నికల ముందు చెప్పాడు.ఉచ్చాడా? ఏ హామీ నిలబెట్టుకోని వ్యక్తి ఉప్పుడు అడ్డగోలుగా వ్యవహరిస్తున్నాడని,మద్యంలో మూడవ వంతు లాభం వారి ఖాతాలోకే వెళ్తుందని విమర్శించారు.ఆంతిభద్రతల గరించి ఎవరూ ప్రశ్నించకూడదా?ప్రజలకు సంబందించి అందరితో విభేదిస్తా..నన్ను రాష్ట్ర సరిహద్దుల్లో ఆపేసారు.రోడ్డు మీద తిరగకుండా ఇంట్లోనే కూర్చోవాలని కండీషన్లు పెడుతున్నారని,అధికారులు కూడా ఆలోచించుకోవాలని పవన్ సూచించారు. వైఎస్సార్సీ పాలన భరించలేకే వైఎస్సార్సీ వ్యతిరేక ఓటును చీలనివ్వనని 2021లో చెప్పా. వైఎస్సార్సీ ప్రభుత్వం పరిపాలన సరిగా చేస్తే బాలకృష్ణ,లోకేష్‌ల మద్య ఇలా నిలబలాల్సిన పనిలేదన్నారు.నేను ఇలా నిలబడేలా వైఎస్సార్సీయే పరిస్థితులను క్రియేట్ చేసిందన్నారు.వివేకానందరెడ్డి హత్య జరిగితే అన్ని వేళ్లూ సిఎం ఇంటివైపే చూపించాయి,కానీ ఒక్కర్ని కూడా అరెస్టు చేయలేదు.వైఎస్సార్సీ నేతలు అరాచకాలు, హత్యలు చేస్తుంటూ కేసులు పెట్టడంలేదు.ముంద్రా పోర్టులో రూ.21 వేల కోట్లు విలువైన 3 వేల కేజీల హెరాయిన్ దొరికితే దాని మూలాలు విజయవాడలోని ఈసీ ట్రేడింగ్ కంపెనీలో ఉన్నాయని తేలితే ఇక్కర్ని కూడా పట్టుకోలేదన్నారు.ఆ కేసును సాక్షి మీడియా ఎందుకు బయటకు తీసుకురావడంలేదు.అందరూ పొలిటికల్ గేమ్ ఆడితే రాష్ట్రం నాశనమై,అరాచకం ప్రభలుతుందన్నారు.వైసీపీ వాళ్ళు బూతులు తిడితే మావాళ్ళు బయటకు వచ్చి నిరసన తెలిపితే మావాళ్ళపై హత్యాయత్నం కేసులు పెట్టారన్నారు.స్కిల్ డవలప్‌మెంట్ కేసులో ఫైల్‌పై చంద్రబాబు సంతకం ఉందా?రుజువు చేసారా?అధికారులను ఎందుకు భాద్యులను చేయలేదు? ఇది ముమ్మాటికీ రాజకీయ కక్ష సాధింపేనని పవన్ విమర్శించారు.చంద్రబాబు అరెస్టును సంపూర్ణంగా ఖండిస్తున్నానని,ఈ ములాఖత్ ఏపీకి చాలా అవసరమని,నేను ఇప్పటికీ ఎన్డీయేలో ఉన్నా,ఎన్డీయే పెద్దలు ఏం నిర్ణయం తీసుకుంటారో తెలియదుగాని మంచి నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నానని పవన్‌కల్యాణ్ అన్నారు.వైసీపీ అరాచకాలు,దోపిడీ, దౌర్జన్యాలు అడ్డుకోవాలంటే విడిగా పోటీ చేస్తే సరిపోదు. మేము విడిగా పోటీ చేస్తే దశాబ్దాల పాటు రాష్ట్రంలో అరాచకం రాజ్యమేలుతుందన్నారు.నాలాంటి వాడు బయటకు రావాలంటే 2 వేల మంది పోలీసులు కావాలా,ఇక సామాన్యుడు ఎలా బ్రతుకుతాడు.ఆ దుష్టపాలనను సమిష్ఠిగా ఎదుర్కొంటామని పవన్‌కల్యాణ్ తెలిపారు.

**నేను ఈరోజు నిర్ణయం తీసుకున్నా...జనసేన, టిడిపి వచ్చే ఎన్నికల్లో కలిసే వెళ్తాయి :**

ఈరోజు నేను నిర్ణయం తీసుకున్నాను.వచ్చే ఎన్నికల్లో జనసేన,టిడిపి కలిసే పోటీచేస్తాయని,ఇది మా భవిష్యత్‌కు సంబందించిన విషయం కాదని, రాష్ట్ర భవిష్యత్‌కు సంబందించిన అంశమని జనసేనాని పవన్‌కల్యాణ్ ప్రకటించారు.బిల్‌గేట్స్,బిల్‌క్లింటన్ లాంటి వాళ్ళను రాష్ట్రానికి తీసుకువచ్చి చంద్రబాబు అభివృద్ధి చేసారని,చంద్రబాబు నేరస్తుడు కాదని, జగనే ఆర్థిక నేరగాడని, కోనసీమ ప్రాంతానికి రెండువేల మంది క్రిమినల్స్‌ను పంపించాడన్నారు.వైసీపీకి మద్దతుగా ఉండే క్రిమినల్‌ను కూడి హెచ్చరిస్తున్నా.మాగుంపులో చేరి అరాచకం చేస్తే నాజీ ఆర్మీని యూదులు వెంటబడి ఏవిదంగా బోనులోకి లాక్కొచ్చారో వైఎస్సార్సీ అరాచకాలకు మద్దతు తెలిపేవారిని కూడా అలాగే లాక్కొస్తాం.రాయి వేసేటప్పుడు మీరు అలోచించుకోండి.ఏ ఒక్కరినీ వదలం.ఏపీ భవిష్యత్ బాగుండాలనే నా ఆకాంక్ష. వైఎస్సార్సీ పాలనలో విసిగిపోయాం. రాజకీయాల్లో పట్టువిడుపు ఉంటుంది.రాజశేఖర్‌రెడి డకి అది ఉంది.చంద్రబాబు వర్తించిందే డీజీపీ, ఇతరులకు కూడా ఉంటుంది.ఇది అధికారులందరూ గుర్తించుకోవాలి.20 ఏళ్ల క్రితం జరిగిన అక్రమాలు కూడా తిరగదోడవచ్చు.జగన్ సొంత చెల్లిని,తల్లిని బయటకు పంపాడు.బాబాయ్‌ని చంపిన వ్యక్తిని వెనకేసుకువచ్చాడు.జగన్‌ను అదికారులు నమ్మితే కుక్కతోక పట్టుకుని గాదారి ఈదినట్లు ఉందన్నారు. రాష్ట్రంలో సివిల్‌వార్ జరుగుతోందని,పోలీసులు బానిసత్వంతో ఉంటే ఎవరూ ఏమీ చేయలేరని,ప్రజలే చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటారని పవన్ హెచ్చరించారు.జగన్ నీకు ఇక ఆరునెలలే..జగన్ మద్దతుదారులు కూడా ఆలోచించుకోవాలి.నన్ను,చంద్రబాబు ఎంత ఆపినా మీకు ఇక ఆరునెలలే సమయం.మీకు యుద్ధమే కావాలంటే యుద్ధమే ఇస్తాం..సివిల్‌వార్ తప్పదు.జగన్‌ను నమ్ముకున్న వైసీపీ నేతలు ఆలోచించుకోవాలి.మా మద్దతు జగన్‌కు ఇవ్వాలా?వద్దా? ఆలోచించుకోవాలి.ఎ ఒక్కరినీ వదలం.ఇసుక, మైనింగ్ బెల్ట్‌షాపులతో సహా బయటకు తీసుకొస్తాం.మాజీ సీఎంను రిమాండ్‌లో పెట్టినప్పుడు మిమ్మల్ని మేమెందుకు పెట్టకూడదన్నారు.వచ్చే ఎన్నికల్లో జనసేన, టిడిపి కలిసే పోటీ చేస్తున్నాయని,మాతో బిజెపి కలిసి వస్తుందని ఆశిస్తున్నామన్నారు. మాకు బిజెపి సంపూర్ణ మద్దతుంటుంది.చంద్రబాబు ఆరోగ్యం గురించి అడిగానని,మీకు ఈ పరిస్థితి రావడం బాధగా ఉందని,వ్యక్తిగతంగా నాకు మీతో ఏమీలేదని చంద్రబాబుతో నేరుగా చెప్పానన్నారు. రేపటినుండి జనసేన. టిడిపి ఉమ్మడి కార్యాచరణతో ముందుకు వెళ్తాయని,లోకేష్,బాలకృష్ణలు కూడా వారి కమిటీలను ఏర్పాటు చేస్తారని,కలిసి పోటీచేసే అంశాన్ని బిజెపికి తెలియజేస్తామన్నారు.ప్రస్తుతం ఐక్యంగా ఏమి చేయాలో ఆలోచిస్తామని,ఏ విదంగా పోటీ చేయాలో నిర్ణయిస్తామని, మేము ప్రజల కోసమే కలుస్తున్నామని పవన్ తెలిపారు.సీఎంను,సాక్షి మీడియాను అడుగుతారా ప్రెస్‌మీట్ పెట్టండని,సీఎంను ప్రశించే పరిస్థితి ఫోర్త్ ఎస్టేట్ మీడియాకేలేదన్నారు.వఐసీపీ వాళ్ళు జంతువులు కాబట్టి సింగిల్‌గా రమ్మనండి.మేము మనుషులం కాబట్టి కలిసే వెళ్తామని పవన్ కల్యాణ్ వివరించారు.ఆయన వెంట బాలకృష్ణ,లోకేష్, జనసేన నాయకులు ఉన్నారు.

## వారం - వర్జ్యం

15-9-2023 శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, వర్షఋతువు, శుక్ల పక్షం
అమావాస్య: ఉ.7.09; ఉత్తర పూర్తి
వర్జ్యం: మ.12.54-2.41
దుర్ముహూర్తం: ఉ.8.23-9.11
మరల మ.12.27-1.16
శుభ సమయం: లేదు
రాహుకాలం: ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** గృహాలంకరణకు ప్రాముఖ్యత నిస్తారు. శుభ కార్యాలకు సంబంధించిన నిర్ణయాలు అమలు పరుస్తారు.

**వృషభం:** నిష్ణాతుల నుండి సలహాలు తీసుకుంటారు. విద్యా, వైద్య రంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది.

**మిథునం:** నూతన ఫైనాన్షియల్ స్కీమ్స్‌లో సభ్యత్వం తీసుకుంటారు. విలువైన వస్తువులు కొనుగోలు.

**కర్కాటకం:** మీ భావాలను మిత్రులతో పంచుకుంటారు. భూమి, గృహ సంబంధమైన విషయాలు సానుకూలం.

**సింహం:** రహస్య వ్యూహాలు అమలు. రాజకీయ పరపతి పెంచుకుంటారు. వ్యాపార దక్షత కనబరుస్తారు.

**కన్య:** ఉన్నత స్థాయి వారి నుండి వాగ్దానాలు తీసుకుంటారు. ఖర్చులు అధికం. వాహన యోగం.

**తుల:** ప్రకటనలు లాభిస్తాయి. వ్యాపార విస్తరణకు సమాయత్తమవుతారు. వివాదాస్పదమైన అంశాలు పరిష్కారం.

**వృశ్చికం:** కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారు. రాయబారాలు సాగిస్తారు.

**ధనుస్సు:** ఉన్నత విద్యావకాశాలు కలిసి వస్తాయి. ప్రయోజనం ఆశించి చేసే అన్ని పనుల్లో లబ్ధి పొందుతారు.

**మకరం:** పంచాయితీలు లాభించవు. కుటుంబంలో మితిమీరిన ఇతరుల జోక్యానికి అడ్డుకట్ట వేస్తారు.

**కుంభం:** ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించండి.

**మీనం:** సంఘసేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. అబద్ధాలతో కాలం వెళ్లదీస్తున్న దొంగలను పట్టుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రారంభోత్సవానికి సిద్ధమౌతున్న శ్రీనివాస సేతు


శ్రీనివాస సేతు తుది దశ పనులను పరిశీలిస్తున్న కమిషనర్ హరిత

**తిరుపతి కార్పొరేషన్, సెప్టెంబరు 14, ప్రభాత వార్త:** ఈ నెల 18వ తేది సోమవారం ప్రారంభోత్సవానికి సిద్ధమౌతున్న శ్రీనివాససేతు పనులను గురువారం పోలీస్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి నగర పాలక సంస్థ కమిషనర్ హరిత పరిశీలించారు.
ఈ సందర్భంగా నగరంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన శ్రీనివాస సేతు పనులన్నింటిని పూర్తి చేసుకుని సోమవారం ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తున్న శ్రీనివాస సేతు తుది దశ పనులు పూర్తి చేసేందుకు అదే విధంగా ప్రారంభోత్సవం రోజున చేయాల్సిన ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో నిర్వహించాలన్నారు. అలాగే శ్రీనివాస సేతును ప్రారంభించిన అనంతరం గంగమ్మ గుడికి వెళ్లేందుకు ముఖ్యమంత్రి ప్రయాణించే రోడ్లలో పరిశుభ్రత చక్కగా ఉండాలని అన్నీ పనులను రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు, ఆప్కాస్ సంస్థ నిర్వాహకులకు కమీషనర్ హరిత ఆదేశాలు జారీ చేసారు.
ఆమెతో పాటు తిరుపతి అదనపు ఎస్పి కులశేఖర్, ఈస్ట్ డిఎస్పి సురేంద్ర రెడ్డి, ట్రాఫిక్ డిఎస్పి నరసప్ప, మున్సిపల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మున్సిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఆప్కాస్ రంగస్వామి, ఏయికామ్ ప్రతినిధి బాలాజీ పాల్గొన్నారు.


డాక్టర్ మండలి బుద్ధప్రసాద్‌కు గాడిచర్ల అవార్డును ప్రదానం చేస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

## డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్‌కు ప్రతిష్టాత్మక
# గాడిచర్ల సర్వోత్తమరావు అవార్డు ప్రదానం

**విజయవాడ.సెప్టెంబరు14, ప్రభాతవార్తప్రతినిధి:** గ్రంథాలయాలు సామాజిక చైతన్యాలయాలని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వ్యాఖ్యానించారు. జాతీయోద్యమ కాలంలో గ్రంథాలయాలు ప్రాముఖ్యంగా వ్యవహరించాయన్నారు. ఆంధ్రాలో గ్రంథాలయ ఉద్యమాన్ని అత్యంత ఉత్తేజ పూరితంగా ముందుకు తీసుకుని వెళ్లిన ఘనత స్వర్గీయ గాడిచర్ల సర్వోత్తమరావుదన్నారు. ఆయనను ఆంధ్రా బాలగంగాధర్ తిలక్‌గా అభివర్ణించారు. వందే మాతరం ఉద్యమంలో చురుగ్గా పాల్గొని అరెస్ట్ కావడంద్వారా ఆయనకు ఈ గుర్తింపు లభించిందన్నారు. గురువారం స్దానిక కృష్ణా విశ్వవిద్యాలయంలో గాడిచర్ల హరిసర్వోత్తమరావు 140వ జయంతిని ఆయన స్మారకార్ధ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిధిగా హాజరైన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఉత్తేజపూరితంగా ప్రసంగిస్తూ జాతీయవాది, సంఘ సంస్కర్త, బహుభాషా కోవిదుడు, పాత్రికేయుడు, రాజకీయవేత్త, నాటకరచయిత ఇలా బహుముఖ పాత్ర పోషించిన గాడిచర్ల ఆదర్శనీయ వ్యక్తిత్వం నేటి తరాలుకు స్పూర్తి కావాలన్నారు. గాడిచర్ల పేరిట ఏర్పాటు చేసిన అవార్డును అధికార భాషా సంఘం పూర్వాధ్యక్షులు, గాంధేయవాది డాక్టర్ మండలి బుద్ధప్రసాద్‌కు అందజేసారు. విశిష్ట వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి పేరట ఏర్పాటు చేసిన పురస్కా రాన్ని భాషాభిమాని డాక్టర్ మండలి బుద్ధప్రసాద్‌కు అందించడం సంతోషదాయకంగా ఉందన్నారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు కె. హేమ చంద్రారెడ్డి, గాడిచర్ల ఫౌండేషన్స్ అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్ కల్కురా, రావి శారద, కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి. జ్ఞానమణి, రిజిస్ట్రార్ డాక్టర్ బ్రహ్మచారి, రెక్టర్ ఆచార్య సూర్యచంద్రరావు, జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, ఎస్పీ ప్రశాంతి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సిఎం జగన్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు
### మంత్రి జోగిరమేశ్



**తిరుమల,సెప్టెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** నాలుగేళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతో ఆనందంగా ఉన్నారని, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారని మంత్రి జోగిరమేశ్ అన్నారు. తప్పుచేసిన వారు శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు. గురువారం ఉదయం తిరుమలకువచ్చిన మంత్రి రమేశ్ శ్రీవారిని దర్శించుకున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

# పోలేరమ్మ జాతరలో విఐపి పాసుల జారీకి స్వస్తి


కౌన్సిలర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న నేదురుమల్లి

## సామాన్య భక్తులకోసం సంచలన నిర్ణయం తీసుకున్న వైఎస్సార్సీ
## పార్టీ జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

**వెంకటగిరి, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** అక్టోబర్ 4,5 తేదీల్లో జరగబోవు గ్రామశక్తి పోలేరమ్మ జాతరలో సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా దర్శనాలు చేయించేందుకు వీఐపీ పాసులు ఎత్తివేస్తున్నట్లు వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం వెంకటగిరిలోని ఆయన నివాస గృహంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రపండుగగా గుర్తించినందుకు రాష్ట్రంలోనే అందరూ గుర్తించే విధంగా చేస్తామని తెలిపారు. గత మూడు సంవత్సరాల నుండి జాతరలో సామాన్య భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం సక్రమంగా లేదని అందరూ తన దృష్టికి తీసుకొచ్చినట్లు చెప్పారు. వీఐపీలందరూ మంచి మనసుతో సామాన్య భక్తులకు దర్శనాలు కల్పించేందుకు సహకరించాలని తెలిపారు. భక్తులుకూడా జాతరలో సహకరించాలన్నారు. జాతరలో సాంప్రదాయబద్ధంగా చేస్తున్నట్లుతెలిపారు. జాతరలో టికెట్లుద్వారా దర్శనాలు కల్పిస్తున్నట్లుచెప్పారు. జాతర రెండురోజులపాటు ఉదయం, సాయంత్రం రెండు పూటలా తాగునీటిని విడుదల చేయాలని సూచించారు. సమావేశంలో చైర్ పర్సన్ నక్క భానుప్రియ, వైస్‌చైర్మన్ ఉమామహేశ్వరి, బాలయ్య, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నక్క వెంకటేశ్వరరావు, వైసీపీ జిల్లా కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, కౌన్సిలర్లు ధనియాల రాధా, పూజారి లక్ష్మి, గోపాలకృష్ణ, కృష్ణమూర్తి, విజయలక్ష్మి, శ్రీనివాసులురెడ్డి, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## వెంకన్న సేవలో ఎల్లావేంకటేశ్వరరావు

**తిరుమల,సెప్టెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** మృదంగం విద్వాంసుడు యల్లావేంకటేశ్వరరావు గురువారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆయన ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# జగన్మోహనరెడ్డిని ప్రజలు క్షమించరు

## తెలుగునాడు అంగన్‌వాడీ డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత

**జగ్గయ్యపేట, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి చేస్తున్న కుట్రల గురించి ప్రజలు సుస్పష్టంగా తెలుసుకుంటున్నారని, తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ సిఎం చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్ట్ చేయటాన్ని ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరని తెలుగునాడు అంగన్‌వాడీ డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత అన్నారు. చంద్రబాబును నిరసిస్తూ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ పర్యవేక్షణలో జగ్గయ్యపేట పట్టణంలో గురువారం టిడిపి కార్యకర్తలు జగ్గయ్యపేట, వత్సవాయిల్లో నిరాహార దీక్ష చేపట్టారు. పట్టణంలోని విజయవాడ రోడ్‌లో గల యలమంచిలి రాఘవేంద్ర కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన దీక్షా శిబిరాన్ని ఉదయం పార్టీ నాయకులు నెట్టెం శివరామ్, శ్రీరాం ధనుంజయ నేతృత్వంలో ప్రారంభించారు. సాయంత్రం దీక్షలను తెలుగునాడు అంగన్‌వాడీ డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. ఈసందర్భంగా సునీత మాట్లాడుతూ రాబోయేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనని, చట్టవిరుద్ధంగా నేడు చేస్తున్న కుట్రలు, అక్రమ కేసులకు పాల్పడుతున్న పాలకులు, అధికారులు బాధ్యతవహించాల్సివుంటుందన్నారు.

# బిజెపి స్పందించలేదని టిడిపితో పవన్ పొత్తు

## పవన్ కల్యాణ్ మొదటి నుంచి టిడిపితో ఉన్నాడు
## గతంలో కూడా అన్ని జెండాలకు ఎదురొడ్డి పోరాడాం: మంత్రి పెద్దిరెడ్డి



**అనంతపురం, సెప్టెంబరు 14 ప్రభాతవార్త బ్యూరో :** జనసేన అధినేత పవన్ కల్యాణ్ మొదటి నుంచి టిడిపితో ఉన్నాడు. ఇప్పుడు కొత్తగా చెప్పేదేముంది. పొత్తుపై బిజెపి వాళ్లు సరిగా స్పందించలేదేమో.. ఇప్పుడు టిడిపితోనే జనసేన పొత్తు ఉంటుందని పవన్ కల్యాణ్ స్పష్టం చేసినట్లు ఉన్నాడు. ఎన్ని జెండాలు కలిసినా మా జెండా ఒక్కటే. గతంలో కూడా అన్ని జెండాలను ఎదురొడ్డి పోరాడాం. ఇప్పుడు సినీ నటుడు బాలకృష్ణ, వాల్ల అల్లుడు వచ్చినా వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీ విజయం తథ్యమని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అనంతపురంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి హోదాలో జిల్లా సాగునీటి, వ్యవసాయ సలహా మండలి సమావేశంలో జిల్లా మంత్రి ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారులతో జిల్లా పరిషత్ సమావేశంలో సమీక్ష నిర్వహించారు. రాప్తాడు శాసనసభ నియోజకవర్గ సమస్యలు కూడా చర్చించారు. జిల్లా కలెక్టర్ గౌతమి అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా మంత్రి ఉషాశ్రీ చరణ్‌తో పాటు ఎమ్మెల్యేలు ఎంపిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్కిల్ డెవలప్‌మెంట్‌స్కాంకు సంబంధించిన పత్రాలుపై సంతకాలు చేశారు. ఆధారాలున్నాయి. అందుకే సిఐడి పోలీసులు చంద్రబాబును అరెస్టు చేశారు అని మంత్రి తెలిపారు. గతంలో తమ నేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎక్కడా సచివాలయంకు ఒక్కసారి కూడా రాకపోయినా గతంలో అరెస్టు చేశారు అని చెప్పారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు చంద్రబాబుకు ఉంటాయి
### త్వరలో జైలునుండి బయటకు రావాలని ప్రార్థించా: టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల



**తిరుమల,సెప్టెంబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** అహర్నిశలు ప్రజలకోసం, ప్రజల బాగోగుల కోసం ఆలోచన చేసి పరితపించే మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబునాయుడుకు ఏడు కొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు. స్వామివారి ఆశీస్సులు, అనుగ్రహం ఆయనపై ఉంటుందని తెలిపారు. చంద్రబాబు త్వరలో జైలునుండి బయటకు వస్తారని, స్వామివారే కరుణించాలని వేడుకున్నానన్నారు. చంద్రబాబు కోసం ప్రత్యేక పూజలు చేసినట్లు చెప్పారు. గురువారం ఉదయం తిరుమలకు వచ్చిన పయ్యావుల కేశవ్ విఐపి బ్రేక్ సమయంలో ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. తీర్థప్రసాదాలు అందుకున్నారు.

# చదువుల 'గురువు'కు దండాలు, వరాలకై బాబాకు పూజలు


శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న గురుదక్షిణామూర్తికి హారతులిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడశాభిషేకాలు నిర్వహించారు. కాగా పట్టణంలోని కర్నాల వీధి, మద్రాసు రోడ్డులోని షిరిడి సాయిబాబా ఆలయాల్లో బాబాకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకారాలు చేపట్టారు. ఉదయం నుంచి ఆలయాలు భక్తులతో కిట కిట లాడగా ఆధ్యాత్మిక చింతన చోటు చేసుకుంది. గురువుకు దండాలు పెడుతూ వరాలకై భక్తులు, విద్యార్థులు మొకరిల్లారు. చదువుల రేడు గురుదక్షిణామూర్తి అంటారు. అంతేకాక పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయంలో క్షేత్రపాలకుడుగా గురుదక్షిణామూర్తి వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. గురువారం ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్యపూజలు, అభిషేకాలకు అలరారుతున్నారు. గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ అభిషేక గురుకుల్ నిరంజన్ గురుకుల్ సారధ్యంలో పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో పాఠశాలల పునఃప్రారంభం కారణంగా భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంత మాత్రంగానే ఉన్నారు.

**ఆకట్టుకున్న అలంకారాలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ అభిషేక గురుకుల్ నిరంజన్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు, తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభరణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి, కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ సుదర్శనం నాయుడు, హరియాదవ్, ఎపిఆర్‌ఓ వెంకటస్వామి, నాగభూషణం నాయక్, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్ స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు.

# వైఎస్సార్సీలోకి నెల్లూరు నగర మేయర్ పునరాగమనం


వైఎస్సార్సీ నేతలతో మేయర్ పొట్లూరి స్రవంతి

**నెల్లూరు సిటీ, సెప్టెంబరు 14,ప్రభాతవార్త :** రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డిని శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతి, యువ నాయకులు పొట్లూరి జయవర్ధన్ మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షుడు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నివాసంలో నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో మేయర్ దంపతులు భేటీ అయ్యారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మద్దతులో వైఎస్సార్సీ అభ్యర్థిగా మేయర్ బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. అనూహ్య పరిణామాలతో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వైసీపీని వీడి టిడిపిలో చేరడంతో మేయర్ స్రవంతి సైతం వైఎస్సార్సీకి దూరంగా ఉంటూ వచ్చారు. శ్రీధర్ అన్న వెంటే తన రాజకీయ జీవితం అని బహిర్గతంగానే ప్రకటించారు. ఈ సమయంలోనే మేయర్ స్రవంతికి వైఎస్సార్సీ కార్పొరేటర్లతో వివాదాలు చెలరేగాయి. ఈ సందర్భంలోనే ఎవరి ఊహకు అందని విధంగా మేయర్ స్రవంతి స్థానిక ఎమ్మెల్సీ సహకారంతో ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డిని కలిశారన్న వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. ఎట్టకేలకు మేయర్ స్రవంతి తిరిగి వైఎస్సార్సీ గూటికి చేరుకున్నారు.

# భక్తులకు సౌకర్యవంతంగా గ్యాలరీలు



## వాహనసేవలు వీక్షించేలా సదుపాయాలు
## సౌలభ్యంగా ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలు
## గరుడసేవరోజు సంతృప్తికర వాహనదర్శనం

**తిరుమల, సెప్టెంబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి మూడురోజుల్లో ప్రారంభమవుతున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులు సౌకర్యవంతంగా వాహన సేవలవీక్షణకు వీలుగా గ్యాలరీలు ఏర్పాటు జరిగిందని, సదుపాయాలు కల్పిస్తున్నామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ప్రతి భక్తుడు వాహనసేవలు దర్శించుకుని సంతృప్తిచెందేలా సౌలభ్యంగా ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. బ్రహ్మోత్సవాల్లో ముఖ్యంగా ఐదవరోజురాత్రి (సెప్టెంబరు 22న శుక్రవారం)జరిగే గరుడవాహనసేవ వీక్షణకు తరలివచ్చే లక్షలాదిమంది భక్తులు సాఫీగా స్వామిని దర్శించుకునేందుకు మరింత అదనపు ఏర్పాట్లు ఉంటాయన్నారు. గరుడసేవ దర్శనం కోసం ఆ రోజు పూర్తిగా ఇన్నర్‌రింగ్‌రోడ్డు, ఔటర్‌రింగురోడ్లలో వేచి ఉండే భక్తులను సుపథం, దక్షిణమాఢవీధి కార్నర్, గోవిందనిలయం ఉత్తరపశ్చిమగేట్, తూర్పుమాడ వీధి గేట్ల ద్వారా గ్యాలరీల్లోకి అనుమతిస్తామన్నారు. గరుడవాహనాన్ని 22న రాత్రి 7గంటలకు ప్రారంభించి ప్రతి భక్తుడు ప్రశాంతంగా స్వామివారి సేవను వీక్షించేలా అర్ధరాత్రి 2గంటల వరకైనా నెమ్మదిగా ముందుకు తీసుకెళతామని ఇఒ ధర్మారెడ్డి వెల్లడించారు. ఆదివారం నుండి మొదలుకానున్న వెంకన్న సాలకట్లవార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, భక్తులకు సదుపాయాలపై గురువారం తిరుమలలోని ఆలయం, మాడవీధుల్లో, గ్యాలరీలను టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహ కిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డి, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖ కుమార్, తిరుమల అదనపు ఎస్‌పి మునిరామయ్య, తిరుమల 1టౌన్ సిఐ పి.జగన్మోహన్‌రెడ్డితో కలసి ఇఒ ధర్మారెడ్డి తనిఖీలుచేశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ 18వతేదీ నుండి 26వరకు జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భక్తులకు సకల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యే మొదటిరోజు 18వతేదీ సోమవారం సాయంత్రం ధ్వజారోహణం, అదేరోజు సిఎం జగన్మోహన్‌రెడ్డి పట్టువస్త్రాలు సమర్పిస్తున్నారన్నారు. అందుకు తగ్గట్లు భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. బ్రహ్మోత్సవాల్లో భక్తులకు దర్శనం, బస, భద్రత, పారిశుధ్యం తదితర ఏర్పాట్లకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేపట్టినట్టు చెప్పారు. అనంతరం ఆలయం వద్దనుండి వాహనమండపం, మాఢవీధులు, బేడి ఆంజనేయ స్వామిఆలయం, సుపథం, వైకుంఠం క్యూకాంప్లెక్స్ 2 ప్రాంతాలనుతనిఖీ చేశారు.

## శ్రీవారి సేవలో తమిళనటుడు విశాల్



**తిరుమల,సెప్టెంబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** తమిళనటుడు విశాల్ గురువారం ఉదయం ఏడు కొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించి వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

# నేడు శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి సమావేశం



**శ్రీకాళహస్తి,సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి సమావేశం శుక్రవారం జరగనుంది. ఈ సమావేశంలో చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు జూలై 5వ తేదిన ఇచ్చిన అంశాలను పొందుపరచారు. 15 అంశాలతో అజెండాను అధికారులు సిద్ధం చేసారు. మూడు నెలలకు సంబంధించి సభ్యుల ఆలోచనలను ఇతర అంశాలను 'టేబుల్ అజెండా'గా చేర్చనున్నారు.

**నెల నెలా జరగాల్సిన సమావేశాలు మూడు నెలలకొక మారు**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో అభివృద్ధికి సంబంధించి నిర్ణయాలకు సంబంధించి నెల నెలా సమావేశాలు ఏర్పాటు చేయాలని ప్రస్తుత ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు గత సమావేశంలోనే కోరారు. అంతేకాక పలు అంశాలకు సంబంధించి, అంతర్గత బదిలీలకు సంబంధించి ధర్మకర్తల మండలి దృష్టికి తెచ్చి చేయాలని మరో తీర్మానం చేసారు. కానీ మూడు నెలల్లో ఆ తీర్మానం అమలు జరగలేదు. ఇక అధికారులు, ధర్మకర్తల మండలి మధ్య సమన్వయం లేదు. ఆలయంలో దళారుల ఆటకట్టించాలనే ఆలోచన సమావేశాలకే పరిమితమౌతున్నాయి. ఏ నెల కా నెల సమావేశాలు జరిగితే లోటు పాట్లనుచర్చించుకొనుటకు చేపట్టాల్సిన పనులపై, జరుగుతున్న పనులకు సంబంధించి చర్చించి నిర్ణయాలు తీసుకొనుటకు అవకాశం ఉంటుంది. కానీ చైర్మెన్ అభ్యర్థన ఇచ్చిన రెండున్నర నెలకు సమావేశం ఏర్పాటు చేయటం గమనించదగ్గ విషయం.

# బన్నీని కలుస్తానని చెప్పిన షారూఖ్

బాలీవుడ్ బాద్‌షా షారూఖ్ ఖాన్ నటించిన తాజా చిత్రం'జవాన్' విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే రూ.500 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. అంతేకాదు ఈచిత్రానికి తెలుగు పరిశ్రమ నుంచి మంచి స్పందన వస్తోంది.. సెలబ్రిటీలు సినిమాను మెచ్చుకుంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ జవాన్‌పై ప్రశంసలు కురిపించారు.. 'మీ కెరీర్‌లో ఇది అత్యుత్తమ చిత్రం. మీ స్టైల్‌లో భారతదేశాన్ని మొత్తం ఉర్రూతలూగించారు..





మిమ్మల్ని ఇలా చూడటం చాలా సంతోషంగా ఉంది.. ఇలాగే చూడాలని కోరుకుంటున్నా.. విజయ్ సేతుపతి ఎప్పటిలానే తన నటనతో ఆకట్టుకున్నారు అంటూ పోస్ట్‌చేశారు . దీంతో షారూఖ్ బదులిస్తూ.. మాటల్లో చెప్పలేనంత ఆనందం కలుగుతోంది... మీరు నాపై చూపించిన ప్రేమకు ఎంతో సంతోషం. మీ ట్వీట్‌తో జవాన్ విజయాన్ని రెండోసారి ఆస్వాదిస్తున్నా..అంటూ పేర్కొన్నారు. మీరు నటించిన పుష్ప సినిమాను మూడు రోజుల్లో మూడు సార్లు చూశాను... ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. వీలైనంత త్వరగా మిమ్మల్ని వ్యక్తిగతంగా కలిసి నా ప్రేమను తెలియజేస్తాను ..ఐలవ్‌యూ ..అంటూ షారూఖ్ పోస్ట్‌చేయటం ఇపుడు వైరల్ అయ్యింది.

# ఇచ్చిన మాట ప్రకారం.. 100 కుటుంబాలకు అండగా..

టాలెంటెడ్ హీరో విజయ్ దేవరకొండ హీరోగా నటించిన తాజా చిత్రం ఖుషి.ఈచిత్రం సక్సెస్ లో విజయ్ దేవరకొండ ఓ కీలక ప్రకటన చేయటం ఆసక్తిగా మారింది. తనపై ఇంత ప్రేమ చూపిస్తున్న దేవరకొండ ఫ్యామిలీకి ఒక రూ.లక్ష చొప్పున మొత్తం రూ.కోటిని తన రెమ్యూనరేషన్ నుంచి 100 కుటుంబాలకు అందిస్తానని మాటిచ్చారు.. మరి ఇచ్చిన మాట ప్రకారమే మొత్తం 100 కుటుంబాలకు కూడ ఆ మొత్తాన్ని తాను అందజేస్తున్నట్టుగా విజయ్ ఒక జాబితాను ఎంపిక చేసి పోస్ట్‌చేశారు. ఇది మీ కుటుంబాలకు ఆనందం కల్గిస్తుందని అనుకుంటున్నాను అని విజయ్ తెలిపారు.




# కార్తీ 'జపాన్' డబ్బింగ్ ప్రారంభం



వరుస హిట్స్‌తో దూసుకుపోతున్న కార్తీ తాజాగా రాజుమురుగన్ దర్శకత్వంలో అడ్వెంచరస్ థ్రిల్లర్ జపాన్ చిత్రంలో నటిస్తున్నారు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్‌పై ఎస్ఆర్ ప్రకాశ్‌బాబు , ఎస్ఆర్ ప్రభు నిర్మిస్తున్నారు.. కార్తీ పుట్టినరోజున విడుదలైన గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా డబ్బింగ్ పనులు ప్రారంభించారు.. కార్తీ తన పాత్రకు డబ్బింగ్ చెబుతున్న వీడియోను మేకర్స్ విడుదల చేశారు. ఈ వీడియో చాలా ఆకస్తికరంగా సాగింది. యూనిక్ కాన్సెప్ట్‌తో రూపొందుతోంది. ఇందులో ఆయన డిఫరెంట్ లుక్స్‌లో కన్పించను న్నారు.. కార్తీ సరసన అను ఇమ్మాన్యుయేల్ హీరోయిన్‌గా నటిస్తోంది. సునీల్ కీలకపాత్రలో నటిస్తున్నారు. దీపావళికి ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



# 'ఉస్తాద్ భగత్‌సింగ్' హైదరాబాద్ షెడ్యూల్

పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్, హరీశ్ శంకర్‌ల సక్సెస్‌ఫుల్ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రం ఉస్తాద్ భగత్‌సింగ్... హైదరాబాద్‌లోనాన్‌స్టాప్ పవర్ ప్యాక్డ్ షెడ్యూల్‌తో సాగుతోంది.. మేకర్స్ రెండు వర్కింగ్ స్టిల్స్‌ను విడుదల చేయటం ద్వారా డబుల్ ట్రీట్‌అందించారు.. ఈ పోస్టర్లలో పవన్ ఖాకీడ్రెస్‌లో బ్లాక్ షేడ్స్‌తో మ్యాచోగా కన్పిస్తున్నారు.. ఒక పోస్టర్‌లో దర్శకుడు హరీశ్ శంకర్‌తో సీరియస్‌గా మాట్లాడుతున్నట్టు కన్పించింది.. మరో ఫొటోలో ఫెరోషియస్‌గా నడుచుకుంటూ వస్తున్నారు.. మైత్రీ మూవీమేకర్స్ నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. శ్రీలీల హీరోయిన్‌గా నటించింది. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.




# నందమూరి కళ్యాణ్‌రామ్ 'డెవిల్' ముచ్చట్లు

వైవిధ్యమైన సినిమాలు చేస్తూ తనదైనగుర్తింపు పొందిన టాలీవుడ్ హీరో నందమూరి కళ్యాణ్ రామ్ తాజాగా నటిస్తున్న చిత్రం డెవిల్... పీరియాడిక్ స్పై థ్రిల్లర్‌గా రూపొందుతోంది.. టైటిల్ వింటుంటేనే హీరో సినిమాలో విలన్స్‌ను ఏ రేంజ్‌లో ఓ ఆటాడుకుం టాడో అని తెలుస్తోంది. యాక్టర్ గా నందమూరి కళ్యాణ్‌రామ్‌లోని ఓ కొత్త కోణాన్ని



ఎలివేట్ చేయ నుందనే విషయం తెలుస్తోంది.. రీసెంట్‌గా విడుద లైన టీజర్‌తో ఈసినిమాపై అంచనాలు పెరిగాయి.. నవంబర్ 24న ఈచిత్రా న్ని ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.. తాజాగా ఈచిత్రం నుంచి మాయే చేసే... అనే పాటను ఈనెల 19న విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించారు..అభిషేక్ నామా ఈ మూవీని డైరెక్టుచేస్తూ నిర్మించారు.. ఈ పాటను ఈనెల 19న విడుదలచేస్తున్నామని తెలిపారు.. ఇది ప్రారంభం మాత్రమేనని, ప్రేక్షకులకు మంచి మ్యూజికల్ జర్నీని మరపురాని అనుభూతిని ఇస్తుందని మేకర్స్ తెలిపారు.నందమూరి కళ్యాణ్‌రామ్, సంయుక్త అద్భుతమైన పెర్ఫామెన్స్ చేశారు. అభిషేక్ పిక్చర్స్ సంస్థ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.

# మ్యాడెస్ట్ ఎంటర్‌టైనర్ 'మ్యాడ్' సాంగ్



సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మునుపెన్నడూ చూడని తరహాలో యూత్‌ఫుల్ ఎంటర్ టైనర్ 'మ్యాడ్' తో అలరించ టానికి రెడీ అవుతోంది.. సూర్య దేవర నాగవంశీ సమర్పిస్తు న్నారు.. ఈసినిమాతో సూర్య దేవర హారిక నిర్మాతగా పరిచ యం అవుతున్నారు. ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌పై సాయి సౌజన్య సహనిర్మాతగ వ్యవహరిస్తు న్నారు. ఈ వినోదాత్మక చిత్రం లో నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్, శ్రీ గౌరీ ప్రియా రెడ్డి, అవంతిక సనీల్ కుమార్, గోపికా ఉద్యాన్ నటిస్తు న్నారు.. బీమ్స్ సిసిరో లియో సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం నుంచి గురువారం 'ప్రౌడ్సే బోలో. ఐయామ్ సింగి లో' అనే గీతాన్ని విడుదల చేశారు. సాహిత్యం ఆకట్టుకుంది.. ఈచిత్రంతో కళ్యాణ్ శంకర్ దర్శకుడిగా పరిచయం అవుతు న్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# 'హాయ్ నాన్న' మ్యూజికల్ ప్రమోషన్స్

నాచురల్‌స్టార్ నాని పాన్‌ఇండియా చిత్రం హాయ్ నాన్న.. మ్యూజికల్ ప్రమోషన్స్ గ్రాండ్‌గా ప్రారంభం కానున్నాయి..గురువారం మొదటి పాట సమయమా...ను విడుదల తేదీని అనౌన్స్‌చేశారు.. ఈనెల 16న ఈపాట విడుదల కానుంది. ఈసందర్భంగా ఓ పోస్టర్‌ను విడుదల చేశారు. నాని చిరునవ్వుతో తన చేతులను విప్పి ఆనందంగా కన్పిస్తున్నారు. అందమైన పాటగా మ్యూజికల్ మెలోడీగా ఉంటుందని తెలుస్తోంది. నూతన దర్శకుడు శౌర్యువ్ దర్శకత్వం వహిస్తున్నారు. వైర ఎంటం టైన్‌మెంట్స్‌పై మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల నిర్మిస్తు న్నారు..మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.బేబీ కియారా ఖన్నా కీలకపాత్రలో కన్పించ నుంది. ఈచిత్రం ఈ ఏడాది డిసెంబర్ 21న తెలుగు,తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.



# 'ముత్తయ్య మురళీధరన్ బయోపిక్ '800' రిలీజ్ డేట్

లెజండరీ క్రికెటర్, టెస్ట్ క్రికెట్‌లో 800 వికెట్లు తీసిన ఏకైక బౌలర్ , శ్రీలంకకు చెందిన ముత్తయ్య మురళీధరన్ జీవిత చరిత్ర ఆధారంగా ఆయన బయోపిక్‌గా '800' రాబోతోంది. ఎంఎస్ శ్రీపతి దర్శకత్వం వహిస్తున్నారు. మురళీధరన్ పాత్రలో మధుర్ మిట్టల్ నటిస్తున్నారు. మరిమలర్ పాత్రలో మహిమా చౌదరి నటించింది. మూవీ ట్రైన్ మోషన్ పిక్చర్స్ పతాకంపై వివేక్ రంగాచారి నిర్మించారు. ఈ చిత్రం ఆలిండియా రిలీజ్ హక్కులున శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణప్రసాద్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. వచ్చే నెల 6న చిత్రం విడుదల కానుంది. నిర్మాత మాట్లాడుతూ, తమిళ, తెలుగు, హిందీ భాష ల్లో ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. కాగా ముత్తయ్య మురళీధరన్ మాట్లాడుతూ నా బయోపిక్ తీస్తానని శ్రీపతి చెప్పినపుడు ఇష్టం లేదన్నానని, కానీ పట్టువీడ లేదని శ్రీలంక వచ్చారన్నారు రెండేళ్లు స్క్రిప్టు వర్క్ చేశాడని అన్నారు. ఆయన కమిట్‌మెంట్ చూసి ఓకే చెప్పానన్నారు. ప్రజలంతా ఈసినిమా చూస్తారని ఆశిస్తున్నానని తెలిపారు. రిలీజ్ చేస్తున్న కృష్ణప్రసాద్‌కు థాంక్స్ అని తెలిపారు.



# 'ఏందిరా ఈ పంచాయతీ' టీజర్


వింటేజ్ లవ్‌స్టోరీ, ఎమోషనల్ డ్రామా ఏందిరా ఈ పంచాయతీ... అనే చిత్రం రాబోతోంది.. ప్రభాత్‌క్రియేషన్ బ్యానర్‌పై ప్రదీప్ కుమార్ ఎం. ఈ మూవీని నిర్మిస్తున్నారు.. ఈచిత్రం తో గంగాధర .టి. దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. భరత్, విషికా లక్ష్మణ్‌లు హీరో హీరోయిన్లుగా ఎంట్రీ ఇస్తు న్నారు.. ఇది వరకు ఈచిత్రం నుంచి విడుదల చేసిన టైటిల్ లోగో, గ్లింప్స్, పాటలకు మంచి స్పందన వచ్చిం ది.. తాజాగా టీజర్‌ను విడుదల చేశారు. అన్నిరకాల ఎమోషన్స్, యాక్షన్, కామెడీ, లవ్, థ్రిల్లర్ జానర్‌లను చూపించారు. త్వరలోనే ఈచిత్రాన్ని రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



# జిమ్‌లో బ్యూటీ లెగ్‌వర్కవుట్స్

కన్నడ హాట్‌బ్యూటీ రష్మిక మందన్న... తెలుగులో 'చలో' మూవీతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆపై వరుస ఆవకాశాలతో వెండితెరపై దూసుకు పోతున్న సంగతి తెలిసిందే. ఇపుడు ఆమె కు బాలీవుడ్ ఆఫర్లు కూడ వస్తున్నాయి. ఆయా సినిమాల కోసం ఆమె చాలా కష్టపడుతోందని తెలుస్తోంది. ఈ భామ ఫిట్నెస్ విషయంలో ఒకింత ఎక్కువ శ్రద్ధ చూపుతూనే ఉంది.. దీనికి సంబంధించిన ఒక వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ముఖ్యంగా జిమ్‌లో లెగ్‌వర్క వుట్స్ చేస్తూ కన్పించింది. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది..చెమటలు చిందించేందుకు ఆమె పడుతున్న కష్టం చూసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.








AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: MITHRA AUTO: CALL: 8297174444. SANTOSH: CALL: 9209094999. VARUN: CALL: 9885260333. BHARGAVI: (NELLORE) CALL: 9848074447. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. VISHNU CARS PVT. LTD.: (NELLORE) CALL: 9100776888. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 9948814222. E-OUTLETS: VARUN: (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

*Terms and conditions apply. Creative Visualization. Black Glass on the vehicle is due to lighting effect. Features and accessories shown may not be part of standard fitment. Images used are for illustration purposes only. **Fuel efficiency as certified by test agency under Rule 115 of CMVR 1989. For details on functioning of safety features, including air bag, kindly refer to the Owner's Manual. All Loans & schemes are under the sole discretion of the Finance Partner.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14